తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM శ్రీకాకుళం : fb.com/vaartha

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 12 వెల: 8.00

## రిటైర్‌మెంట్

మరిచి పోవద్దు, ప్లాన్ చెయ్యడం నిజమే మరి.



రిటైర్‌మెంట్ ప్లానింగ్ కోసం,
మ్యూచువల్ ఫండ్స్ లో SIP నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్ గురించి మరింత తెలుసుకునేందుకు, సంప్రదించండి మీ మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్ లేదా ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్‌ని, నేడే!

సందర్శించండి: mutualfundssahihai.com | మమ్మల్ని ఫాలో కండి:

MUTUAL FUNDS
నిజమే మరి

మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు మార్కెట్‌లోని సంక్షోభాలకు లోబడి ఉంటాయి, స్కీముకి సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్‌నీ జాగ్రత్తగా చదవండి.








శనివారం రామోజీరావు భౌతిక కాయంవద్ద నివాళులర్పిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు దంపతులు, లోకేష్, రామ్మోహన్ నాయుడు, కంభంపాటి రామ్మోహనరావు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మాజీ సిజెఐ ఎన్వి రమణ, నిర్మలా సీతారామన్,

# రామోజీ రావు ఇక లేరు

>> తరలించారు. 1936 నవంబర్ 16న కృష్ణా జిల్లా పెదపారుపూడిలో చెరుకూరి వెంకటసుబ్బారావు, సుబ్బమ్మ దంపతులకు రామోజీరావు జన్మించారు. అక్కలు రాజ్యలక్ష్మీ,రంగనాయకమ్మ తర్వాత ఆయన జన్మించారు. కుటుంబ సభ్యులు రామోజీకి... తాతయ్య రామయ్య పేరు పెట్టారు. బడిలో మాస్టారుకు తన పేరు రామోజీరావు అని చెప్పి... తన పేరును తనే పెట్టుకున్నారు. చిన్నప్పటి నుంచే విలక్షణ,సృజనాత్మక ఉన్న వ్యక్తి ఆయన. ఈనాడు దినపత్రికను ప్రారంభించి తెలుగునాట సంచలనం సృష్టించారు. 1974 ఆగస్టు 10న విశాఖసాగర తీరంలో 'ఈనాడు'ను ప్రారంభించారు. ప్రారంభించిన నాలుగేళ్లలోనే పాఠకుల మానసపత్రికగా ఈనాడు మారింది. ఈనాడుతో పాటు కీలక మైలురాయిగా 'సితార' సినీ పత్రిక నిలిచింది. బహుముఖ ప్రజ్ఞ,కఠోర సాధన, ఇవే రామోజీ అస్త్రాలు.నలుగురు నడిచిన బాట కాదు. కొత్త దారులు సృష్టించడం ఆయన నైజం.లక్ష్య సాధనకు దశాబ్దాలపాటు నిర్విరామంగా పరిశ్రమించిన యోధుడు,రైతుబిడ్డగా మొదలై వ్యాపారవేత్తగా రాణించారు. మీడియా మహాసామ్రాజ్యాన్ని నిర్మించిన రామోజీరావు... చైతన్యదీప్తు లాంటి చిత్రరాజాలను సృష్టించారు. అద్భుత ఫిల్మ్‌సిటీని సృష్టించారు. తెలుగువారి హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. అఖరి క్షణం వరకూ ప్రజా శ్రేయస్సు కోసమే పరితపించారు. పనిలోనే విశ్రాంతి అనేది ఆయన ప్రాథమిక సూత్రం. చివరి క్షణం వరకు పనిలోనే విశ్రాంతి సిద్ధాంతాన్ని పాటించిన మహనీయుడు. అడుగు పెట్టిన ప్రతి రంగంలోనూ ఆయన చెరగని ముద్ర వేశారు. 1962లో మార్గదర్శి చిట్‌ఫండ్స్‌ను స్థాపించారు. దేశంలోనే అగ్రశ్రేణి చిట్‌ఫండ్స్ సంస్థగా మార్గదర్శి నిలిచింది. 60 ఏళ్ళలో లక్షలాది మంది ఖాతాదారులకు నిబద్ధతతో సేవలు అందించారు. ఈ సంస్థ ద్వారా వేల మందికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలను కల్పించారు. సామాన్యుడే అయినా అసమాన్య రీతిలో శిఖరంగా ఎదిగారు. 'అన్నదాత' మాస పత్రికను తీసుకొచ్చి రైతులకు ప్రియ నేస్తంగా మారారు. ఇక మాతృభాష 'తెలుగు' అభ్యున్నతికి ఆయన చిరస్థాయిగా నిలిచిపోయే సేవలు అందించారు. కాగా, ఈనాడు అధినేత రామోజీరావు అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సిడబ్ల్యుసి సమావేశాల కోసం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ నుంచే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీచేశారు. ఏర్పాట్లు పర్యవేక్షించాల్సిందిగా రంగారెడ్డి కలెక్టర్, రాచకొండ కమిషనర్‌కు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ద్వారా సిఎం రేవంత్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు ఆదివారం రామోజీగ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు అంత్యక్రియలు జరగనున్నాయి. రామోజీ ఫిల్మ్ సిటీలోనే ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రామోజీరావు అంత్యక్రియలకు ఏపీ ప్రభుత్వం తరఫున ముగ్గురు సీనియర్ అధికారులు రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధులుగా ఆర్పీ సిసోడియా, సాయిప్రసాద్,రజత్ భార్గవ హాజరు కానున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున పార్థివ దేహానికి నివాళి అర్పించనున్నారు. రామోజీ మృతికి నివాళిగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు (ఆది,సోమవారాలు) సంతాప దినాలను చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది.

**రామోజీరావు కుటుంబ సభ్యులకు ప్రధాని సందేశం అందించిన నిర్మల సీతారామన్**

రామోజీరావు కుటుంబ సభ్యులకు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్... ప్రధాని మోడీ సందేశాన్ని అందించారు. మరణవార్త తెలిసి ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలపమని ప్రధాని తనను పంపించారన్నారు. ఆయన మరణం తెలుగువారికి తీరని లోటు అన్నారు. ప్రజలకు ఆయన చేసిన సేవలు ప్రధానికి తెలుసున న్నారు. మనందరికీ ఇదొక పెద్ద విషాదవార్త అన్నారు. తన సమాధి ఎక్కడ ఉండాలో రామోజీ రావు ముందే నిర్ణయించారని టిడిపి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు తెలియజేశారు. కొన్ని నెలల క్రితం ఆయనతో రెండు నెలల పాటు మాట్లాడాను. నా జీవితంలో ఆ సమయం మరిచిపోలేనిది. తన సమాధి ఎక్కడ ఉండాలో కొన్నేళ్ల ముందే నిర్ణయించారు. రామోజీ ఫిల్మ్‌సిటీలోని ఓ ప్లేస్‌ని ఎంపిక చేశారు. దాన్ని ఓ ఉద్యానవనంలా తీర్చిదిద్దారు అని వీడియోలో చెప్పుకొచ్చారు.

# రామోజీరావు మృతికి ప్రముఖుల సంతాపం

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** రామోజీరావు మృతికి రాష్ట్రానికి చెందిన పలువురు ప్రముఖులు శనివారం సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ, రామోజీరావు స్వయం కృషితో అత్యంత ఉన్నత స్థానాన్ని కల్పించుకున్నారని అన్నారు. ప్రజాపక్షపాతిగా, జనహితమే తన అభిమతంగా జీవితాంతం నిబద్ధతో పనిచేశారని కొనియాడారు.అలుపెరుగని అక్షర యోధుడికి కన్నీటి నివాళులు అర్పిస్తూ..వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానని అన్నారు.

**ప్రజాస్వామ్యం కోసం పరితపించిన తీరు ఆదర్శప్రాయం: యనమల రామకృష్ణుడు**

నిజాలను ప్రజలకు చేరవేయాలి, ప్రభుత్వాలు ప్రజల కోసం పనిచేసేలా ఉండాలని తపించే ఏకైక వ్యక్తి చెరుకూరి రామోజీరావు అని టిడిపి సీనియర్ నేత, పొలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.వాస్తవాలు మాత్రమే ప్రజలకు తెలియజేయాలని మీడియా వ్యవస్థను స్థాపించి, ప్రజలకు తోడుగా నిలిచారని, ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరనిలోటని యనమల నివాళులర్పించారు.

**రామోజీరావుకు అశ్రునివాళి: బాలకృష్ణ**

తెలుగు పత్రికారంగంలో మకుటం లేని మహారాజుగా రామోజీరావు వెలుగొందారని, ప్రముఖ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దేశ పత్రికారంగంలోనే ఓ కొత్త ఒరవడి సృష్టించి భావితరాల పత్రికా ప్రతినిధులకు మార్గదర్శిగా నిలిచారని అన్నారు. చిత్రసీమలో అదే తీరున సాగి ఉషోదాయ కిరణాలను ప్రసరింపజేశారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడియోగా రామోజీ ఫిల్మ్‌సిటీని తెలుగు నేలపై నెలకొల్పారన్నారు. మా తండ్రి నందమూరి తారకరామారావుతో ఆయన అనుబంధం ప్రత్యేకమైందని బాలకృష్ణ గుర్తుచేసుకున్నారు.

**అలుపెరుగని కృషీవలుడు: టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**

అలుపెరుగని కృషి,పట్టుదల, అంకితభావం, ధృడదీక్ష, పోరాటపటిమ, ప్రజాస్వామ్య పరిరక్షణకు రామోజీరావుపర్యాయపదం అని టిడిపి జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి పేర్కొన్నారు. వేలాది మందికి ఉపాధి కల్పించిన కల్పవృక్షం అన్నారు. రామోజీ జీవితాన్ని భావితరాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

**తెలుగుజాతికి తీరనిలోటు: ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన**

రామోజీరావు మృతి తెలుగుజాతికి తీరని లోటని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు నివాళులర్పించారు. మీడియా అధిపతిగా, ఫిల్మ్‌స్టూడియో అధినేతగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా నిలిచారన్నారు. రామోజీరావు మృతి మీడియా, చిత్రపరిశ్రమతో పాటు దేశానికి తీరనిలోటని నివాళులర్పించారు.

**ఆయన జీవితం ఆదర్శనీయం: టిడిపి పొలిట్ బ్యూరో టిడి జనార్ధన్**

పత్రిక, టివి, సినిమా రంగాల్లో తనదైన ముద్రవేసి తెలుగు వారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింపజేసిన చెరుకూరి రామోజీరావు మృతి బాధాకరమని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు టిడి జనార్ధన్ పేర్కొన్నారు. రామోజీరావు మృతి తెలుగు జాతికి తీరనిలోటని పేర్కొన్నారు.

**నందమూరి కుటుంబం తరపున ప్రగాఢ సానుభూతి: నందమూరి రామకృష్ణ**

రామోజీరావు మరణం మనందరికీ తీరనిలోటని నందమూరి రామకృష్ణ నివాళులర్పించారు. మీడియా, జర్నలిజం లీడరే కాకుండా నిర్మాతగా, స్టూడియో అధినేతగా వివిధరంగాల్లోనూ చాలా మందికి ఉద్యోగాలు కల్పించి అందరినీ ఆదుకున్నారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ మా కుటుంబం తరపున రామోజీరావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని నందమూరి రామకృష్ణ పేర్కొన్నారు.

# మూడోసారి మోడీ

>> బంగ్లాదేశ్‌ప్రధానమంత్రి షేక్ హసీనా, సీషెల్స్ ఉపాధ్యక్షుడు అహ్మద్ అఫిఫ్‌లు ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. ఇతర నేతల పరంగా మారిషస్ రిపబ్లిక్ ప్రధాని ప్రవింద్ జగన్నాథ్, మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్‌మొయిజ్జు, భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోబ్గే,శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే, నేపాల్‌ప్రధాని పుష్పాకమల్ దహల్‌లు ప్రచండలు కూడా హాజరుకానున్నారు. మాల్దీలు అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత భారత్‌కు తొలిసారి ఆయన పర్యటనకు వస్తున్నారు. భారత్ మాల్దీవులమధ్య సంబంధాలు కొంత క్షీణించిన సంగతి తెలిసిందే. ఆ దేశంలో ఏర్పాటుచేసిన మిలిటరీ స్థావరాలను ఎత్తివేయాలని, సైనికులు వెంటనే వెళ్లిపోవాలని హుకుం జారీచేసిన తర్వాత రెండుదేశాలమధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. మిలిటరీ సిబ్బంది స్థానంలో సివిలియన్ టెక్నికల్ సిబ్బంది అక్కడకువెళ్లారు. ఈనేపథ్యంలో మొయిజ్జు తొలిసారి భారత్‌పర్యటనకు వస్తున్నారు. ఈ ఏడాదిజనవరిలో రెండోసారి ప్రధానమంత్రిగా ఎన్నికయిన తర్వాత భూటాన్‌ప్రధాని తోబ్గే రెండోసారి భారత్‌కు వస్తున్నారు. ఇక బంగ్లాదేశ్‌నుంచి షేక్ హసీనా నాలుగోసారి ఎన్నికైన తర్వాత మొదటిసారి భారత్‌కు వచ్చారు. ప్రధాని ప్రమాణ స్వీకారానికి ఇరుగుపొరుగుదేశాలను ఆహ్వానించడం భారత్ విదేశాంగవిధానంలో ఒకభాగంగా మారింది. అంతకుముందు 2014, 2019ల్లో కూడా సార్క్‌దేశాలు, బిమ్‌స్టెక్ దేశాధినేతలు హాజరయ్యారు. కాగా ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలనుంచి ప్రధానిమోడీకి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్, రష్యా అధ్యక్షుడు పుతిన్, బ్రిటన్‌ప్రధానిరిషిసునక్, ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్‌లు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

# ఎపి ముందుకు

>> జరగాలని ఆదేశించారు. సిఎస్‌గా తనకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.చంద్రబాబు ఈ నెల 12న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ఆర్థిక స్థితిపై మన దగ్గర సమగ్ర సమాచారం ఉండాలనే విషయాన్ని గమనించాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారి సత్యనారాయణతో సహా ఇతర ఆర్థికశాఖాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# రాజీనామా

>> ఓటమితో నా పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. గత పాలకుల వైఫల్యంలో ప్రతినెల ఫైబర్ గ్రిడ్ కు 15 కోట్ల నష్టం వచ్చేదన్నారు.ఆ పరిస్థితులన్నింటిలోను మార్పును తీసుకుని వచ్చామన్నారు.ప్రస్తుతం ఫైబర్ గ్రిడ్ మంచి ఫలితాలను సాధించిందన్నారు.గత అయిదేళ్లలో రాష్ట్రం సంక్షేమాభివృద్ధి పదంలో ముందుకు సాగిందన్నారు.

| ROSA DEAR DIAMOND SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:242 | DAY - DEAR SERIES Dr No:242 |
| 1st Prize Rs.100000/- 569888 | 1st Prize Rs.100000/- 356979 |
| 2nd Prize Rs.7000/- 71808 | 2nd Prize Rs.7000/- 24731 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01466 08117 16477 43394 49855 | 20782 24296 36210 51308 55162 |
| 54515 62656 70193 83692 91833 | 64826 72141 73989 75642 93946 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0823 2094 2276 4164 5265 6576 7546 | 0693 3090 3445 3480 3578 3711 4551 |
| 9070 9310 9450 | 4832 6229 6703 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0274 3045 3201 4105 4971 5163 5695 | 1734 2372 3179 4510 4739 6549 7219 |
| 8507 9501 9833 | 7347 7826 8072 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0186 1505 3502 4369 6039 7118 8608 | 0060 1502 3228 4392 6029 7317 8901 |
| 0357 1527 3600 4379 6150 7161 9152 | 0410 1721 3281 4531 6051 7420 9122 |
| 0417 1674 3615 4529 6196 7319 9404 | 0465 1965 3312 4653 6137 7640 9262 |
| 0503 1892 3637 4581 6259 7583 9615 | 0509 1967 3335 4909 6481 7823 9312 |
| 0552 2147 3651 4619 6500 7620 9677 | 0766 2242 3402 4997 6504 8050 9494 |
| 0615 2173 3666 4632 6501 7858 9682 | 0786 2343 3470 5151 6686 8081 9542 |
| 0635 2186 3694 4734 6547 7951 9728 | 0799 2396 3520 5153 6741 8324 9617 |
| 0720 2320 3857 4844 6601 8021 9850 | 0845 2558 3538 5164 6767 8373 9813 |
| 0811 2371 4015 5303 6782 8141 9885 | 0878 2631 3714 5306 6782 8412 9906 |
| 0956 2376 4050 5315 6784 8281 9928 | 0952 2666 3737 5664 6916 8661 9996 |
| 1070 2860 4070 5340 6974 8372 | 1006 2760 4219 5727 7109 8799 |
| 1144 2913 4122 5599 7014 8379 | 1117 2858 4227 5866 7149 8829 |
| 1297 3117 4159 5677 7068 8504 | 1118 2900 4284 5891 7201 8844 |
| 1392 3349 4185 5747 7085 8509 | 1236 3002 4288 5901 7304 8863 |
| 1401 3388 4238 5990 7096 8520 | 1357 3200 4299 5959 7314 8897 |

| SINGAM KUIL WHITE SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:242 | DAY - KUIL SERIES Dr No:242 |
| 1st Prize Rs.100000/- 220201 | 1st Prize Rs.100000/- 724204 |
| 2nd Prize Rs.7000/- 30539 | 2nd Prize Rs.7000/- 49557 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12529 13343 14588 24060 34364 | 07763 10429 10457 10920 22412 |
| 53064 75662 78331 83558 97622 | 35024 43560 50274 51760 68089 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0784 2260 3385 3841 4290 5655 6025 | 0938 0959 2202 2463 2817 4380 8807 |
| 6698 7937 8309 | 9061 9584 9809 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1045 1084 2464 4031 4723 5650 5911 | 2159 3045 5654 6972 6992 7050 8286 |
| 8252 8620 9604 | 8416 9298 9453 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0001 1257 2808 4803 6385 7782 8704 | 0044 1455 3807 4764 6221 7714 9340 |
| 0119 1608 2945 4823 6434 7898 8803 | 0123 1770 3819 4793 6269 7998 9393 |
| 0129 1703 3025 4978 6562 8010 9071 | 0182 1771 3869 4798 6502 8147 9670 |
| 0298 1811 3027 5236 6638 8027 9223 | 0257 1856 4130 4865 6747 8192 9672 |
| 0317 1939 3126 5321 6766 8081 9354 | 0389 1881 4187 4984 6796 8255 9765 |
| 0508 2246 3287 5338 6801 8169 9385 | 0445 2263 4214 5040 6865 8386 9779 |
| 0516 2357 3404 5454 6846 8248 9507 | 0579 2391 4256 5064 6876 8441 9880 |
| 0529 2452 3482 5458 6867 8319 9659 | 0637 2401 4281 5068 6878 8493 9928 |
| 0601 2675 3539 5530 6913 8326 9712 | 0913 2509 4318 5102 7104 8615 9943 |
| 0618 2695 3935 5622 6922 8485 9735 | 0963 2649 4331 5423 7180 8746 9996 |
| 0639 2722 4069 5695 7115 8507 | 0972 2863 4481 5646 7353 8751 |
| 0928 2759 4312 5890 7123 8556 | 1014 2879 4531 5690 7474 8772 |
| 0987 2782 4464 6003 7169 8587 | 1323 3215 4685 5893 7590 8847 |
| 1099 2783 4624 6052 7560 8614 | 1354 3380 4717 6008 7601 8924 |
| 1254 2791 4705 6279 7719 8675 | 1377 3571 4720 6026 7686 9208 |

| THANGAM VAIRAM SKILL SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:242 | DAY - VAIRAM SERIES Dr No:101 |
| 1st Prize Rs.100000/- 576722 | 1st Prize Rs.50000/- 982313 |
| 2nd Prize Rs.7000/- 89840 | 2nd Prize Rs.7000/- 94470 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17302 20719 21209 23548 23598 | 13124 13446 18541 32417 41171 |
| 27168 40784 55774 80024 89986 | 44788 67376 75906 77560 90044 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0926 1208 1828 2379 4394 7756 7819 | 0543 0766 1341 3886 4797 5492 5545 |
| 8142 8283 9143 | 6023 6662 7154 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 1095 1266 2118 3730 5919 7729 | 1452 1705 2015 3236 4624 5120 7309 |
| 8655 8662 9733 | 7699 7980 9719 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1448 2789 4719 5710 7574 9178 | 0031 1746 3530 4892 6042 7727 8907 |
| 0053 1549 2826 4730 5980 7610 9273 | 0090 1801 3694 4985 6160 7763 9045 |
| 0140 1560 3023 4859 6002 7746 9330 | 0405 1981 3844 4993 6201 7808 9110 |
| 0253 1652 3156 4910 6005 7802 9407 | 0418 2056 3877 5002 6288 7824 9142 |
| 0301 1712 3222 4922 6125 7840 9437 | 0558 2070 3956 5063 6304 7831 9166 |
| 0583 1737 3490 5013 6443 7864 9445 | 0573 2514 4111 5078 6426 7883 9291 |
| 0686 2039 3625 5017 6465 8280 9449 | 0822 2650 4168 5118 6483 8083 9398 |
| 0728 2046 3779 5050 6531 8331 9489 | 0930 2673 4233 5138 6634 8090 9580 |
| 0770 2168 4031 5201 6943 8395 9982 | 0940 3060 4274 5140 6641 8166 9771 |
| 0795 2226 4054 5265 7059 8478 9994 | 1059 3069 4310 5225 6881 8176 9838 |
| 0858 2276 4285 5502 7160 8673 | 1289 3171 4391 5592 6910 8243 |
| 0976 2343 4371 5518 7450 8816 | 1315 3179 4647 5723 7051 8322 |
| 1034 2554 4379 5626 7454 8844 | 1428 3215 4767 5811 7137 8536 |
| 1215 2664 4575 5632 7499 8970 | 1461 3271 4793 5936 7530 8537 |
| 1256 2770 4710 5686 7529 9004 | 1708 3420 4848 5942 7600 8870 |

| NALLANERAM MANI SKILL SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:242 | DAY - MANI SERIES Dr No:101 |
| 1st Prize Rs.50000/- 134230 | 1st Prize Rs.50000/- 514714 |
| 2nd Prize Rs.7000/- 25815 | 2nd Prize Rs.7000/- 62766 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00037 05204 23252 23523 30450 | 01705 02768 08298 08864 24656 |
| 40753 44693 47606 53036 54453 | 32028 32938 60608 74112 79409 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1411 2982 3225 3427 4460 5066 5673 | 0648 1139 2292 2388 2713 2834 3122 |
| 6642 8846 9316 | 3997 5953 6735 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1304 1350 1711 2833 5763 7075 7318 | 1446 4120 4362 4799 5154 6560 7852 |
| 8112 9230 9847 | 7909 9613 9658 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 0816 2270 3728 5135 6894 8719 | 0004 1519 3150 4309 5998 7682 8703 |
| 0096 0826 2275 3765 5376 6968 8749 | 0053 1567 3277 4322 6403 7710 8854 |
| 0126 0904 2360 3829 5529 7025 8850 | 0195 1934 3306 4383 6495 7817 9041 |
| 0161 0985 2692 3892 5665 7315 8899 | 0303 2020 3348 4464 6554 7883 9268 |
| 0170 1129 2977 3913 5761 7355 9152 | 0684 2081 3383 4525 6557 7945 9315 |
| 0219 1210 3052 3920 5966 7558 9194 | 0733 2201 3414 4570 6731 7957 9396 |
| 0283 1264 3098 4004 6117 7809 9489 | 0743 2213 3763 4778 6807 8056 9484 |
| 0296 1345 3102 4132 6251 7919 9528 | 0764 2458 3801 4812 7053 8093 9700 |
| 0346 1369 3209 4240 6322 8015 9545 | 0793 2551 3819 4847 7235 8225 9728 |
| 0433 1634 3283 4395 6371 8167 9872 | 1030 2556 4066 5027 7367 8240 9894 |
| 0522 1682 3410 4410 6378 8403 | 1031 2591 4093 5478 7421 8315 |
| 0591 1942 3553 4613 6450 8406 | 1087 2832 4115 5513 7425 8316 |
| 0725 2014 3574 4747 6685 8449 | 1150 3003 4183 5534 7474 8355 |
| 0774 2104 3606 4811 6693 8462 | 1441 3092 4290 5897 7486 8384 |
| 0800 2206 3655 5025 6745 8624 | 1499 3109 4293 5987 7621 8625 |

| KUMARAN VISHNU WAVE SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:242 | DAY - VISHNU SERIES Dr No:242 |
| 1st Prize Rs.50000/- 442148 | 1st Prize Rs.50000/- 652513 |
| 2nd Prize Rs.7000/- 67469 | 2nd Prize Rs.7000/- 42725 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12266 20701 22055 48094 51121 | 12674 13285 20912 31318 44874 |
| 59246 63126 70081 70208 84977 | 54388 61123 70224 85720 99875 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2152 2183 3026 3127 3895 4404 6293 | 0047 0568 2360 3464 4917 5779 5786 |
| 6664 8553 8976 | 5868 8549 9597 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0363 0969 2382 3201 4809 5014 6035 | 1387 1720 4704 4806 4860 6111 7706 |
| 6357 9025 9164 | 8220 9221 9319 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0031 1840 3124 4873 6140 7279 8961 | 0403 1787 3344 5454 6825 7903 9010 |
| 0110 1872 3225 4939 6156 7360 9083 | 0404 1882 3979 5492 6941 8014 9124 |
| 0344 1878 3420 4979 6171 7507 9191 | 0505 1927 4029 5719 7008 8028 9173 |
| 0402 2091 3452 5178 6286 7550 9351 | 0599 1998 4047 5813 7095 8107 9250 |
| 0408 2125 3623 5215 6541 7591 9560 | 0619 2108 4164 5987 7172 8113 9276 |
| 0489 2201 3684 5219 6637 7601 9623 | 0646 2545 4254 6006 7178 8296 9334 |
| 0533 2276 3732 5278 6677 7713 9759 | 1132 2622 4276 6036 7244 8386 9740 |
| 0544 2498 3862 5287 6825 7773 9798 | 1206 2858 4669 6130 7316 8435 9761 |
| 0573 2539 3927 5422 6993 7804 9893 | 1252 2957 4737 6159 7463 8446 9793 |
| 1484 2771 3944 5523 7008 7862 9929 | 1279 3076 4965 6423 7512 8454 9841 |
| 1580 2804 4124 5727 7025 7988 | 1292 3093 5069 6429 7515 8482 |
| 1603 2860 4211 5890 7033 8273 | 1347 3149 5206 6443 7516 8784 |
| 1673 2865 4235 5988 7158 8311 | 1550 3291 5301 6545 7630 8898 |
| 1691 2943 4375 6004 7171 8372 | 1567 3308 5304 6575 7638 8906 |
| 1747 3085 4457 6129 7178 8583 | 1707 3327 5451 6760 7756 9004 |

| SWARNALAXMI LION GOLD SATURDAY DrawDate on:08/06/24 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:242 | DAY - LION SERIES Dr No:101 |
| 1st Prize Rs.50000/- 672812 | 1st Prize Rs.50000/- 836269 |
| 2nd Prize Rs.7000/- 94179 | 2nd Prize Rs.7000/- 36548 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15497 26505 26958 37809 48714 | 14555 25434 36909 47992 58601 |
| 59340 61272 72315 83199 83878 | 69941 71605 82983 93187 93625 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0426 0541 0557 1762 2344 2611 3049 | 0652 1964 2215 2386 2586 2974 4682 |
| 5215 5383 8263 | 6027 6121 9324 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0253 0966 1399 3391 4387 5008 5034 | 0934 1702 2114 2873 5008 5348 6423 |
| 5554 7575 8974 | 7527 8000 9818 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0084 1459 3070 5165 7001 8104 9259 | 0201 2033 3273 4947 6355 7588 8959 |
| 0089 1857 3078 5267 7008 8141 9267 | 0339 2067 3469 4950 6367 7628 9025 |
| 0411 1859 3342 5510 7009 8245 9553 | 0388 2081 3476 5020 6575 7643 9176 |
| 0500 2022 3386 5605 7027 8335 9590 | 0389 2284 3818 5074 6679 7688 9312 |
| 0532 2031 3418 5652 7288 8371 9715 | 0558 2346 3867 5093 6687 7884 9418 |
| 0690 2038 3685 5768 7367 8596 9724 | 0573 2396 3917 5317 6704 8104 9575 |
| 0718 2040 3798 5788 7611 8666 9766 | 0613 2450 3985 5513 7092 8112 9641 |
| 0720 2309 3934 5899 7614 8671 9792 | 0620 2565 4153 5522 7124 8203 9773 |
| 0807 2464 3978 5917 7711 8686 9801 | 0641 2580 4295 5846 7127 8262 9779 |
| 0833 2562 4100 5921 7720 8697 9961 | 0717 2871 4387 5938 7133 8570 9868 |
| 0986 2564 4578 6070 7725 8895 | 0823 2928 4444 5966 7372 8582 |
| 1100 2695 4634 6445 7831 8932 | 1187 2934 4458 5988 7414 8633 |
| 1115 2722 4964 6638 7900 8978 | 1278 2984 4820 6104 7458 8694 |
| 1160 2905 5001 6705 7937 9047 | 1333 3172 4876 6158 7480 8782 |
| 1170 2991 5025 6955 7977 9253 | 1581 3191 4913 6210 7584 8815 |

## పలుమార్లు రామోజీతో చర్చించి

# నిర్ణయాలు తీసుకున్నా

## ధర్మానికి కట్టుబడి సమాజహితం కోసం పనిచేశారు: చంద్రబాబు

**అమరావతి, జూన్8, ప్రభాతవార్త ప్రతినిధి:** యుగపురుషుడిలా వెలిగిన రామోజీరావు మరణం జీర్ణించుకోలేనిదని టిడిపి అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సమాజ హితం కోసం అనునిత్యం కష్టపడ్డ వ్యక్తి రామోజీరావు అని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఫిల్మ్‌సిటీలో రామోజీరావు పార్థివ దేహానికి పూలమాల వేసి చంద్రబాబు, భువనేశ్వరి నివాళులర్పించారు. రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, రామోజీరావు మృతి బాధాకరమని అన్నారు. రామోజీరావు తనకు 40 ఏళ్లుగా సుపరిచితులని, అనునిత్యం తెలుగుజాతి కోసం, సమాజ హితం కోసం ఆయన కృషిచేశారని తెలిపారు. మార్మూల గ్రామంలో జన్మించిన ఆయన అసాధారణ విజయాలు సాధించారని తెలిపారు. ఈనాడు, ఈటివి వంటి సంస్థలతో ప్రజలకు చేరువయ్యారని అన్నారు.దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో రామోజీ ఫిల్మ్‌సిటీని నిర్మించారని, ఫిల్మ్‌సిటీ వల్ల హైదరాబాద్‌లో టూరిజం పెరిగి రాష్ట్రానికి ఆదాయం వచ్చిందన్నారు.అలాంటి ఆలోచనలు చేసిన మహావ్యక్తి దూరమవ్వటం బాధాకరమని అన్నారు. తెలుగుజాతి వెలుగు రామోజీరావు అని, తెలుగుజాతి గుండెల్లో ఆయన చిరస్థాయిగా ఉంటారన్నారు. రామోజీ రావు లేకపోయినాఆయన రగిల్చిన స్ఫూర్తి అందరిలో ఉంటుందన్నారు. అనేక సందర్భాల్లో రామోజీరావుతో చర్చించి నేను నిర్ణయాలు తీసుకున్నానని చంద్రబాబు అన్నారు.

# గుండెల్లో రైళ్లు

>> మండల పరిషత్‌లలో కొంతమంది అధికారుల తీరు ఏకపక్షంగా సాగింది. వీరు వైఎస్సార్సీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేల మాటలకు విలువ ఇస్తూ పెట్రేగిపోయారు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలపై కొంతమంది పోలీసు అధికారులు వైఎస్సార్సీ నేతల ప్రోద్బలంతో కేసులు బనాయించారు. చివరకు గతేడాది ప్రతిపక్ష నేతగా ఉన్న కాబోయే సిఎం చంద్రబాబునాయుడుపై కూడా కేసులు నమోదయ్యాయి. గతేడాది ఆరంభంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పం నుంచి ప్రారంభించిన యువగళం పాదయాత్రకు అవరోధాలు కల్పించడం, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన సందర్భంగా గతేడాది అప్పటి పోలీసు ఉన్నతాధికారులు పర్యటనకు అడ్డుతగలడం వంటి చర్యలకు ఉపక్రమించారు. ప్రధానంగా అప్పట్లో చిత్తూరు జిల్లాలో పనిచేసిన ఇప్పుడు వేరే ప్రాంతాలకు బదిలీ అయిన ఓ ఎస్పీ స్థాయి అధికారి, మరో డిఎస్పీ, ఇద్దరు సిఐలు, ప్రస్తుతం జిల్లాలో పనిచేస్తున్న ఇద్దరు సిఐల తీరు తీవ్ర వివాదాస్పదమైంది. ఈ నేపథ్యంలో ఈ పోలీసు అధికారులపై టిడిపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందోననే ఉత్కంఠ పోలీసు శాఖలో సైతం నెలకొంది. మరో పక్క జిల్లాలో మైనింగ్ అధికారులు కొంతమంది కూడా అప్పట్లో వైఎస్సార్సీ నేతలకు అనువుగా కోరిన చోట్ల గ్రానైట్ క్వారీలు, క్రషర్ ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చారని సమాచారం. ఇక రెవెన్యూ శాఖలో అయితే జిల్లాలోని కుప్పం నియోజకవర్గంలో పనిచేసిన ఓ ఇద్దరు తహశీల్దార్ల తీరు వివాదాస్పదమైంది.

ఈ ఇద్దరు తహశీల్దార్లు వారు పనిచేసిన మండలాల్లో వైఎస్సార్సీ నేతలకు అనుకూలంగా పనిచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇబ్బడి ముబ్బడిగా డికెటి స్థలాలను సైతం కొంతమంది నేతలకు ధారాదత్తం చేశారని సమాచారం. జిల్లాలోని కొన్ని మండలాల్లో పలువురు మండల పరిషత్ అధికారులు వైఎస్సార్సీ ప్రజాప్రతినిధుల మాటలకు తలొగ్గి ఇష్టారాజ్యంగా నిధులు దుర్వినియోగం చేశారనే ఆరోపణలు సైతం వినవస్తున్నాయి. ఇలా ఈ ఐదేళ్ల కాలంలో ఒక్కో ప్రభుత్వ శాఖలో తవ్వేకొద్దీ అక్రమాలు వెలుగుచూసే అవకాశాలు లేకపోలేదు. ఈ నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో ఈ ఐదేళ్లలో అధికార పార్టీకి అంటకాగిన ఆయా ప్రభుత్వ శాఖల్లోని కొంతమంది అధికారులపై కొత్త ప్రభుత్వం ఎలాంటి చర్యలకు ఉపక్రమిస్తుందోననే చర్చ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిపోయింది.

## వారం - వర్జ్యం

తేది : 09-06-2024, ఆదివారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ మ.3.45,
పునర్వసు రా.8.19,
వర్జ్యం ఉ.8.01-9.39, 2) తె.4.46-6.27,
దు.సా.5.00-5.53
శుభ సమయం : ఉ.10.00-10.45,
సా.6.45-7.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా వుంటాయి. పనులలో తొందరపాటు వద్దు.

**వృషభం :** కుటుంబ సభ్యులతో కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కోపతాపాలకు దూరంగా వుండండి.

**మిథునం:** సంఘంలో గౌరవం. ఆకస్మిక ధనలాభం. కుటుంబ సభ్యుల సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**కర్కాటకం :** ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**సింహం:** ముఖ్యమైన పనుల్లో జాప్యం జరిగినా పూర్తి చేస్తారు. ప్రయాణాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. జీవిత భాగస్వామి నుండి సహాయ సహకారాలు అందుతాయి.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**వృశ్చికం:** ఇంటి విషయాలపై శ్రద్ధ చూపుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**ధనుస్సు:** పనులు నిదానంగా సాగుతాయి. వివాదాలకు దూరంగా వుండండి. ధనలాభం.

**మకరం:** ఆరోగ్యం సమస్యలు తీరి ఊరట చెందుతారు. ఋణాలు కొంత వరకు తీరుతాయి.

**కుంభం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మీనం :** పాత మిత్రులను కలిసి కష్ట సుఖాలను పంచుకుంటారు. ఉద్యోగ, వివాహయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
9-6-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 130 పేజీలు: 12 వెల: 8.00

వాయనాడ్ సీటుకు రాహుల్ గుడ్‌బై!

లోక్‌సభ ఫలితాలపై అంచనాలు తప్పాయి: పికె

5లో

# మూడోసారి మోడీ

## ప్రధానిగా నేడు పదవీ ప్రమాణం

### ముహూర్తం సాయంత్రం 7.15 గం.

### రాష్ట్రపతి భవన్ వద్ద భారీ ఏర్పాట్లు


### పలుదేశాల అధ్యక్షులు, పిఎంలు సహా 8 వేల మంది అతిథుల రాక

### మోడీతో పాటు కొందరు కేబినెట్ మంత్రుల ప్రమాణం



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో మూడోసారి ప్రధాని పదవిని చేపట్టనున్న ఎన్డీయే పక్షనేత నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి విదేశీ అతిథులు ఒక్కొక్కరుగా వస్తున్నారు. ఆదివారం సాయంత్రం రాష్ట్రపతిభవన్‌లో మోడీ సాయంత్రం 7.15 గంటలకు భారత ప్రధానిగా ప్రమాణం చేయనున్నారు. ఈ కార్యక్రమం కోసమని ఢిల్లీ మొత్తం భద్రతను కట్టుదిట్టంచేసారు. జవహర్‌లాల్‌నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి దేశ ప్రధాని అయింది నరేంద్రమోడీయే. ప్రమాణ స్వీకారం సందర్భంగా రాష్ట్రపతిభవన్ పరిసరాల్లో మూడంచెలభద్రత ఏర్పాటుచేసారు. ఢిల్లీని నోఫ్లైజోన్‌గా కూడాప్రకటించారు. డ్రోన్‌లు, పారా గ్లైడర్లు, ఎయిర్‌బెలూన్స్ లాంటివి ఎగురవేయ కుండా నిషేధం విదించారు. ఎన్ఎస్జీ కమాండోలు, స్నిఫర్లను మొహరించారు. రాష్ట్రపతి భవన్‌కు విశిష్ట అతిథులు వచ్చే మార్గాల్లో డ్రోన్లను మొహ రించారు. నేతలు బసచేసే హోటళ్లు కట్టుదిట్టమైన రక్షణ వలయంలో ఉన్నాయి. స్కానింగ్ వంటి వాటికోసం కృత్రిమమేధ సాంకేతికతను వినియోగి స్తున్నారు. రాష్ట్రపతిభవన్ లోపల బయట కూడా మూడంచెల భద్రత కొనసాగుతుంది. రాకపోకల వేళ వేదికవద్దకువెళ్లే పలుమార్గాలను మూసివే యాలని చూస్తున్నారు. ఆదివారం ఉదయంనుంచే ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనిఖీ లను కూడా తీవ్రంచేసారు.

వివిధరంగాలకు చెందిన సుమారు ఎనిమిదివేల మంది అతిథులు వస్తున్నట్లు సమాచారం.ప్రధానిగా మోడీతోపాటే మరి కొందరు సీనియర్ నాయకులు కేంద్రమంత్రులుగాప్రమాణస్వీకారంచేయనున్నారు. అయితే మంత్రులుగా ప్రమాణంచేసే నేతల పేర్లను మాత్రం గోప్యంగా ఉంచారు. అలాగే ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించిన ఇరుగుపొరుగు దేశాధినేతలు ఒక్కొక్కరుగా వస్తున్నారు. >>2



### ఈనాడు సంస్థల అధినేత, పద్మవిభూషణ్

# రామోజీ రావు ఇక లేరు

### అస్వస్థతతో ఆస్పత్రిలో కన్నుమూత

### అధికార లాంఛనాలతో నేడు హైదరాబాద్‌లో అంత్యక్రియలు

### నేడు, రేపు సంతాపదినాలుగా ప్రకటించిన ఎపి ప్రభుత్వం

### నివాళులర్పించిన రాష్ట్రపతి, ప్రధాని, సిఎంలు, ప్రముఖులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు కన్నుమూశారు. ఈనెల 5న ఆయనకు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురవడంతో హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం తెల్లవారుజామున 4.50 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఫిల్మ్‌సిటీలోని నివాసానికి ఆయన పార్థివ దేహాన్ని >>2

# కొందరు అధికారుల గుండెల్లో రైళ్లు

### గత ప్రభుత్వంలో ఏకపక్షంగా వ్యవహరించిన ఆరోపణలు

### కొత్త ప్రభుత్వం ఏచర్య తీసుకుంటుందోనని ఆందోళన

**కుప్పం, జూన్ 8 ప్రభాతవార్త:** వైఎస్సార్సీ ప్రభుత్వ పాలనలో ఏకపక్షంగా వ్యవహరించిన పలువురు ప్రభుత్వ అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతు న్నాయి. కొత్త ప్రభుత్వం ఏ క్షణాన ఏ నిర్ణయం తీసుకుంటుందోననే ఆందోళన వారిలో నెలకొంది. ప్రధానంగా చిత్తూరు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల వ్యవహార శైలి వారికి ఇప్పుడు తలనొప్పులు తెచ్చి పెడుతోంది. వైఎస్సార్సీ ప్రభుత్వం అధికా రంలో ఉన్నసమయంలో చిత్తూరు జిల్లాలోఉన్న కొంత మంది పోలీసుఅధికారులు, జిల్లా పరిషత్, మైనింగ్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇరిగేషన్, >>2



# అన్ని రంగాల్లో ఎపి ముందుకు

### - సిఎస్ నీరబ్ కుమార్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందంజన నిలిపేందుకు శక్తివంచనలేని కృషి చేస్తామని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్దేశిత ప్రాధాన్యాలకు అనుగుణంగా తమ పనితీరు ఉంటుందని తెలి పారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానన్నారు. సిఎస్ నీరబ్ కుమార్ నిన్ననే బాధ్యతలు స్వీకరించారు.శనివారం ఆయన సచివాలయంలో ఆర్థిక శాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎపి ఆర్థిక పరిస్థితిపై ఆయన కీల కంగా చర్చించారు.ప్రభుత్వ ప్రస్తుత ఆర్థిక స్థితి, ఆయా పథకాలకు అయ్యే వ్యయం.ఏ రంగాల్లో ప్రభుత్వానికి ఆదాయం లభిస్తోంది.సంక్షేమానికి చేసే వ్యయంపై ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఆయా రంగాలకు చెందిన అంశాలన్నింటిని క్రోడిక రిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వెంటనే నివేదిక సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను నీరబ్ కుమార్ ఆదేశించారు.ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలకుఅనుగుణంగాఅభివృద్ధి సంక్షేమం >>2

## చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి

# భారీ ఏర్పాట్లు

### హాజరుకానున్న ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, సిఎంలు

### ఏర్పాట్లను సమీక్షించిన ఆర్ అండ్ బి ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న



చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్లపై శనివారం సమీక్ష జరుపుతున్న అర్‌అండ్‌బి ప్రధానకార్యదర్శి ప్రద్యుమ్న

**గన్నవరం(కృష్ణా), జూన్ 8, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారీమెజార్టీ సీట్లు సాధించి అధికారం పీఠం కైవశం చేసుకున్న టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా గన్నవరం విమానాశ్రయం సమీపంలోని కేసర పల్లిలో ఈనెల 12వతేదీ ఉదయం జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి అధికారులు ఏర్పాటు చేస్తు న్నారు. ఈకార్యక్రమానికి ప్రధాని నరేంద్రమోడీతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర మంత్రులు, పలువురు విఐపిలు హాజరు కానుం డటంతో అధికారులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం కోసం ముందుగా వివిధ ప్రాంతాలు పరిశీలించినప్పటికీ ప్రధాన రాక సందర్భంగా భద్రతాపరమైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని టిడిపి నాయకులు అధికారులు ఈకార్యక్రమం నిర్వహణకు కేసరపల్లి అనువుగా ఉంటుందని నిర్ణయించారు. కేసరపల్లిలోని ఐటిపార్కు పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు శని వారం గన్నవరం విమానాశ్రయంలోని సమావేశ మందిరంలో రోడ్డుభవనాలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రద్యుమ్న అదనపు డిజి ఎస్.బాగ్చీ, ఐజిలు రాజశేఖర్‌బాబు, అశోక్‌కుమార్, విజయ వాడ పోలీస్ కమీషనర్ రామకృష్ణ, కృష్ణ, ఎన్టీఆర్‌జిల్లాల కలెక్టర్‌లు డికె.బాలాజీ, డిల్లీరావు, జిల్లా ఎస్పీ నయీం అస్మిలతో సమావేశం నిర్వ హించి చేపట్టాల్సిన ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు ఇచ్చారు. ఈసందర్భంగా ప్రద్యుమ్న మాట్లాడుతూ ప్రధానసభా ప్రాంగణంలో ముళ్ళపొదలు తొలగించి, చదును చేసే పనులు వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. వేదిక, బారికేడింగ్, బ్లాక్‌ల విభజన, పారిశుద్ధ్యపనులు పక్కాగా చేయాలన్నారు. కార్యక్రమానికి వచ్చే ప్రముఖులకు వసతి, పాసులు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడటంతోపాటు, విద్యుత్ లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సభకు వచ్చే అతిథులు, ప్రజలకు తాగునీరు, మజ్జిగ, పాకెట్లు, ఆహారము ఏర్పాటు చేయాలన్నారు. ప్రముఖులకు, మీడియాకు అవసరమైన సీటింగ్ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్ ప్రదేశాల నుండి సభకు వచ్చేందుకు వీలుగా అప్రోచ్‌రోడ్లు నిర్మించాలని ఆదేశించారు. ప్రధానమంత్రి,ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, విమానాశ్రయం నుండి సభావేదిక వద్దకు రాకపోకలు సాగించేందుకు అంతరాయం లేకుండా పక్కా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గవర్నర్ రాకపోకలకు ఆటంకం లేకుండా చూడాలన్నారు.సభా ప్రాంగణంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసి అవసరమైన మందులు అందుబాటులో ఉంచటంతోపాటు, అంబులెన్స్‌ను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.



### ఎస్ఎఫ్ఎల్ చైర్మన్

# గౌతంరెడ్డి రాజీనామా

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపీఎస్ఎఫ్ఎల్) చైర్మన్ పదవికి వైకాంగ్రెస్ పార్టీ నేత పూనూరి గౌతంరెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీ >>2

## జవహర్ రెడ్డికి 27 దాకా సెలవు మంజూరు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కె.ఎస్.జవహర్ రెడ్డికి ఈనెల 7వ తేదీ నుండి 27వ తేదీ వరకూ 21 రోజులపాటు సెలవు మంజూరు చేస్తూ సాధారణ పరిపాలనశాఖ జిఓఆర్టీ సంఖ్య 1058 ద్వారా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. సెలవు అనంతరం డా.జవహర్ రెడ్డి తదుపరి పోస్టింగ్‌కోసం సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా సిఎస్ పేర్కొన్నారు.

# విపక్ష నేతగా రాహుల్

### కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం

### భారత్ జోడోయాత్ర, న్యాయ్‌యాత్రతో రాహుల్ కీలకపాత్ర పోషించారని సిడబ్ల్యుసి ప్రశంస

### ఖర్గే అధ్యక్షతన సమావేశానికి సోనియా, ప్రియాంక, మనీష్ తివారి, సిఎం రేవంత్ ప్రభృతులు హాజరు



**న్యూఢిల్లీ, జూన్ 8:** ఎన్నికలనంతరం తొలిసారి సమావేశం అయిన కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీలో ఎఐసిసి మాజీఅధ్యక్షుడు రాహుల్‌గాంధీని లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడుగా నియమిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించింది. ఉత్తరప్రదేశ్ లోని రాయ్‌బరేలి, కేరళలోని వాయనాడు రెండింటా కూడా భారీ మెజార్టీతో గెలిచారు. వర్కింగ్‌కమిటీ సమావేశం తర్వాత కాంగ్రెస్ ఎంపి కుమారి సెల్జా మాట్లాడుతూ రాహుల్‌గాంధీని లోక్‌సభ పక్షనేతగా ఎన్నికచేయాలని వర్కింగ్‌కమిటీ నిర్ణయించిందని అన్నారు. అలుప్పూజనుంచి కొత్తగా లోక్‌సభకు ఎన్నికయిన కెసి వేణుగోపాల్ మాట్లాడుతూ వర్కింగ్‌కమిటీ ఏకగ్రీవంగా రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత బాధ్యతలు తీసుకోవాలని కోరిందని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో పార్టీ విజయానికి రాహుల్ గాంధీ విశేష కృషిచేసారని అన్నారు. భారత్‌జోడో యాత్ర, భారత్‌జోడో న్యాయ్‌యాత్ర రెండూ విజయవంతంగా నిర్వహించి పార్టీకి జవసత్వాలు మరింతగాపెంచారని సమావేశంలో నేతలు ప్రశం సించారు. జాతీయ రాజకీయాల్లో ఈ రెండు యాత్రలు ఎంతో కీలక పాత్రపోషించాయని, లక్ష లాది పార్టీ వర్కర్లు, కోట్లాది మంది ఓటర్లలో విశ్వాసాన్ని పెంపొందించాయని అన్నారు. రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం ఏకైక లక్ష్యంతో నడిచిం దని, రాజ్యాంగపరిరక్షణ ఏకైక అజెండాతో ముందుకువెళ్లిందని అన్నారు. పాంచ్‌న్యాయ్; పచ్చీస్ గ్యారంటీ పథకం కూడా ఎన్నికల ప్రచారంలో విశేషంగా పనిచేసిందని అత్యంత ప్రభావం చూపించిందని అన్నారు. రెండు యాత్రల్లోను ప్రజలతో మమేకం అయి రాహుల్ వారి సమస్యలను విన్నారని అన్నారు. రైతులు, యువత, మహిళలు, కార్మికులు, దళితులు, ఆదివాసీలు, ఒబిసిలు, మైనార్టీలు అన్ని వర్గాలు కూడా రాహుల్‌యాత్రకు సంపూర్ణ మద్దతు ప్రకటించాయని పార్టీ సమావేశంలో నేతలుప్రశంసించారు.

# నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ఆదేశాలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నామినేటెడ్ పోస్టుల తొలగింపునకు ప్రభుత్వం తొలిగించింది.ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రం లోని అన్ని కార్పోరేషన్లకు సంబంధించి నామినేటెడ్ చైర్మన్లు, డైరెక్టర్లు, సభ్యుల రాజీనామాలకు ఆదేశిం చింది. వచ్చిన రాజీనామాలను వెంటనే ఆమోదిం చాలని ఈ మేరకు అన్ని శాఖల సెక్రటరీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్రంలోని సలహాదారులను అందర్నీ ప్రభుత్వం తొలగించిన సంగతి తెలిసిందే మొత్తంగా 40 మంది సలహాదారులను తొలగిస్తూ సాధారణ పరిపాలన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 4 నుంచి తొలగింపు ఉత్తర్వుల్లో జీపీడీ వెల్ల డించింది. అంటే ఎన్నికల ఫలితాలు వచ్చినప్పటి నుంచే ఈ తొలగింపు ఆదేశాలు అమల్లోకి వచ్చినట్టు తెలిపింది. ఇదిలా ఉండగా బుధవారం సజ్జల రామకృష్ణారెడ్డితో పాటు 20 మంది సలహాదారులు తమ పెదవులకు రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. చేయని వారిగా తాజాగా ప్రభుత్వం తొలగించింది. మరోవైపు మంత్రుల పేషీల్లోని సిబ్బందిని జీఏడీ మాతృ శాఖల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించింది. ఈ మేరకు జీఏడీ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ ఉత్తర్వులిచ్చారు. మంత్రుల పేషీల్లోని ఫైళ్లు, రికార్డులను, డాక్యుమెంట్లను సంబంధిత శాఖల ఉన్నతాధికారులకు అందచేయాలని ఆదేశించారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పోలీసులు

# ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్ కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి

### పెద్ద ఎత్తున ఆయుధ సామాగ్రి స్వాధీనం

### వివరాలు వెల్లడించిన బస్తర్ రేంజ్ ఐజి సుందర్ రాజన్

**చర్ల ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘఢ్‌లో వరస ఎన్ కౌంటర్లు చోటుచేసుకుంటున్నాయి. నారాయణపూర్ దంతెవాడ సరిహద్దులోని ముంగోడి గోబెల్ గుబుమ్ అదర్ వేద వహికల్ ఛోటెటొడెబెడ అటవి ప్రాంతాల గ్రామ సమీపంలో తూర్పు బస్తర్ డివిజన్‌లోని అమ్ డై ఏరియా కమిటీ సమావేశం అయ్యారని పోలీసులు సమాచారం అందటంతో ఆ ప్రాంతంలో కూబింగ్ చేపట్టిన భద్రతా బలగాలకు మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి బస్తర్ రేంజి ఐజి సుందర్ రాజన్ వివరాలు వెల్లడించారు. మావోలకు భద్రతా బలగాలకు జరిగిన కాల్పుల నంతరం ఘటనా ప్రాంతాన్ని పరిశీలించిన భద్రతా బలగాలకు రెండు 303 రైఫిల్స్ ఒక మ్యాగజైన్ 315 బోర్ రైఫిల్ బిజిఎల్ లాంఛర్ 12 బోర్ రైఫిల్ సెల్ ఫోన్‌లు ఎస్ఎల్ఆర్ రైఫిల్ 100 మీటర్ల వైర్ 1 1/2 కేజి గల రైస్ కుక్కర్ మందుపాతర పిఐడి బ్యాగ్ మల్టీ మీటర్ ప్లాస్టిక్ పేలుడు పదార్థాలు ఇతర నిత్యవసర వస్తువులు లభించాయని పోలీస్ ఉన్నతాధి కారులు తెలిపారు.

## బెవరేజెస్ కార్పొరేషన్ మాజీ ఎండీ వాసుదేవరెడ్డిపై సిఐడి కేసు

**విజయవాడ జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ మాజీ ఎండీ, ఐఆర్‌టీఎస్ అధికారి డి.వాసుదేవరెడ్డిపై సీఐడీ కేసు నమోదుచేసింది. ఏపీఎస్‌బీసీఎల్ ప్రధాన కార్యాలయం నుంచి దస్త్రాలు, కంప్యూటర్ పరికరాలు, ఇతర పత్రాలను వాసుదేవరెడ్డి ఈ నెల 6న కారులో తరలిస్తుండగా చూశానంటూ కంచికచర్ల వాసి గద్దె శివకృష్ణ ఇచ్చిన ఫిర్యాదుపై ఈ కేసు పెట్టింది. విలువైన ఆధారాలు, వస్తువుల ధ్వంసం, చోరీ, నేరపూరిత కుట్ర తదితర అభియోగాలపై ఐపీసీ 427,379 రెడ్‌విత్ 120బీ సెక్షన్ల కింద కేసు పెట్టింది. ఇప్పటికే విజయవాడ నుంచి సీఐడీ బృందాలు హైదరాబాద్‌లోని వాసుదేవరెడ్డి నివాసానికి వెళ్లి రోజంతా సోదాలు చేశాయి.గత ప్రభుత్వ హయంలోను.వైకాంగ్రెస్ పార్టీలోను కీలకంగా వ్యవహరించిన వారితో కలిసి మద్యం తయారీ, కొనుగోలు, సరఫరా, విక్రయాలన్నింటిలోను భారీ కుంభకోణం జరిగినట్లు విపక్షాలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నాయి.రాష్ట్రంలో అధికార మార్పిడిజరుగుతున్న తరుణంలోఆ దోపిడీ, కుంభకోణానికి సంబంధించిన కీలక ఆధారాల్ని, పత్రాల్ని, హార్డిస్కులను మాయం చేసేందుకు వాసుదేవరెడ్డి ప్రయత్నాలు చేసినట్లు సీఐడీ గుర్తించింది. గత ప్రభుత్వంలో కీలక నేతలు,లిక్కరు వ్యాపారంలో అరితేరిన వారితో కీలక సంబంధాలున్నాయన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు రాజకీయాలకు గుణపాఠంగా నిలిచాయి. ప్రాంతాలు, వర్గాలతో ప్రమేయం లేకుండా ఏకపక్షంగా ప్రజలు తీర్పు ఇచ్చారు. పాలన నచ్చలేదన్న విషయాన్ని నిర్మోహమాటంగా వెల్లడిచేశారు. ఇచ్ఛాపురం నుంచి అనంతపురం వరకు ఒకే రకమైన ఫలితాలు వెల్లడయ్యాయి. హేమాహేమీలు ఓట్ల సునామీలో కొట్టుకుపోయారు. ఓటమి అంటే ఎరుగని వారు చతికిలపడ్డారు. కులాలు, మతాలు ఒక్కటై పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లాయి. ఎన్నికల వేళ ప్రశాంత వాతావరణం తుఫాను ముందు పరిస్థితులను తలపించింది. ఎక్కడా ఓటర్లు తమ మనోభావాలను వెల్లడిచేయలేదు. రాజకీయ విశ్లేషకులు, సర్వేసంస్థలు, వ్యూహకర్తలు సైతం ఓటర్ల మనోగతాన్ని అంచనా వేయలేకపోయారు. అయితే ఓటర్లు వ్యవహరిస్తున్నతీరు కసికొద్దీ ఓట్లు వేస్తు




న్నారని మాత్రం అర్థం అయ్యింది. మహిళలు సైతం తమ ఖాతాల్లో డబ్బులు పడినా దానిని పట్టించుకోకుండా అభివృద్ధికి ఓటువేశారు. అభివృద్ధి తరువాతే సంక్షేమం ఉండాలన్న సందేశాన్ని నిర్మోహమాటంగా వెల్లడి చేసినట్లు ఎన్నికల ఫలితాలు స్పష్టంచేశాయి. పరాజయం పొందిన వైసీపీకి కాని, విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ కూటమికి గాని ఇలాంటి ఫలితాలు ఉంటాయని ఊహించలేకపోయారు. ప్రజల మనోగతానికి అనుగుణంగా సేవలందించకపోతే ఫలితం ఎలా ఉంటుందో ఓటర్లు వెల్లడిచేశారు. తెలంగాణ ఓటర్లు కూడా అసెంబ్లీ ఎన్నికల్లో దాదాపుగా ఇదేతీర్పు ఇవ్వడం విశేషం.

# అంచనాలకు అందని ఎన్నికల ఫలితాలు

**మురళీధర్ శ్రీవాస్తవ**

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు సునామీని సృష్టించాయి. తెలుగుదేశం పార్టీ కూటమి గెలుస్తుందని ముందు నుంచే సంకేతాలు ఉన్నప్పటికీ ఈ స్థాయిలో ఫలితాలు వస్తాయని ఎవ్వరూ ఊహించలేదు. చివరకు ఎగ్జిట్ పోల్ సర్వేలు కూడా సరైన నివేదికలను వెల్లడి చేయలేకపోయాయి. కొన్ని సర్వే సంస్థలు వాస్తవ విరుద్ధమైన నివేదికలు వెల్లడించడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. ఎన్నికల ప్రచారం సమయంలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిర్వహించిన సభలకు జనాలు వెల్లువలా తరలివచ్చారు. వీరిలో కొందరిని డబ్బు చెల్లించి తీసుకువచ్చారన్న ఆరోపణలు ఉన్నప్పటికీ ఇసుక వేస్తే రాలనంతగా జనాలు హాజరయ్యారు. ముఖ్యంగా ప్రకాశం జిల్లా మేదరమెట్ల వద్ద జాతీయ రహదారి పక్కన నిర్వహించిన సభకు రికార్డుస్థాయిలో ప్రజలు హాజరయ్యారు. కేవలం సగం మంది మాత్రమే సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అంతకు మించిన జనాలు కొన్ని కిలోమీటర్ల దూరంలో నిలిచిపోవల్సి వచ్చింది. సభ సందర్భంగా ఏర్పడిన రద్దీ తొలగి సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి సుమారు ఐదారు గంటలు పట్టింది. ఇలాంటి తరుణంలో వైసీపీకి ఎన్నికలలో ఓటర్లు ఇచ్చిన తీర్పు మింగుడుపడని విధంగా ఉంది. తెలుగుదేశం పార్టీ నేతలు సైతం తాము విజయం సాధిస్తామని నమ్మకంతో ఉన్నా ఇంతటిఅఖండ మెజారిటీ వస్తుందని, ప్రజలు ఈ స్థాయిలో తమకు మద్దతు పలుకుతారని కలలో కూడా ఊహించలేకపోయారు. ఈనెల 4వ తేదీన ఓట్ల లెక్కింపు ప్రారంభమైన రెండు గంటల వ్యవధిలోనే వైసీపీ చతికిలపడిపోయిందని అర్థం అయిపోయింది. ఊహించని రీతిలో కేవలం 11 స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. గత ఎన్నికలతో పోలిస్తే పూర్తి విభిన్నమైన తీర్పును ఓటర్లు అందించారు. పోలింగ్ సమయంలో ఓటర్లు వ్యవహరించిన తీరు పరిశీలిస్తే వారు కసికొద్దీ ఓటింగ్‌లో పాల్గొన్నట్లు అర్థం అయ్యింది. 3 వేల 500 పోలింగ్ కేంద్రాల్లో అర్థరాత్రి 12గంటలు దాటే వరకు కూడా లైన్లలో నిలబడి ఓట్లు వేశారు. రాష్ట్రం విడిపోయిన తరువాత జరిగిన ఎన్నికలలోనే కాదు ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు కూడా ఇంతటి స్పందన కలగలేదు. ఈసారి ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచుతామని ఎన్నికల కమిషన్ అధికారులు పదేపదే ప్రకటనలుచేశారు. అయితే పోలింగ్ పరిస్థితులను పరిశీలించిన తరువాత ప్రజల్లో ఎక్కడో ఆందోళన ఉందని, కసిగా పోలింగ్‌లో పాల్గొంటున్నారని అధికారులు అర్థం చేసుకున్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కంటే సంక్షేమానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి ఉచితంగా డబ్బుఅందేలా చూశారు. వాలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రజలు బయటకు రాకుండా వారి ఇళ్లకే వెళ్లి డబ్బు ఇచ్చారు. దీనితో ప్రజలు జగన్‌కు అండగా ఉంటారని భావించారు. అభివృద్ధి ఎవరికి కావాలి, డబ్బు పడితే చాలు ప్రజలు ఓట్లు వేస్తారన్న నమ్మకం సరైనది కాదని విజ్ఞులైన ఓటర్లు స్పష్టం చేశారు, ఆ స్పష్టం చేయడం కూడా దిమ్మదిరిగే విధంగా చెప్పారు. జగన్ మాటల్లోనే చూస్తే సుమారు రెండున్నర లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కడం ద్వారా లబ్ధిదారుల ఖాతాల్లోకి నేరుగా డబ్బు అందేలా చేశారు. దీనితో డబ్బును చూసి ప్రజలు తమకు అండగా నిలుస్తారని విశ్వాసంతో ఉన్నారు, అయితే ప్రజల ఆలోచనాధోరణి మరో విధంగా ఉంది. తమకు సంవత్సరాలనికి పది నుంచి 15 వేల రూపాయలు ఇచ్చి అభివృద్ధిని మరిచిపోవడం వల్ల తమ కుటుంబాలు





ఉపాధి కోల్పోయారని ఆలోచించారు. ఇసుక అందుబాటులో లేకపోవడంతో నిర్మాణ రంగం కుప్పకూలింది. ఈ రంగంలో పనిచేసే లక్షలాది మంది మేస్త్రీలు, కూలీలు. కంట్రాక్టర్లు, ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. నాసిరకం మద్యంతో ఆరోగ్యాలు దెబ్బతిన్నాయి. ప్రతి గ్రామంలోను లివర్ దెబ్బతిని మంచాన పట్టిన మందుబాబుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఊహ తెలిసినప్పటి నుంచి తాగుతున్న తన పెనిమిటి ఈరోజు మంచానికి ఎందుకు పరిమితం అయ్యాడని అట్టడుగు వర్గాలమహిళలు ఆలోచించడం ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు చికిత్సకు వెళితే కనీస వైద్య సౌకర్యాలు లభించలేదు. ఆరోగ్యశ్రీ ఉంది కదా అని ప్రైవేటు ఆసుపత్రులకు వెళితే కొన్ని రోగాలకు మాత్రమే చికిత్స అందింది. తరువాత గత రెండేళ్లుగా ఆ స్థాయిచికిత్స కూడా అందలేదు. తమకు అందాల్సిన నిధులు ఆరోగ్యశ్రీ నుంచి రాలేదని, డబ్బు కట్టి వైద్యం చేసుకోవాలని ప్రైవేటు ఆసుపత్రులు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. పాఠశాలల్లో ఇంగ్లీషు బోధన ప్రవేశపెట్టడం కూడా ఇబ్బందికరంగా మారింది. గ్రామాల్లో ప్రాథమిక తరగతుల్లో తమకు తెలిసిన తెలుగు భాషలో చదివితే క్రమంగా వారు పై చదువులకు వెళ్లే అవకాశం ఉండేది. అయితే అర్థం కాని ఇంగ్లీషును ఒంటపట్టించుకోలేక చిన్నారులు ఇబ్బందులు పడ్డారు. చదువంటేనే భయంతో వణికిపోవడం జరిగింది. తన కన్నబిడ్డలు చదువుకు దూరం అవ్వడం తల్లులు తట్టుకోలేకపోయారు. రోడ్లు అధ్వాన్నంగా తయారయాయ్యియి. పక్క గ్రామాలకు వెళ్లాల్సి వస్తే గతుకుల రోడ్డుపై ప్రయాణానికి కుదుపులతో ఒళ్లు హూనం అయ్యేది. ఐదేళ్ల క్రితం చక్కగా ఉన్న రోడ్లు ఇప్పుడు ఇలా ఎందుకు మారాయని వారు తమలోతాము ప్రశ్నించుకున్నారు. మరోపక్క చిన్నా చితకా కాంట్రాక్ట్ పనులు చేసి తమ కుటుంబంతో పాటు మరో పదిమందికి ఉపాధి కల్పించుకునే కాంట్రాక్టర్లు ప్రభుత్వం వద్ద డబ్బు లేకపోవడంతో ఇళ్లకే పరిమితం అయ్యారు. అప్పోసొప్పో చేసి పనులు పూర్తి చేస్తే వాటి బిల్లులు మంజూరు అయ్యేవి కావు. తాత ముత్తాతల నుంచి ఉన్న ఇంట్లో చిన్నమరమ్మత్తు చేయాలన్నా ఇసుక అవసరం అయ్యేది. ఇసుక కోసం ప్రయత్నిస్తే రెట్టింపు డబ్బును గుంజుకునే వారు. గట్టిగా ప్రశ్నిస్తే ఈ సొమ్ము తమజేబుల్లోకి కాదని ఎమ్మెల్యేలకు పంచుతున్నామని, అనుమానం వస్తే అక్కడికి వెళ్లి అడగాలని ఇసుక మాఫియా ఘాటుగా సమాధానం ఇచ్చేది. ఇక ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. తమకు న్యాయంగా రావాల్సిన డిఏలు, ఇతర సౌకర్యాలు నిలిచిపోయాయి. దీనికోసం పోరాటాలు చేయాల్సి వచ్చింది. న్యాయం కోసం రొడ్డెక్కితే పోలీసులు కేసులుపెట్టి అరెస్ట్ చేసేవారు. గట్టిగా ప్రశ్నించిన నాయకులపై థర్డ్ డిగ్రీని ప్రయోగించిన సందర్భాలున్నాయి. విశాఖపట్నంలో డాక్టర్‌సుధాకర్ ఆసుపత్రులో సౌకర్యాలు లేవని, కనీసం దూది కూడా తమకు పూర్తి స్థాయిలో లభించడం లేదని మొరపెట్టుకున్నాడు. దీనితో కక్ష పెంచుకున్న ప్రభుత్వం అతనిని హింసించిపిచ్చోడని ముద్రవేసి చివరకుఅతను చనిపోయే పరిస్థితి తీసుకువచ్చింది. ఈ ఘటన వైద్యరంగంలో పనిచేస్తున్న వారిలో అంతర్మథనానికి దారితీసింది. రేపు తమ పరిస్థితి కూడా అంతేకదా అన్నఆందోళన వారినికంటిపై కునుకు లేకుండా చేసింది. ఈవిధంగా అనేక రంగాల్లో వైఫల్యాలు చాప కింద నీరులాపనిచేశాయి. ఎన్నికల పోలింగ్ సమయంలో ప్రజలు తాము ఎదుర్కొంటున్న ఇబ్బందు లకుపరిష్కారం లభించాలని ఓట్ల రూపంలో చూపించారు. విచిత్రం ఏమిటంటే ఇతర రాష్ట్రాల్లో, దేశాల్లో స్థిరపడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు పోలింగ్ సమయానికి తిరిగి వచ్చి ఓట్లలో పాల్గొన్నారు. విదేశాలనుంచి విమానాల్లో తరలివచ్చారు. తిరుగుబాటు ఏస్థాయిలో ఉంటుందో చవిచూపించారు. భవిష్యత్తులో రాజకీయపార్టీలు వ్యవహారశైలికి ఇవి ఒక గుణపాఠంగా ఈఎన్నికలు నిలచాయనడంలో సందేహంలేదు. ●

# ఆదుకోని అయోధ్య!

ఉత్తరప్రదేశ్

జడివాన వెలిసింది. విరిగిన చెట్లెన్నో, ఒరిగిన ఇళ్లెన్నో లెక్కలు వేసుకొనే తంతుసాగుతోంది. సుడిగాలి వచ్చి వెళ్లిన తర్వాత కనిపించే దృశ్యంకొంత ఆందోళనకరంగానే ఉంటుంది. బలహీనపడిన కట్టడాలు ఒరిగిపోవడమూ సహజమే, సత్తువలో పించిన చెట్టుకొమ్మలు విరిగిపోవడమూ సహజమే. 18వ లోక్‌సభకు జరిగిన ఎన్నికలు అటువంటివే. మహావృక్షంలా ఎదిగిపోయామని మురిసిపోయిన వారి కొమ్మలు చాలా విరిగిపోయాయి. భూస్థాపితం అయిపోతున్నామని వగచిన కొన్ని పార్టీల పునాదులు మళ్లీ గట్టిపడడంతో వాటికి మళ్లీ కొమ్మలు రావడం మొదలయింది. మొదటిది బిజెపి అయితే, రెండవది కాంగ్రెస్. దేశంలో అత్యధిక ఎంపి సీట్లు అంటే 80 ఉన్న రాష్ట్రంగా, దేశాన్ని ఎంతో ప్రభావితం చేసే రాష్ట్రంగా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఈ రెండుపార్టీల పరిస్థితిని చూస్తే ఎన్నికల సుడిగాలి ఈ రాష్ట్రంలో ఆరెండు పార్టీలపై చాలా ప్రభావాన్నే చూపిన విషయం అర్థమవుతుంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న ఈ రాష్ట్రం తరువాత బిజెపికి కంచుకోటగా మారింది. ఏజాతీయపార్టీ అయినా ఈ రాష్ట్రంలోనే తన జాతకాన్ని పరీక్షించుకుంటూ ఉంటుంది. కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్నప్పుడు పండిట్‌నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్‌గాంధీ, సోనియాగాంధీ చివరగా రాహుల్‌గాంధీ దాకా నెహ్రూ కుటుంబాన్ని ఈ రాష్ట్రం అక్కున చేర్చుకుంటూ వస్తోంది. అయితే బిజెపి ప్రభంజనం మొదలైన తర్వాత, సమాజ్‌వాది, బహుజనసమాజ్ వంటి పార్టీలు పెరగడం మొదలైన తర్వాత కాంగ్రెస్ వెనుకబడిపోయింది. అక్కడ మళ్లీ నిలదొక్కుకొనడానికి, గత ప్రాభవాన్ని నిలబెట్టుకొనడానికి కాంగ్రెస్‌ఎంతో ప్రయత్నించింది కానీఫలితం లేకపోయింది. ములాయం సింగ్ యాదవ్ ఉన్నప్పుడే సమాజ్‌వాది పార్టీకి ఊడలు దిగడం మొదలుపెట్టాయి. కాన్షీరాం ఉన్నప్పుడే బహుజన సమాజ్‌కు కొత్తకొమ్మలు అనేకం పెరిగాయి. ఈ రెండింటిని దాటి బిజెపి యుపిలో కూడా మహావృక్షంలా ఎదిగేసరికి కాంగ్రెస్ ముడుచుకొని కూర్చోవలసి వచ్చింది. అమేథి నుంచి వాయనాడ్‌కు రాహుల్ పరుగు తీసింది అందుకే. కాలచక్రం తిరుగుతూంటుంది. అంకెలు తారుమారవుతుంటాయన్నట్లుగా గత

**ఎ.వి.వి ప్రసాద్**

ఎన్నికల్లో బిజెపి అత్యధికసీట్లు సాధించి దేశంలో అగ్రశ్రేణి పార్టీగా అవతరించింది కానీ అదే పార్టీ ఈ ఎన్నికల్లో తోకముడిచింది. ఎన్డీయె సీట్లు గత ఎన్నికల్లో 62 కాగా, ఈ ఎన్నికల్లో 33కు పడిపోయాయంటే సమాజ్‌వాది, కాంగ్రెస్‌లు ఆ మేరకు ముందుకు వెళ్లాయనే విషయం స్పష్టమవుతుంది. ముఖ్యంగా అయోధ్యనే నమ్ముకొన్న బిజెపికి అదే అశనిపాతంలా తగిలిందేమో! అనికూడాఅనిపిస్తుంది. యుపిలోని అయోధ్య, వారణాసిపై ఎక్కువ దృష్టిని కేంద్రీకరించిన ప్రధాని మోడీ వారణాసిలో తాను స్వయంగా పోటీచేసి అయోధ్యలో రామమందిర పునర్నిర్మాణానికి తీవ్రమైన కృషి చేశారు. అయోధ్యలో బాల రాముని పునఃప్రతిష్టలో మోడీచొరవను, అకుంఠిత దీక్షను ఎవరూకాదనలేరు. హిందువుల తీరని కలగా



ప్రధాని మోడీ

మిగిలిన అయోధ్య ఆలయాన్ని నిర్మించి, ఆ ఆలయ ప్రారంభానికి అన్నీతానేఅయి నిలిచిన ప్రధానిగా మోడీ చారిత్రక ప్రాధాన్యాన్ని కూడా ఎవరూ తగ్గించలేరు. ఆయన చేపట్టిన ఈ కార్యక్రమం ఎన్నికలలో తమకు ఎక్కువ అనుకూలిస్తుందనే బిజెపి భావించింది. హిందువుల 'రామ' సెంటిమెంట్ రాజకీయంగా తమకు చాలాసీట్లు తెచ్చిపెడుతుందనే బిజెపిఅగ్రనాయకత్వం భావించింది. ఆ ధీమాతోనే ఈసారి 400 సీట్లు తప్పక సాధిస్తామనే ప్రకటనలు కూడా చేశారు. ప్రధాని మోడీకూడా పలుమార్లు అదేవిశ్వాసం వ్యక్తంచేశారు. కానీ ఎన్నికల్లో ఆ ఓట్లు, ఆ సీట్లు రాకపోవడం బిజెపినేకాదు, రాజకీయ పరిశీలకులందరిని ఎంతో ఆశ్చర్యానికి గురిచేసింది. అయోధ్య ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో కూడా బిజెపి ఓడిపోయింది. అక్కడ సమాజ్‌వాది అభ్యర్థి విజయం సాధించారు. అయోధ్య ప్రభావం దేశమంతా కనిపించకపోతే ఆశ్చర్యపోనక్కరలేదు. కానీ అయోధ్యలో కూడా ఎందుకు కనిపించలేదన్నదే బిజెపికి అంతుపట్టని విషయంగా మారింది. ఆ పార్టీ అయోధ్యపైన, రాముడిపైన చాలా ఆశలే పెట్టుకొంది. ఈసారి 400మార్కుచేరితేఅటువంటి మరికొన్ని ప్రయోగాలు కూడా చేయాలని భావించింది. మధురవైపు కన్నెత్తి చూసింది. ప్రణాళికలు రూపొందించుకుంటోంది. కానీ ఎన్నికల ఫలితాలు అశనిపాతంలా తగిలేసరికి కొంత డీలాపడిపోయింది. గత ఎన్నికలలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయగలిగిన బిజెపి ఈసారి దేశవ్యాప్తంగా సీట్లు తగ్గిపోయి కనీసంమెజారిటీ మార్కునికూడా చేరలేకపోయింది. కనీస మెజారిటీకి 272 స్థానాలు రావలసిఉండగా 240దగ్గరే బిజెపి ఆగిపోయింది. అయోధ్యలోగాని, ఆ ప్రాంతం ఉన్న ఫైజాబాద్ నియోజకవర్గంలో గాని, ఆ రాష్ట్రమైన యుపిలోగాని బిజెపి ఎటువంటి ప్రభావం చూపలేకపోవడంతో రాముడు తమనుకరుణించలేదా? అనే ఆలోచనలో బిజెపి నేతలు పడినట్లు కనిపిస్తోంది. యుపి ముఖ్యమంత్రిగా యోగిఆదిత్యనాథ్ ఇప్పటిదాకా మంచి మార్కులే సాధించారు. పారిశ్రామికంగా కూడా రాష్ట్రం గతంలో కంటె మెరుగైన ఫలితాలనే సాధిస్తోంది. అయినా బిజెపిచాలా వెనుకబడిపోయింది. ప్రధాని స్వయంగా పోటీ చేసిన వారణాసిలో మళ్లీ విజయం సాధించడంలో ఆశ్చర్యం లేకపోయినా, ఆయన పోటీ చేసిన రాష్ట్రంలో బిజెపి వెనుకబడి పోవడమే అందరిలో ఆశ్యర్యాన్ని కలిగిస్తోంది. ప్రధానిమోడీ మెజారిటీ కూడా 4.79లక్షల నుంచి 1.52లక్షలకు పడిపోయిందంటే అదిమరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. కాశీవిశ్వనాథుని మీద, అయోధ్య రాముని మీద మోడీకి అపారమైన భక్తిప్రపత్తులున్నాయి. ఆ అభిమానంతోనే వారణాసి, అయోధ్యల అభివృద్ధికి ఆయనప్రత్యేకమైన చాలాచర్యలు తీసుకొనిఎంతో అభివృద్ధిచేశారు. అయితే ఎన్నికల్లో దానికి అనుగుణమైన ఫలితాలు లభించకపోవడం బిజెపిలోనే అంతర్మథనానికి దారితీసింది. గత ఎన్నికల్లో ఒక్క సీటుకుపడిపోయిన కాంగ్రెస్ ఈసారి ఆరు సీట్లు సాధించి మళ్లీతలెత్తుకోగలిగింది. అదే సమయంలో బిజెపిసగం సీట్లను కోల్పోయి తలదించుకొంది. ●

# అధ్యక్షపీఠంపై తొలిమహిళ!

మెక్సికో

ఉత్తర అమెరికా దేశం డ్రగ్స్, స్మగ్లింగ్‌కు భారీ అడ్డాగా నిలిచిన మెక్సికో దేశానికి తొలిసారి ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ఈ పదవికోసం ఇద్దరూ మహిళలే పోటీపడినా ఒక పర్యావరణ శాస్త్రవేత్తను ఈ పదవి వరించింది. క్లాడియా షీన్‌బామ్ మెక్సికో రాజకీయ చరిత్రలో తొలిమహిళా అధ్యక్షురాలిగా ఎన్నికై ఈ ఘటన సాధించారు. గత వారంలో జరిగిన ఎన్నికల్లో 60శాతానికిపైగా ఓట్లను సాధించి ఆమె ప్రజల మనసుల్లో ముద్ర వేసుకున్నారని రాజకీయ విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు. ఆమెకు ప్రత్యర్థిగా ప్రముఖ వ్యాపారవేత్త జోచిల్ గాల్వెజ్ చివరికంటూ ఆమెకు పోటీగానే నిలిచినా 30శాతం పాయింట్ల ఆధిక్యతతో షీన్‌బామ్‌ను విజయం వరించింది. ఆమె అద్వితీయ విజయానికి ప్రస్తుత అధ్యక్షుడు ఆండ్రెస్ మాన్యుయెల్ లోపెజ్ ఒబ్రెడార్‌కూడా కీలకం అయ్యారు. ఒబ్రెడార్ తనకు రాజకీయ గురువు అని చెపుతున్న ఆమె అతని శిష్యరికంలోనే మెక్సికో సిటీ మేయర్‌గా కూడాపని చేసారు. వచ్చే అక్టోబరు ఒకటవ తేదీ ఆమె అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుత అధ్యక్షుడు చేపట్టిన అభివృద్ధిబాటలోనే తానుసైతం వెళతానని ఎన్నికల విజయోత్సవ ప్రసంగంలో చెప్పిన షీన్‌బామ్ ప్రజలను నిరాశపరిచే చర్యలు నిర్ణయాలు తీసుకోబోనని ఖరాఖండిగా చెప్పింది. వాతావరణ మార్పులపై చేసిన అధ్యయనం, విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో రాణించడం వంటివి షీన్‌బామ్‌కు కలిసొచ్చాయి. వీటి ఆధారంగానే ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్ ఆమెను మెక్సికో సిటీ మేయర్‌గా ఉన్న సమయంలోనే పర్యావరణ కార్యదర్శిగా కూడా నియమించారు. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినప్పటి నుంచి ఆమె పలు రికార్డులు సొంతం చేసుకున్నారు2018లో ఆమె మెక్సికో సిటీకి మొదటి మహిళా మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అధ్యక్షపదవికి పోటీ చేసేంతవరకూ కూడా ఆమె మేయర్‌గానే కొనసాగారు. మెక్సికోలో అసలు మహిళలకు ఓటు హక్కు ఉండేదికాదు. 1953 మెక్సికోలో జరిగిన జాతీయ ఎన్నికలనుంచే మహిళలకు ఓటుహక్కు వచ్చింది. ఈ హక్కులు వచ్చాక తమ భర్తలు చెప్పినవాళ్లకే ఓటువేసేవారు. ఇప్పుడు ఆపరిస్థితులు మారి క్రమేపీ చైతన్యవంతులు కావడంతో

**గన్ని మోహన్**


ఓటుహక్కు వినియోగంలో మహిళలు స్వేచ్ఛను చూపిస్తున్నారు. 2018 నుంచి అధికారంలో ఉన్న ప్రస్తుత అధ్యక్షుడు ఒబ్రెడార్‌కు రెండోసారి పోటీచేసే అవ కాశం లేదు. మెక్సికో రాజ్యాంగ సూత్రాలప్రకా రం ఆరేళ్ల పదవీకాలం ముగిసాక మళ్లీ అదే అభ్యర్థి పోటీచేసేందుకు అనుమతించదు. అయితే మెక్సికోలో 60 శాతాని కిపైగా ప్రజలమద్దతు పొందిన ఒబ్రెడార్ మద్దతు సంపూర్ణంగా లభించడం వల్లనే షీన్‌బామ్ అప్రతిహతంగా విజయం బాటలో నడిచేందుకు సులువైంది. పేదరికం నిర్మూలన జరగాలని, ఇందుకోసం ప్రత్యేకించి ప్రవేశపెట్టిన 'మోరెనా' పథకానికే తాము మద్దతిస్తామని, కొత్త అధ్యక్షురాలు ఈ పథకం విధిగా కొనసాగించాలని ప్రజలు అభిలషిస్తున్నారు.



క్లాడియా షీన్‌బామ్

ఒబ్రెడార్‌కు ప్రజల్లో మరింత పరపతి పెరగడానికి కూడా ఈ మోరెనా ఎంతో ఉపయోగపడింది. ఇదేపథకం కూడా కొత్త అధ్యక్షురాలి అజెండాలో ఉండటంతో ఆమె విజయం సులువైంది. షీన్‌బామ్ కూడా తన ఎన్నికల ప్రచారంలో ఈ పథకాన్నే ప్రధాన అస్త్రంగా మలుచుకుని ప్రచారంచేసారు. అందు వల్లనే మెజార్టీ భారీగా సమకూరిందని ఆమె ప్రత్యర్థులు చెపుతుంటారు. మహిళా అధ్యక్షురాలు కావడంతో ఇప్పుడు దేశంలో పెచ్చుమీరిపోయిన డ్రగ్స్‌మాఫియాను కట్టడి చేయడంలో షీన్‌బామ్ ఎలా వ్యవహరిస్తారన్నది అందరికీ ఉత్కంఠగా మారింది. డ్రగ్స్ సిండికేట్లు, మాఫియాలు తరచూ ఒకరిపైఒకరు కాల్పులు జరుపుకోవడం మెక్సికోసిటీలో రివాజుగా వస్తోంది. ఉక్కుపాదం మోపేందుకు ప్రభుత్వ యంత్రాంగం కార్యాచరణ అమలు చేసినా ప్రభుత్వంపైనే తిరగబడేంత స్థాయిలో ఇక్కడ డ్రగ్స్ సిండికేట్లు పనిచేస్తున్నాయి. అందువల్లనే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ తనహయాంలో మెక్సికో సరిహద్దుకు కంచె నిర్మాణం చేయాలని నిర్ణయించారు. ఉత్తరంవైపున సుదీర్ఘ సరిహద్దుఉన్న ఈప్రాంతం నుంచే స్మగ్లింగ్ జోరుగా సాగుతోందని అప్పట్లో ట్రంప్ విశ్వసించారు. అందువల్లనే మెక్సికోకు సరిహద్దుగోడనే నిర్మించాలని అందుకు ప్రత్యేక నిధులు కూడా కేటాయించారు. కేవలం 13కోట్లకు మించిలేని ఈ దేశంలో ప్రపంచాన్ని శాసించేస్థాయిలో డ్రగ్స్ స్మగ్లర్లు ఇక్కడ పాతుకుపోయారు. వీరిని కట్టడిచేయడం ఏప్రభుత్వానికైనా సవాల్‌గానే మారింది. కొత్త అధ్యక్షురాలికి కూడా ఈ డ్రగ్స్‌మాఫియా కట్టడి అనేది సవాల్ వంటిదేనని నిస్సందేహంగా చెప్పాలి. జిడిపిపరంగాను, తలసరి ఆదాయంపరంగా కూడా అభివృద్ధిచెందినదేశాలతో పోటీగా ఉంది. జిడిపి 3.434 లక్షలకోట్ల డాలర్లుగా ఉంటే తలసరి ఆదాయం 25,963 డాలర్లుగా ఉంది. చరిత్రకలిగిన మెక్సికో దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలి పాలన తీరుతెన్నులపైనే అన్ని దేశాలు ఆసక్తితో ఉన్నాయి. కొత్త అధ్యక్షురాలి మూలాలు బల్గేరియా అని చెపుతారు. షీన్‌బామ్ యూదు తల్లితండ్రులు బల్గేరియాలో నాజీల నుంచి తప్పించుకుని పారిపోయి మెక్సికోకు వలసవచ్చారు. వారిద్దరూకూడా శాస్త్రవేత్తలే. ఇంధన ఇంజనీరింగ్‌లో డాక్టరేట్ పొందేముందు షీన్‌బామ్ భౌతిక శాస్త్రం కూడా చదివారు. పర్యావరణ మార్పులపై ఆమె చేసిన అధ్యయనాలే ఆమెకు రాజకీయాలకంటే ఎక్కువ పేరుతెచ్చిపెట్టాయి. మెక్సికోలో మహిళలకు ఓటు హక్కు లభించినప్పటి నుంచి చైతన్యం ప్రారంభమైంది. ఎన్నికల్లో తమకు నచ్చినవారిని ఎన్నుకునే స్వేచ్ఛ కూడా లభించడంతో తొలిసారి అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన మహిళకే ఆదేశ ప్రజలు పట్టం కట్టారు. ఇప్పుడు పొరుగుదేశాలు కూడా ఆమె అనుసరించే విదేశాంగ విధానంపై ఆసక్తిచూపిస్తున్నాయి. మొత్తంగా డ్రగ్స్‌మాఫియాకు అడ్డాగా ఉన్న మెక్సికో దేశంలో ఒక మహిళ తొలి అధ్యక్షురాలుగా ఎన్నిక కకావడం ప్రపంచదేశాల దృష్టిని ఆకర్షించింది. ●

# 3.0 పాలన రాజ్యాంగ స్ఫూర్తితో సాగాలి



తండ సదానందం

ప్రపంచ దేశాలలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని కలిగిఉండి, ఆ రాజ్యాంగం వెలుగులో భిన్నత్వంలో ఏకత్వ సూత్రాన్ని అనుసరిస్తూ అభివృద్ధి చెందుతున్న దేశం. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామిక విలువలు, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజలు సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ కీలకమైనది. ఓటర్ మహాశయుడే ప్రజాస్వామ్యానికి పునాది. ప్రజల కోసం, ప్రజల చేత, ప్రజల కొరకు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు పరిపాలించే విధానం ప్రజాస్వామ్యమని అబ్రహం లింకన్ అన్నట్లు ప్రజాస్వామ్యంలో ప్రజల కేంద్రీకృతంగా పాలన ఉండాలి. కానీ గత పాలక ప్రభుత్వాలన్నీ కూడా ఈ మౌలిక విషయాన్ని విస్మరించాయి. రాజకీయ అవసరాలకోసం, అధికారం కాపాడుకోవడం కోసం ఆయా రాజకీయ పార్టీలు, నాయకులు తమ ఇష్టానుసారం, తమకు తమ అనుయాయులకు లాభం చేకూర్చే విధంగ పాలక విధానాలు తీసుకురావడం, పేదప్రజల సంక్షేమం కోసం ఏవో కొన్ని తక్షణ ప్రయోజనాలు కలిగించేకొన్ని తాయిలాలు ఎరవేయడం, ఓటు బ్యాంకు పెంపొందించుకోవడం సర్వసాధారణమైంది. ప్రభుత్వాల పరిపాలన ప్రజావ్యతిరేకంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజలకు తమ వజ్రాయుధమైన ఓటు హక్కు ద్వారా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలను మార్చగలిగే శక్తి ఉంటుంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి గత పది సంవత్సరాల క్రితం వరకు కాంగ్రెస్ పాలించిందని, ఆ పాలనలో అభివృద్ధి అంతగా జరగలేదని, 2014లో సుస్థిర ప్రభుత్వంతో సుస్థిర పరిపాలన, సుపరిపాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన నేటి పాలక పార్టీ పనితీరు కూడా అంతంత మాత్రమే. సామాన్య ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసంచేసింది శూన్యం. ఎన్నికల ప్రచార పర్వంలో దేశంలో నల్లధనం పేరుకుపోయిందని, దానిని వెలికితీసి ప్రజల ఖాతాలో డబ్బులు వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన చేస్తామని, అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి రామరాజ్యం తెస్తామంటూ గొప్పలు చెప్పిన పాలక పెద్దలు వాటిని మరిచి భావోద్వేగాలతో కాలయాపన చేసి సర్జికల్ స్ట్రైక్‌తో 2019లో మరోసారి పాలక పగ్గాలు చేపట్టినారు. ఈ ఎన్నికల ప్రచార పర్వంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపుస్తామని, పెద్ద నోట్ల రద్దుతో నల్లధనం వెలికి తీస్తామని, ఆకస్మికంగా పెద్దనోట్ల రద్దు చేయడంతో ఆ ప్రక్రియ ప్రజల ప్రాణాలను హరించి వేసింది. కరోనా కల్లోల సమయంలో వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు అప్పనంగా అప్పగించేందుకు మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్యావైద్యరంగాలను ప్రైవేటీకరణ కార్పొరేటీకరణ గావించేందుకు నూతన విద్యావిధానం, నూతన వైద్య విధానాలను అమలు చేయడం జరిగింది. కరోనా సమయంలో ప్రజారోగ్యాన్ని కాపాడకుండా తగినంత వైద్యసదుపాయం అందించకుండా ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే చోద్యం చూడడంజరిగింది. వలస కార్మికులకు ఉపాధి కల్పించకపోవడం వలన తిండి లేకపస్తులతో, రవాణా సౌకర్యాలు స్తంభించిపోవడంతో కాలినడకన సొంత గ్రామాలకు చేరే క్రమంలో, రక్తసిక్తమైన పాదాలతో రహదారులు ఏరులై పారుతుంటే పట్టించుకోకపోవడం, బేటిపడావో, బేటి బచావో అంటూ అందమైన నినాదాలు చేస్తూ మరోవైపు తమ ప్రజాప్రతినిధులే బాలికల, మహిళల మాన ప్రాణాలను దోచుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, గత ప్రభుత్వాలు ప్రజల మేలు కోసం అభివృద్ధి కోసం నెలకొల్పిన ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యంచేయడం, అధిక ఆదాయాలు కలిగి, తమ లాభాల నుండి కేంద్ర ప్రభుత్వానికి సైతం ఆదాయ వనరులను అందిస్తున్న సంస్థలన్నింటినీ దివాలా తీయించి తమ అనుకూలురకు అప్పనంగా కట్టబెట్టడం విదితమే. ప్రపంచ ఆహార సూచికలో భారత్ వెనుకబడిపోయిన పేదల ఆకలి తీర్చేందుకు, బాలకార్మికుల, నిరుద్యోగ నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టినచర్యలు శూన్యం.





గ్రామీణప్రాంతాలలో ఎంతోకొంత ఉపాధి కలిగించేమహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేయడం, పెట్రోల్, డిజీల్ గ్యాస్ ధరలు, పెంచడం, నిత్యావసరాల సరుకులధరలను నియంత్రణలో ఉంచకుండా సామాన్యుల జేబులకు చిల్లులుపడే విధంగా కనీస అవసరాలపై కూడా జిఎస్టీమోడీ, లక్షలాది కోట్లరూపాయలు జిఎస్టీపేరిట ప్రభుత్వ ఆదాయం వచ్చినను ప్రజలకోసం ఖర్చు చేయకుండా కార్పొరేట్ వర్గాలకు పెట్టుబడి రూపేణా అందించడం ప్రజాస్వామ్య విరుద్ధం. పేద ప్రజలపై పన్నులు వేస్తూ వేలకోట్ల కొలది రూపాయలు ఎగ్గొట్టిన కార్పొరేట్ వర్గాలకు పన్నులు తగ్గించడం వివక్షాపూరిత వైఖరికి నిదర్శనం. నూతన చట్టాలపేరుతో ఉన్న చట్టాలనుమార్చి తమకు అనుకూలంగా ఉండే విధంగా రూపకల్పన చేసి పార్లమెంటులో చర్చించకుండా తమకున్న మందబలంతో అసమంజసంగా ఎన్నో చట్టాలను అమలు చేయడం జరిగింది. దేశ రక్షణ కోసం నిరంతరం శ్రమించే సైనికుల నియామకంలో కూడా శాశ్వత ప్రాతిపదికన నియమించే బదులు తాత్కాలిక ప్రాతిపదికన నియమించే విధంగా అగ్నివీర్ పథకాన్ని ప్రవేశపెట్టడం సామాన్యులు ప్రయాణించే ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దు చేస్తూ, ధనికులు ప్రయాణించే వందేభారత్ వంటి రైళ్లను ప్రవేశపెట్టడం అసమానత్వ ప్రాతిపదికకు పునాది. ఇది రాజ్యాంగ విరుద్ధంకూడా. రాజ్యాంగబద్ధంగా ఏర్పడినటువంటి సంస్థలో కూడా ప్రభుత్వప్రమేయంతో రాజ్యాంగ విరుద్ధ కార్యక్రమాలు చేపట్టడం ఈ దశాబ్దకాలంలో సర్వసాధారణం. ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వాలను, ప్రజాప్రతినిధులను ప్రలోభపెట్టి కూల్చివేయడం, మతోన్మాదంతో మణిపూర్ మారణహోమం, హర్యానా, ఢిల్లీ, ఉత్తర ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో అల్లర్లు, బుల్డోజర్ సంస్కృతితో ప్రజలను ఇక్కట్లపాలు చేయడంతో ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాగ్రహానికి గురికావాల్సి వచ్చింది. అబ్ కీ బార్ 400 పార్ నినాదంతో లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగిన పాలక పార్టీ ప్రభుత్వ ఏర్పాటు అవసరమయ్యే 272 సీట్లను కూడా సాధించకుండా 241తోనే సరిపెట్టుకున్నది. ఇది ఘోరపరాజయమే. రెండు ప్రాంతీయ పార్టీల మిత్రుల సహాయంతో మేజిక్ ఫిగర్ దాటారు. ఈ అవకాశాన్ని గుణపాఠంగా తీసుకొని గతపరిపాలన విధానాన్ని సమీక్షించుకొని ఈ 3.0 పరిపాలనలో కార్పొరేట్ ఊడిగం చేయకుండా సామాన్యుల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రజాస్వామిక పాలన చేయాలి. మతాలన్నీ మాసిపోవును జ్ఞానం ఒక్కటే నిలిచి వెలుగును అని మహాకవి గురజాడ అన్నట్లు మతాన్ని విడనాడి మానవీయ విలువలతో సమానత్వ ప్రాతిపదికగా నిష్పక్షపాతంగా పరిపాలన చేయాలి. ఆయా రాష్ట్రాలకు సంబంధించి ఆర్థిక వనరులను, జిఎస్టీ వాటాలను వెంటవెంటనే చెల్లించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించి సమాఖ్యవిధానాన్ని పాటించాలి. వ్యవసాయ రంగంలో సంక్షోభంలో కూరుకొనిపోయి ఆత్మహత్యలతో సతమతమవుతుండగా సామాన్య ప్రజానీకం తీవ్ర ప్రభావం చూపే ఆహార ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటుతుండటం ఆందోళనకరం. గత ఐదు సంవత్సరాల పరిపాలన 2.0లో వాగ్దానం చేసినట్లుగా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే విధానాలు చేపట్టాలి. నిరుద్యోగ నిర్మూలన గావించేందుకు 2014పాలన1.0లో చెప్పినట్లు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పనచేయాలి. అదేవిధంగా 50 రోజులు అవకాశం ఇస్తే పెట్రోల్‌ధరలు లీటరుకు రూ.50కే అందిస్తానని చెప్పినట్లు ఇకనైనా ప్రస్తుత ధర 110 రూపాయల నుండి తగ్గించే విధానాలు, గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాల్సిన అవసరం ఉంది. సామాన్యుడు సంపాదించే అధిక భాగంలో ఆరోగ్య ఖర్చులకే సరిపోతుంది. కార్పొరేట్ వైద్యం ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నది. కల్తీ ఆహారంతోనే 56శాతం వ్యాధులు సంక్రమిస్తున్నాయని జాతీయ పోషకార సంస్థ అంచనా. కాబట్టి ప్రజలకు సమతుల ఆహా రంఅందచేసే బాధ్యత ప్రభుత్వాలదే. ఆహార ద్రవ్యోల్బణాన్ని తగ్గించి నాణ్యమైన ఆహార పదార్థాలు అందించేందుకు పాలకులు తక్షణ కర్తవ్యంగా భావించాలి. దేశ ప్రగతికి, అభివృద్ధికి అత్యంత కీలకమైన విద్యారంగాన్ని ప్రాధాన్యతరంగంగా గుర్తించి కొఠారి కమిషన్ సూచించినట్లు దేశ జీడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించి, అంతరాలు లేని విద్యను అందించేందుకు కామన్ స్కూల్ విధానం ప్రవేశపెట్టాలి. ప్రజల ఆకాంక్షల ఆశయాల మేరకు పాలన ఉండాలి. ●

# ఇండియా కూటమికి అధికార పగ్గాలు త్వరలోనే..

కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజే కొనసాగే ఛాన్స్ ఉంది

ప్రమాణస్వీకారానికి హాజరుకావడంలేదు

టిఎంసి అధినేత్రి బెంగాల్ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, జూన్ 8:** దేశరాజకీయాల్లో అనూహ్య మార్పులు వస్తాయని, త్వరలోనే ఇండియా కూ టమి దేశ పాలనపగ్గాలు చేపడుతుందని టిఎంసి అధినేత్రిబెంగాల్ సీఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలుచేసారు. అలాగే ఆదివారం జరిగే ప్రధానిమోడీప్రమాణ స్వీకార కార్యక్రమానికి తాను కానీ తనపార్టీ ఎంపిలు కానీ వెళ్లడంలేదని ప్రకటించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేసారు. కొన్ని సార్లు కొన్ని ప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగు తాయని ఆమె ఎద్దేవా చేసారు. టిఎంసి పార్ల మెంటరీ పార్టీ సమావేశం తర్వాత ఆమె మాట్లా డుతూ ఎన్డీయే ప్రభుత్వం అక్రమంగాను, అప్ర జాస్వామికంగా ఏర్పాటు అవుతోందని, అందుకే తాము హాజరుకావడంలేదని ప్రకటించారు. ఈసారి ప్రధాని మోడీ, బిజెపిలు మిత్రులపైనే ఎక్కువ ఆధారపడ్డారని, చంద్రబాబునాయుడు టిడిపి, నితీష్‌కుమార్ జెడియులపైనే ఆధారపడ్డా రని, 240 సీట్లను దాటి రాకపోవడంతో మెజార్టీ మార్కుకు 32 స్థానాలు తగ్గాయని అందుకే మిత్రులను ఆహ్వానించిందన్నారు. ఎవరైతే 400 స్థానాలు మావేనని ప్రకటించారో వారికి ఈసారి స్వల్ప మెజార్టీమాత్రమే సొంతపార్టీకి దక్కింద న్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని భావించవద్దని, మేం పరిస్థితులు మార్పులు గమనిస్తున్నామని, వేచిచూస్తున్నట్లు తెలిపారు. చివరకు ఇండియా కొత్త ప్రభుత్వం ఏర్పాటవుతుందని అయితేకొన్ని రోజులు ఆగాల్సి ఉంటుందన్నారు.

కొన్నిసార్లుప్రభుత్వాలు ఒక్కరోజు మాత్రమే కొనసాగుతాయని ఏదయినా జరగవచ్చని ఈప్రభుత్వం 15రోజులకంటే ఎక్కు వ ఉండదని ఎవరికి తెలుసు అని ఆమె ప్రశ్నిం చారు. ఇండియా కూటమి 232స్థానాలు గెలిచిం దని, కాంగ్రెస్ పార్టీకి పునరుత్తేజం వచ్చిందని, సమాజ్‌వాదిపార్టీ,టిఎంసిలతోపాటు డిఎంకె సై తం పార్టీకి జవసత్వాలిచ్చిందన్నారు. సరైన సమ యంలో ఇండియా కూటమి సరైన కార్యాచరణ అమలుచేస్తుందని బిజెపి పాలన పగ్గాలు చేపట్ట కూడదని దేశప్రజల్లో బలంగా నాటుకుపోయిం దని అందుకే కూటమిని గెలిపించారని ఆమె అన్నారు. కొన్నిచట్టాలను బలవంతంగా అమలు చేసారని, వాటిలో పౌరసత్వ సవరణ చట్టం కూడా ఒకటని పేర్కొన్న మమతా బెనర్జీ ఈ చట్టాన్ని వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేసారు. అప్రజాస్వామికంగా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందున వారికి శుభాకాంక్షలు చెప్పలేమని, అలాగే ఆపార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రమాణస్వీకరాలకు కూడా తానుకానీ తమ పార్టీకాని హాజరుకాబోదని స్పష్టంచేసారు. వాళ్లు మళ్లీ పార్టీలను చీల్చి విచ్ఛిన్నంచేసేప్రక్రియ చేపడ తారని అందుకే ఇలాంటి విచ్ఛిన్నకారుల ప్రమాణ స్వీకారాలకు వెళ్లడంలేదన్నారు. అయినా కూడా తమకు ఎలాంటి ఆహ్వానాలు ఇప్పటి వరకూ రాలేదన్నారు.

బెంగాల్‌పరంగా ఏడువిడతల్లోను సుదీర్ఘకాలం ఎన్నికలు జరిగాయని, రెండునెలల వ్యవధితో ఎప్పుడూ ఎన్నికలు జరగకూడదని టిఎంసి సమావేశంలో అభిప్రాయపడ్డారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలోఉంచుకుని ఈపద్దతి మార్చాలని ఆమె సూచించారు. తృణమూల్ కాం గ్రెస్‌పార్టీ 42లోక్‌సభ స్థానాల్లో 29 స్థానాలను గెలిచింది. బిజెపిమాత్రం 18నుంచి 12 స్థానాలకే పరిమితమైంది.సమావేశంలో టిఎంసి పార్లమెం టరీ పార్టీ ఛైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యారు. సుదీప్ బందోపాధ్యాయ్ పార్టీకి లోక్‌సభ నేతగా ఉం టారు. కాకోలిఘోష్ దస్తీదార్ డిప్యూటి లీడర్‌గా ఉంటారనిప్రకటించారు. రాజ్యసభలో పార్టీనేతగా డెరెక్ ఒబ్రెయిన్‌ను ఎన్నుకున్నారు. మొదటిసారి ఎంపి అయిన సాగరికా ఘోష్ డిప్యూటి నేతగా వ్యవహరిస్తారు.

## నరేంద్రమోడీ ప్రమాణస్వీకారానికి ముయిజ్జు

### మాల్దీవుల అధ్యక్షుడిగా తొలిసారి భారత్ రాక



**మాలె, జూన్ 8:** భారత ప్రధానిగా నరేంద్రమోడీ ప్రమాణస్వీకారోత్సవానికి మాల్దీవులు అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు హాజరుకానున్నారు. ఈ మేరకు భారత్ ఆహ్వానాన్ని ఆయన అంగీకరిం చినట్లు మాల్దీవులు అధ్యక్ష భవనం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ కార్యక్రమానికి హాజరుకావడం గౌరవంగా భావిస్తున్నానని ముయిజ్జు పేర్కొన్నారు. గత యేడాది నవం బరులో మాల్దీవులు అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన భారత్ పర్యటనకు రానుండటం ఇదే మొదటిసారి. చైనా అను కూ లుడిగా పేరున్న ముయిజ్జు..అధ్యక్షుడిగా ఎన్నికైనప్పటి నుంచి భారత్‌తో అంటీ ముట్ట నట్లుగా వ్యవహరిస్తోన్న విషయం తెలిసిందే. ఇదివరకటి అధ్యక్షుల్లా కాకుండా.. తన మొదటి పర్యటన తుర్కియే, ఆ తర్వాత చైనాలో జరి పారు. భారత్ బలగాలు మాల్దీ వులను విడిచి వెళ్లిపోవాలని షరతు విధించారు. దేశంలో చేపడుతున్న పరిశ్రమలు, నిర్మాణ ప్రాజెక్టుల కోసం చైనా వైపు మొగ్గు చూపుతున్నారు. అయితే.. భారత్‌తో సన్నిహిత సంబంధాలను మరింత పటిష్టం చేసుకునే దిశగా ప్రధాని మోడీతో కలిసి పని చేసేందుకు ఎదురు చూస్తు న్నానని, ఇరు దేశాల మధ్య సంబంధాలు సానుకూల దిశలో సాగుతున్నాయనే సందేశం తన పర్యటన ద్వారా నిరూపితమవుతుందని ఆయన తాజాగా పేర్కొన్నారు.

మూడోసారి భారత ప్రధానిగా మోడీ ఆదివారం సాయంత్రం ఢిల్లీలోని రాష్ట్రపతిభవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 'సార్క్' దేశాల ప్రతిని ధులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. తమకు ఆహ్వానం అందినట్లు బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే, నేపాల్ ప్రధాని పుష్పకమల్ దహాల్, భూటాన్ ప్రధాని షెరింగ్ టోబ్గే, మారిషస్ ప్రధాని ప్రవింద్ జుగ్నాథ్ తదితర విదేశీ నేతలు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో అధికా రులు దేశ రాజధానిలో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

# జెడియు చీఫ్‌కు ఇండియా కూటమి ప్రధాని ఆఫర్!

## ఎన్నికల ఫలితాలరోజు నుంచే ఈ ప్రచారం: జెడియు నేత కెసి త్యాగి




**న్యూఢిల్లీ, జూన్ 8:** జెడియు అధినేత బీహార్‌సీఎంకు ఇండియా కూటమి ప్రధాని పదవిని ఆఫర్ చేసినట్లు వచ్చిన వార్తలను కూటమి కూడా ధృవీ కరించింది. అయితే ప్రధాని నరేంద్రమోడీతోనే తాను కొనసాగుతానని నితీష్ ప్రకటించడంతో ఈ పుకార్లకు తెరపడిందని జెడియు నేత కెసి త్యాగి పేర్కొన్నారు. ఇండియా కూటయి నితీశ్‌కు మార్‌ను మళ్లీ తమవైపునకు తిప్పుకునేందుకు గాను ప్రధర్శాని పదవిని ఆఫర్ చేసిందని ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత కూటమి నేతలు ఈప్రచారం తెరపైకి తెచ్చారని కెసి త్యాగి వెల్లడించారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుకా కుండా ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటుకు సానుకూలంగా స్పందించేందుకు వీలుగా నితీశ్‌కు ఈఆఫర్ ఇచ్చిందని తాను భావిస్తున్నట్లు ఆయన అన్నారు. అయితే జెడియు అన్ని ఆఫర్లను తిరస్కరించిందని, ఎన్డీయేతోనే వచ్చే ఐదేళ్లపాటు కలిసి పనిచేయాలనినిర్ణయించిందన్నారు. ప్రధాని నరేంద్రమోడీకి మద్దతిస్తూ నితీశ్‌కుమార్‌చేసిన ప్రసంగం ఈ పుకార్లన్నింటికీ తెరదించిందన్నారు. జెడియు ఎన్డీయేలో చేరిన తర్వాత ఇలాంటి వాటికిప్రాధాన్యత ఉంటుందని తాను భావిం చడంలేదన్నారు. మానేత పట్ల కాంగ్రెస్ ఇతర పార్టీలనేతలు వ్యవహరించిన తీరు ఎంతో బాధాకరమని అందువల్లనే ఎన్డీయేవైపునకు వచ్చారన్నారు. నితీశ్‌కుమార్ కూటమికి కన్వీనర్ పదవిని చేపట్టే అర్హత లేదా అని ఆయన ప్రశ్నించారు. అప్పుడు తగదన్నవారు ఇపుడు ప్రధాని పదవికి ఆఫర్ ఇచ్చారని, జెడియు అప్పటికే అన్ని ఆఫర్లను తిరస్కరించిందన్నారు. మా ప్రధాన డిమాండ్ బీహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలన్నదేనని ఆయన అన్నారు. అన్ని వన రులు బొగ్గుగనులతో సహా జార్ఖండ్‌కు వెళ్లి పోయాయన్నారు. బీహార్ నిరుద్యోగంతో సతమతం అవుతోందని, పేదరికం, వలసలతో అల్లాడుతోందని, ప్రత్యేక హోదా లేనిదే బీహార్ అభివృద్ధి కష్టం అవుతుందన్నారు. కాగా ఇపుడు కేంద్ర కేబినెట్‌లో నితీశ్‌కుమార్ జెడియుకి రెండు కీలక పదవులు దక్కుతున్నాయని సమాచారం. ఆదివారంప్రమాణ స్వీకారంరోజునే వీరుకూడా ప్రమాణంచేస్తారని పార్టీనేతలు చెపుతున్నారు. సీనియర్ నాయకులు లలన్‌సింగ్, రామ్‌నాథ్ ఠాకూర్‌లకు ఈ ఛాన్స్ రావచ్చన్నారు. లలన్ సింగ్ బీహార్‌లోని ముంగేర్ నుంచి ఎన్నిక కాగా రామ్‌నాథ్ ఠాకూర్ రాజ్యసభ ఎంపి, దివంగత మాజీ సీఎం, భారతరత్న పురస్కార గ్రహీత కర్పూరి ఠాకూర్ కుమారుడే రామ్‌నాథ్ ఠాకూర్.

## వయనాడ్ సీటును వదులుకోనున్న రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, జూన్ 8:** కేరళలోని వయనాడ్, యూపి లోని రాయ్‌బరేలీ నుంచి రాహుల్‌గాంధీ లోక్ సభకు ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే వయనాడ్ సీటును రాహుల్ గాంధీ ఖాళీ చేయ నున్నట్లు తెలుస్తోంది. రాయ్‌బరేలీ ఎంపి హోదా ను అలాగే ఉంచుకోవాలని, ఎందుకంటే యూపి లో పార్టీ అభివృద్ధిపై దృష్టి సారించాల్సి ఉంటుం దని యూపి కాంగ్రెస్ కమిటీ పేర్కొన్నది. వయనాడ్‌లోనే ఉండాలని తొలుత కేరళ కాంగ్రెస్ కూడా కోరినా యూపి కాంగ్రెస్ అభ్యర్థన తర్వాత వాళ్లు కూడా వెనక్కి తగ్గారు. శనివారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మీటింగ్‌లో దీనిపై చర్చ వచ్చినట్లు తెలుస్తోంది. అయితే రెండు నియోజవర్గాల్లో పర్యటించిన తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నాయి. వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ పోటీ చేయాలన్న అభ్యర్థనను గాంధీ కుటుంబం తిరస్కరించినట్లు తెలుస్తోంది. కేరళకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేతను వయ నాడ్ నుంచి రంగంలోకి దింపాలని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. వయనాడ్ నుంచి 3,64,422 ఓట్ల తేడాతో రాహుల్‌గాంధీ గెలిచినా 2019 నాటి ఫలితాలలతో పోలిస్తే సుమారు 67,348 ఓట్ల సంఖ్యతగ్గింది. వయనాడ్‌లో అన్నా రాజా ను ఓడించగా, రాయ్‌బరేలీలో దినేశ్ ప్రతాప్ సింగ్‌పై 3,89,341 ఓట్లతో విక్టరీ కొట్టారు.

## నరేంద్రమోడీకి అభినందనలు చెప్పని పాక్..



**ఇస్లామాబాద్, జూన్ 8:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సాధించి, మూడోసారి ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధం అవుతోంది. మరోసారి నరేంద్రమోడీ ప్రధాని బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా దేశాల అధినేతలు ఆయనకు అభినందనలు తెలియజేశారు. దాయాది దేశం పాకిస్థాన్ నుంచి మాత్రం ఎలాంటి స్పందనా రాలేదు. దీనిపై పాక్ విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి ముంతాజ్ జాహ్రా బలోచ్ ఏమన్నా రంటే.. 'భారత్ ఎన్నికల ప్రక్రియలపై మేం మాట్లాడటానికి ఏమీ లేదు. ఇంకా అక్కడ అధికా రికంగా కొత్త ప్రభుత్వం ఏర్పడలేదు కాబట్టి.. ఇప్పుడే అభినందనలు చెప్పడం తొందరపాటే అవుతుంది' అని బలోచ్ వెల్లడించారు. నిర్మా ణాత్మక చర్చల ద్వారా వివాదాలను పరిష్కరిం చుకోవాలని పాక్ కోరుకుంటుందని చెప్పారు. దాయాది దేశంతో సత్సంబంధాలనే కోరుకుం టున్నట్లు భారత్ కూడా పలుమార్లు చెప్పింది. 'పాకిస్థాన్‌తో చర్చలకు తలుపులు మేం ఎప్పుడూ మూయలేదు. పెద్ద సంఖ్యలో ఉగ్రవాద కేం ద్రాలు ఉన్న దేశంతో చర్చించాల్సి వస్తే.. ముఖ్యంగా దాని గురించే మాట్లాడాలి. ఇతరత్రా సమస్యలు ఉన్నా కూడా ప్రధానంగా ఉగ్రవా దంపైనే చర్చ ఉంటుంది' అని ఎస్. జైశంకర్ గతంలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆదివారం సాయంత్రం 7.15 గంటలకు రాష్ట్ర పతి భవన్‌లో జరిగే కార్యక్రమంలో మోడీ ప్రధా నిగా మూడోసారి ప్రమాణం చేయనున్నారు. దీనికి సంబంధించిన లాంఛనాలన్నీ పూర్తి చేశారు. అట్టహాసంగా ఏర్పాట్లు కొనసా గుతు న్నాయి. ఈ నెల 5న ఎన్డీయే పార్టీల నేతలు కలిసి నరేంద్రమోడీని తమ నాయకుడిగా ప్రక టించగా శుక్రవారం కూటమి ఎంపిలంతా సమా వేశమై ముక్తకంఠంతో ఆమోదముద్ర వేశారు.

## ఒడిశా అసెంబ్లీకి తొలిసారి ఎన్నికైన ముస్లిం మహిళ



**భువనేశ్వర్, జూన్ 8:** ఒడిశా రాష్ట్ర అసెంబ్లీ చరిత్ర లోనే తొలిసారిగా ఓ ముస్లిం మహిళ ఎన్నిక య్యారు. కాంగ్రెస్ పార్టీ తరఫున కటక్ అసెంబ్లీ నుంచి సోఫియా ఫిర్దౌస్ గెలుపొందారు. భార తీయ జనతాపార్టీ అభ్యర్థి పూర్ణచంద్ర మహా పాత్రపై 8,001 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.సోఫియా ఫిర్దౌస్ వయసు 32 యేళ్లు. ఆమె తండ్రి మహ్మద్ మోఖీం. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు. మొన్నటి వరకు కటక్ నుంచి మహ్మద్ మోఖీం ఎమ్మెల్యేగా కొన సాగారు. తండ్రి స్థానంలో కూతురు సోఫియాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ కేటాయించింది. ఫిర్దౌస్ కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రీయల్ టెక్నాలజీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ లో బిటెక్ పూర్తి చేశారు. బెంగళూరులోని ఐఐఎంబి నుంచి 2022లో ఎగ్జిక్యూటివ్ జనరల్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. 2023లో కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా భువనేశ్వర్ చాప్టర్‌కు అధ్యక్షు రాలిగా ఎంపికయ్యారు. క్రెడాయ్ ఉమెన్స్ వింగ్ ఈస్ట్ జోన్ కో ఆర్డినేటర్‌గా ఆమె సేవలం దించారు. సిఐఐ ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ భువనేశ్వర్ చాప్టర్‌కు కో ఛైర్మన్‌గా, ఐఎన్‌డబ్ల్యుఇసి ఇండియాకోర్ మెంబర్‌గా పనిచేశారు. ఆమె పారిశ్రామికవేత్త షేక్ మెరాజ్ ఉల్‌హక్‌ను వివాహం చేసుకుంది. 1972లో అదే నియోజకవర్గానికి ప్రాతినిథ్యం వహించిన ఒడిశా మొదటి మహిళా ముఖ్యమంత్రి నందిని సత్పతి అడుగుజాడల్లో ఆమె నడుస్తోంది.

## అక్కడ ఓటమికి నాదే బాధ్యత

### కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికెశివకుమార్



**బెంగళూరు, జూన్8:** బెంగళూరు గ్రామీణ నియోజకవర్గం ఓటమికి వ్యక్తిగతంగా తనదే బాధ్యత అని ఉపముఖ్యమంత్రి డికెశివకుమార్ తెలిపారు. నగరంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బెంగళూరు గ్రామీణ నుంచి తన తమ్ముడు డికెసురేష్ ఓటమికి తన వ్యక్తిగత బాధ్యతగా భావిస్తున్నా అన్నారు. ఓటమి నుంచి కోలుకోవాల్సి ఉందన్నారు. ఓడినంత మాత్రాన మౌనంగా ఉండేది లేదన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు ఒక్కటవుతా యని భావించా అన్నారు. మైనారిటీలు ఓట్లు మినహా, బిజెపి, జెడిఎస్‌కార్యకర్తల ఓట్లన్నీ వస్తాయని భావించామన్నారు. ఈ స్థాయిలో ఫలితం ఉంటుందని ఊహించలేదన్నారు. చెన్నపట్టణ ఎమ్మెల్యే స్థానానికి జరిగే ఉప ఎన్నికల్లో డికె సురేశ్ పోటీచేసే విషయం ఇంకా ప్రస్తావనకు రాలేదన్నారు. ఇప్పుడిప్పుడే ఓటమి నుంచి కోలుకుంటున్నామని పేర్కొన్నారు. ఓడిపోయామని ఇంట్లో కూర్చునేది లేదని, తనను నమ్మిన కార్యకర్తలు, ప్రజలకు శక్తిని నింపేలా పనిచేస్తా అన్నారు. కార్యకర్తల రక్షణకు ఏం చేయాలో పరిశీలిస్తామన్నారు. ఎంతోమంది పెద్ద నాయకులే ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. 14 స్థానాల్లో విజయం సాధిస్తామని భావించామన్నారు. ఒక్కస్థానం నుంచి 9 స్థానాలకు పెరిగామన్నారు. ఇంకా ఎక్కువ స్థానాలు లక్ష్యంగా ఉన్నా సాధ్యం కాలేదన్నారు. తన నియోజకవర్గ పరిధిలో డాక్టర్ సిఎన్ మంజునాథ్ గెలుపొందారని, ఇంత తేడా ఊహించలేదన్నారు. డికె సురేశ్ బాగా పనిచేశా రని, ప్రభుత్వంపై వ్యతిరేకత లేదన్నారు. డాక్టర్ మంజునాథ్‌కు ఒక అవకాశం ఇవ్వాలని గెలిపిం చారని పేర్కొన్నారు. కనకపురలో 60 వేల మెజారిటీ వస్తుందని భావించామని కానీ సాధ్యం కాలేదన్నారు. ఫలితాల ద్వారా ప్రజలు ఇచ్చిన సందేశాన్ని అంగీకరిస్తానని తెలిపారు.

# ఓటమికి భయపడి పారిపోయేవాడిని కాదు..

## రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఫడ్నవిస్




**న్యూఢిల్లీ,జూన్ 8:** మహారాష్ట్ర లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి తక్కువస్థానాల్లోమాత్రమే గెలిచిందని, పార్టీ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామాచేయాలని హైకమాండ్‌కు నివేదించిన డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ తన నిర్ణ యాన్ని మార్చుకున్నట్లు తెలుస్తోంది. రాజకీయా లనుంచి బాధ్యతలనుంచి పారిపోయే తత్వం తనది కాదని చెపుతున్న ఫడ్నవిస్ మాటలకు అర్థం అదేనని ఆయన సన్నిహితులు చెపుతు న్నారు. అమిత్‌షా జోక్యం చేసుకోవడం మహా రాష్ట్ర ప్రభుత్వంకోసం పనిచేయాలని కోరడంతో డిప్యూటి సిఎం తన మనసు మార్చుకున్నారని ఆయన వర్గీయులు చెపుతున్నారు. బిజెపి ఎన్ని కయిన ఎంపిలు అందరూ ఏకగ్రీవంగా ప్రధాని మోడీ పేరును ప్రతిపాదించారని, ప్రపంచం మొత్తం ఇపుడు నరేంద్రమోడీ పేరు మారుమో గుతున్నదని ఆయన అన్నారు. మహారాష్ట్రలో మేం అనుకున్న స్థానాలు గెలవలేకపోయామని, అయితే మా భవిష్యత్‌ప్రణాళిక మాకు ఉందని, ఈ సమావేశం నుంచే తమ ప్రణాళికలు షురూ చేస్తామని ఫడ్నవిస్ అన్నారు. బిజెపికి లోక్‌సభ ఎన్నికల పరంగా రాష్ట్రంలో తానే పర్యవేక్షణ చేసానని, అందువల్లనే తానే బాధ్యత తీసుకుని రాజీనామా చేయాలని భావించినట్లు తెలిపారు. తనను డిప్యూటి సిఎంపదవినుంచి తప్పించాలని హైకమాండ్‌ను కూడా కోరినట్లు తెలిపారు. తనను వదిలేసేనత విధానసభ ఎన్నికలకోసం క్షేత్రస్థాయినుంచి దృష్టిసారిసానతనని ఆయన చెప్పారు. కొందరు తాను అసంతృప్తిచెందానని భావించారని, కానీ నేను పారిపోయే వ్యక్తిని కాదని, నాకు స్ఫూర్తిఛత్రపతి శివాజీ అని ఉద్వేగంతో తీసుకున్న నిర్ణయం కాదని, నామదిలో నాకొక వ్యూహం ఉందని ఫడ్నవిస్ చెప్పారు. ఢిల్లీలో అమిత్‌షానుచేరి తన భావన వ్యక్తీకరించడం, ఆయన వీలుకాదు ఇప్పటినుంచే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తం చేయాలని సూచించడంతో తాను రాజీనామా నిర్ణయం వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు. వచ్చే అక్టోబరులోనే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉంది. నాకు ఒక్కనిమిషం కూడా కూర్చోవడం ఇష్టం ఉండదని, అందువల్లనే తన కార్యాచరణకు ఉపక్రమిస్తున్నట్లు ఫడ్నవిస్ చెప్పారు. 48 లోక్‌సభ స్థానాల్లో బిజెపి, షిండే శివసేన, అజిత్‌పవార్ ఎన్సీపీ మొత్తం 17స్థా నాలుగెలుచుకుంటే మహావికాస్ ఆగాధీ ఒక్కటే 30 స్థానాలు గెలిచింది. ప్రతిపక్ష కూటమికి అద నంగా రెండులక్షల ఓట్లువచ్చినా సీట్లసంఖ్యా పరంగా భారీ తేడా కనిపించింది. ఎన్నికలవ రంగా ఎంవిఎ కూటమి విజయవం తంగా పట్టుసాధించింది. ఈసారి జరిగే ఎన్నికల్లో మళ్లీ ఈసంఘటనలు పునరావృతం కాకుండాచూస్తా మని అన్నారు. రాజ్యాంగపరి రక్షణకు మోడీ కట్టుబడి ఉన్నారని, ఆయన ప్రధాని అభ్యర్థిగా ఎంపికయ్యేముందు రాజ్యాంగ పీఠికకు నమ స్కరించి వేదికపైకి వెళ్లారని గుర్తుచేసారు. మరాఠా రిజర్వేషన్లు కూడా కొంత వెనుకబాటుకు కారణం అయ్యాయి. 1980 నుంచి మరాఠా రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. పరిశ్రమలు మహారాష్ట్ర బయటికి వెళ్లిపోతున్నాయన్నది కూడా ఒక వాదనగా వచ్చింది. ఉద్ధవ్‌థాకరే హయాంలోనే ఎక్కువ తరలిపోయాయయన్న వాదనను ప్రచారంలోకి తీసుకురావడంలో బిజెపి పరంగా విఫలం అయ్యామని కూడా ఫడ్నవిస్ చెపుతున్నారు.

## మణిపూర్‌లో పోలీస్ అవుట్ పోస్టులపై మూకదాడి

### పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్, జూన్8:** మణిపూర్‌లో తిరుగుబాటు దారులు రెచ్చిపోయారు. పోలీస్ అవుట్‌పో స్టులపై దాడి చేశారు. పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. జిరి బా మ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బరాక్ నది ద్వారా సుమారు నాలుగు పడవల్లో తిరు గుబాటుదారులు వచ్చినట్లు పోలీసులు తెలి పారు. తొలుత ఛోటోబెక్రా అవుట్‌పోస్ట్‌పై దాడి చేసి నిప్పుపెట్టారని చెప్పారు. ఆ తర్వాత లాంటై ఖునౌ, మోధుపూర్‌లోని పోలీస్ అవుట్ పోస్టులపై కూడా దాడి చేశారని వెల్లడించారు. కాగా, నది వెంబడి ఉన్న అనేక గ్రామాలపై కూడా తిరుగుబాటుదారులు దాడి చేశారని పోలీసులు తెలిపారు. పలు ఇళ్లకు నిప్పు పెట్టి సంబరాలు చేసుకున్నారని చెప్పారు.తెలిసిన వెంటనే మణిపూర్ పోలీస్ కమాండోలు జిరిబామ్‌కు చేరుకున్నారు. పోలీస్ పోస్టులపై దాడులు, ఇళ్లకు నిప్పుపెట్టిన మూకల కోసం గాలిస్తున్నారు. మరోవైపు 59 ఏళ్ల వ్యక్తిని కుకీ తిరుగుబాటుదారులు హత్యచేశారు. దీంతో మళ్లీ జాతి ఉద్రిక్తతలు చెలరే గాయి. ఈ నేపథ్యంలో జిరిబామ్ నగర శివార్లలో నివసి స్తున్న 250మంది మైతీ వర్గం ప్రజలను అస్సాం రైఫిల్స్ సిబ్బంది ఖాళీ చేయించారు.

## డెన్మార్క్‌లో అనూహ్య ఘటన.. ఏకంగా ప్రధానిపైనే దాడి



**కోపెన్‌హాగెన్, జూన్ 8:** ఐరోపా దేశం డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడ్రిక్సన్‌పై దాడి జరిగింది. ఏకంగా ప్రధానిపైనే దాడి జరగడంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. రాజధాని నగరం కోపెన్ హాగెన్‌లో ఒక దుండగుడు ఈ ఘటనకు పాల్ప డినట్లు స్థానిక మీడియా కథనాలు పేర్కొ న్నాయి. 'కోపెన్‌హాగెన్‌లోని కల్టోర్‌వెట్ ప్రాం తంలో ప్రధానిపై ఒక వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే ఆ దుండగుడిని కస్టడీలోకి తీసుకున్నారు. ఈ ఘటనతో ప్రధాని షాక్‌కు గురయ్యారు' అని ఫ్రెడ్రిక్సన్ కార్యాల యం అధికారిక ప్రకటనల విడు దల చేసింది. దాంతో భద్ర తా సిబ్బంది ఆమెను అక్క డి నుంచి తీసుకెళ్లిపో యా రు. అయితే ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వ లేదు. ఈ ఘటనపై పోలీసులు దర్యా ప్తు చేస్తున్నారు. ఐరోపా యూనియన్‌కు ఎన్నికలు జరుగుతోన్న తరుణంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. కొద్దివారాల క్రితం స్లొవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఒక దుండగుడు కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆ ఘటనలో ఆయన తీవ్రంగా గాయపడ్డారు.

CSB Bank
Trusted Heritage Smart Future

PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank,the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 19th June 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No. of Acc. | Bal. Outstanding as on 05-06-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 211 | UPPADA | CHOKKA SATHISH | 7831632 | 2 | 220277.78 | 45.9 |
| 212 | MUMMIDIVARAM | PATSAMATLA BHARATHI RANI | 4719939 | 1 | 216289.07 | 44.9 |
| 213 | MUMMIDIVARAM | RAYAPUREDDY BALA YESU RAJU | 7556744 | 1 | 232353.31 | 48.3 |
| 214 | MUMMIDIVARAM | PULIDINDI SRINIVASA RAO | 7678051 | 1 | 31396.46 | 6.5 |
| 215 | MUMMIDIVARAM | MEDIDA GOPALKRISHNA | 7737665 | 1 | 52963.3 | 13 |
| 216 | MUMMIDIVARAM | BOKKA KANAKA MAHALAKSHMI | 7822192 | 1 | 239994.06 | 50.3 |
| 217 | MUMMIDIVARAM | PADALA SANDHYA | 7827589 | 1 | 328357.54 | 68.4 |
| 218 | MALIKIPURAM | ADABALA LAKSHMANARAO | 7585247 | 1 | 71961.67 | 15 |
| 219 | MALIKIPURAM | THOTA NAGENDRA | 7632419 | 1 | 27373.76 | 5.7 |
| 220 | MALIKIPURAM | KADALI SRINIVASU | 7659620 | 3 | 237364.21 | 49.4 |
| 221 | MALIKIPURAM | BONAM VENKATA SURESH | 7664665 | 1 | 77607.74 | 16.2 |
| 222 | MALIKIPURAM | GELLI SRINIVASU | 7685798 | 1 | 123390.31 | 25.7 |
| 223 | MALIKIPURAM | MUSKUDI DURGAPRASAD | 7734165 | 1 | 59229.6 | 12.3 |
| 224 | MALIKIPURAM | PANGAM ESWARI | 7827798 | 2 | 219448.95 | 47.6 |
| 225 | MALIKIPURAM | POPPOPPULA PAVAN | 7842012 | 1 | 722916.05 | 176.5 |
| 226 | MALIKIPURAM | VADDI NEELIMA | 7847385 | 1 | 213528.5 | 52.6 |
| 227 | PERURU | MATTAPARTHI RAMESH | 4747314 | 1 | 94386.91 | 19.6 |
| 228 | PERURU | ANISETTY DHANALAKSHMI | 7644204 | 1 | 736129.94 | 154.3 |
| 229 | PERURU | KOPANATHI KRISHNA | 7827576 | 1 | 594895.85 | 123.7 |
| 230 | AMBAJIPETA | BUDIDA NAGANNA | 4608292 | 1 | 43757.69 | 8.9 |
| 231 | AMBAJIPETA | GADA SRIDURGA | 7588636 | 1 | 18591.52 | 4.8 |
| 232 | AMBAJIPETA | GUTTULA DEYAR SRINIVASARAO | 7639519 | 1 | 181651.35 | 38 |
| 233 | AMBAJIPETA | TATIKAYALA NAGARAJU | 7675485 | 1 | 72702.67 | 15.15 |
| 234 | AMBAJIPETA | SEELAM SRINIVAS | 7678017 | 1 | 151483.25 | 31.6 |
| 235 | AMBAJIPETA | NELAPUDI SATYANARAYANA | 7710532 | 1 | 191694.27 | 42.1 |
| 236 | DRAKSHARAMA | UNDURTHI VIJAY KUMAR | 4735972 | 1 | 38382 | 8.01 |
| 237 | DRAKSHARAMA | YALLA KRISHNA | 4743600 | 1 | 14266.01 | 3 |
| 238 | DRAKSHARAMA | KUDUPUDI KUMARI | 4753116 | 1 | 35096.1 | 8.56 |
| 239 | DRAKSHARAMA | PITHANI RAMA SEKHAR | 4753379 | 1 | 39258.55 | 8.3 |
| 240 | DRAKSHARAMA | KALLA SRINIVASU | 7763352 | 1 | 65689.85 | 16 |
| 241 | RAJANAGARAM | JANA SATISH | 7359999 | 3 | 130466.34 | 27.4 |
| 242 | RAJANAGARAM | SANGISETTI PRAVEEN KUMAR | 7733065 | 1 | 245897.85 | 51.5 |
| 243 | RAJANAGARAM | YARNAGULA DURGA PRASAD | 7817926 | 3 | 567662.35 | 118.14 |
| 244 | RAJANAGARAM | GORLE ANIL PRASAD | 7820118 | 1 | 333781.07 | 69.8 |
| 245 | RAJANAGARAM | ROBBI SANDYA | 7822712 | 4 | 443749.11 | 93.3 |
| 246 | RAJANAGARAM | KONDRU GANGADEVI | 7824362 | 2 | 78768.72 | 17.35 |
| 247 | RAJANAGARAM | PALLIKONDA RAMESH | 7831784 | 1 | 205369.1 | 42.9 |
| 248 | KOVVURU | SUNKARA MALLIKARJUN RAO | 7567972 | 1 | 848051.12 | 177.7 |
| 249 | KOVVURU | SUNKARA DAS TEJA | 7568004 | 1 | 262267.15 | 54.9 |
| 250 | KOVVURU | GUMMADI SRINU | 7814790 | 1 | 36604.84 | 8.3 |
| 251 | KOVVURU | UPPULURI UMA MAHESH | 7826889 | 2 | 854349.91 | 178.4 |
| 252 | TALLAPUDI | PASALAPUDI KAPIL DEV | 7794181 | 1 | 15363.93 | 3.2 |
| 253 | CHAGALLU | GANDHAM BHARGAVA VENKATA RAMAYYA | 7813598 | 1 | 114298.08 | 23.44 |
| 254 | CHAGALLU | KONAKALLA NARASIMHA MURTHY | 7822605 | 2 | 327677.84 | 69 |
| 255 | CHAGALLU | SARIPALLI SRINIVASARAO | 7830677 | 1 | 101362.88 | 21.1 |
| 256 | BICCAVOLU | KATTIMENI VENKATA RAMANA | 4747044 | 2 | 40429.69 | 8.46 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

EAST GODAVARI | 09 June 2024

## ఆశ్రమ పాఠశాలల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

డుంబ్రిగుడ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల బాలురు గుంటసీమలో అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ పాఠశాల హెచ్ఎం కోగేశ్వరావు శనివారం తెలిపారు. మా పాఠశాలలో మంచి నైపుణ్యతమైన విద్య సౌకర్యాలతో పాటు డిజిటల్ విద్యా బోధన వహిస్తున్నామని ఆయన అన్నారు. ఖాళీల వివరాలు మూడవ తరగతి 30, నాలుగో తరగతి 30, ఐదవ తరగతి30, ఆరవ తరగతి 30, ఏడవ తరగతి 23, 8వ తరగతి 10, 9వ తరగతి 10, పదవ తరగతి10, ఖాళీలు ఉన్నాయని తల్లిదండ్రులు గమనించి పాఠశాలకు సంప్రదించాలని ఆయన అన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నం.73822 74850 సంప్రదించాలని ఆయన అన్నారు.

## అడ్డాకులకు గిట్టుబాటు ధర కరువు

డుంబ్రిగుడ రూరల్, జూన్ 8, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతంలో అటవీ ప్రాంతం నుంచి సేకరిస్తున్న అడ్డాకులకు వారపు సంతల్లో గిట్టుబాటు ధర కరువు అవుతుందని హాయ్ ఆ ప్రాంతాల గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతం నుంచి ఎంతో కష్టపడి వారపు సంతల్లో అడ్డాకులు ఉక్కిరానికి తీసుకువెళ్తే కనీసం గిట్టుబాటు ధర రావడంలేదని రైతులు అంటున్నారు. మైదాన ప్రాంతం నుంచి వ్యాపారులు వచ్చి అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి తరలించకపోతున్నారని దీంతో గిరిజనులు ఆర్థికంగా తీవ్ర నష్టం పోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సేకరిస్తున్న అడ్డాకులను జిసిసి ద్వారా కొనుగోలు చేస్తే కాస్త ప్రయోజనం కలుగు తుందని రైతులు అంటున్నారు. దళారులు వ్యాపారులు కుమ్మక్కై వారికి నచ్చినట్లు కొనుగోలు చేస్తు న్నారు. గతంలో జిసిసి ద్వారా కొనుగోలు చేసేవారని అప్పుడు మంచి ధర వచ్చేదని రైతులు అంటు న్నారు. శుక్రవారం వారపు సంతలో 40 కేజీల అట్ట దిండు రూ.600 నుంచి రూ.700 వరకు కొను గోలు చేశారని వారం రోజుల కష్టపడితే అతి తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని దీంతో తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నామని వెంటనే అధికారులు స్పందించి అడ్డాకులను జీసిసి ద్వారా కొనుగోలు చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

## ప్రజలకు సుందరపు విజయ్ ధన్యవాదాలు...

యలమంచిలి, జూన్8, ప్రభాతవార్త



యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో ఎర్రవరం గ్రామంలో కూటమి జనసేన పార్టీ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నయ్య సుందరపు సతీష్ కుమార్ ప్రజల వద్దకు వెళ్లి ఎన్నికల్లో ఘనమైన మెజారిటీ ఇచ్చినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో సతీష్ కుమార్ ప్రచారంలో ఎర్రవరం గ్రామంలో ప్రచారం చేసేటప్పుడు ఒక మహిళను ఓటు అడిగి మాకు గెలిపించండి అమ్మ మీ గ్రామాన్ని మంచి అభివృద్ధి చేస్తామన్నప్పుడు ఆ మహిళ మాట్లాడుతూ ప్రతి ఒక్క నాయకులు ఎలక్షన్ సమయంలో ఇలాగే చెబుతారని గెలిచిన తర్వాత కనబడని అన్నారు. సుందరపు విజయకుమార్ అఖండ మెజారిటీతో గెలవడంతో ఆ గ్రామంలో అన్నయ్య సతీష్ కుమార్ ఆ మహిళ వద్దకు వెళ్లి ధన్యవాదాలు తెలిపారు. యలమంచిలి నియోజకవర్గ అభివృద్ధి తమ ధ్యేయమని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా కృషి చేస్తామని సుందరపు సతీష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లా సత్యనారాయణ జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పై చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు



మాధవధార, జూన్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కోటమి ఎన్నికలలో ఇచ్చిన మొదట హామీపై మొదటి సంతకం మెగా డీఎస్సీ ఫైల్‌పై చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకట రావు కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 52,000 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించారు. రాష్ట్ర విభజన తరువాత తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 7000 పోస్టులతో డీఎస్సీ నిర్వహించారు. గత ప్రభుత్వం అసలు డీఎస్సీ నిర్వహించలేదు. ఉమ్మడి శ్రీకాకుళం విజయనగరం అనంతపురం, కర్నూలు వంటి ఆర్థికంగా వెనకబడినటువంటి జిల్లాలలో మాస్టారు ఉద్యోగం పొందడం ఒక గౌరవంగా భావిస్తారు. రాష్ట్రంలో బీఈడీ, డిఎడ్ పూర్తి చేసిన వారు 5 లక్షలకు పైగా ఉన్నారు. వారు ఎంతో ఆశగా కొత్త ప్రభుత్వంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. టెట్ పరీక్షలకు అర్హత సాధించిన వారు 3 లక్షలకు పైగా ఉన్నారు. పేద గ్రామీణ ప్రాంతాల వారు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే కోచింగ్‌ల కోసం లక్షలాది రూపాయలు వెచ్చించారు. కావున నూతన ప్రభుత్వం మొదటి సంతకం మెగా డీఎస్సీ మీద చేయాలి. విద్యాశాఖకు మంత్రిగా గత ప్రభుత్వంలో లాగా కాకుండా బాగా చదువుకున్న, అనుభవం ఉన్న వారిని నియమించాలి. వారితో పాటు విద్యాశాఖ సెక్రటరీగా సౌమ్యుడుగా పేరుపొందిన ఐఏఎస్ అధికారిని నియమించాలి. కావున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఓబిసి డిపార్ట్‌మెంట్ చైర్మన్ మూల వెంకటరావు కోరుతున్నట్లు తెలిపారు.

## ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ పదవికి దిలీప్ రాజీనామా



అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు దంతులూరి దిలీప్ కుమార్ తెలిపారు. ఈ రాజీనామా లేఖను ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతులు పెట్టుబడుల ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి అందచేశామన్నారు.

## జగన్ రెడ్డి శాంతిభద్రతల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది..

అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

శాంతి భద్రతల గురించి జగన్ రెడ్డి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీష్ అన్నారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల గురించి అతనికి ఆ నైతిక హక్కు లేదని, జగన్ మాటలు దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని అన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులపై రాష్ట్రంలో 5సం.ల పాలనలో అరాచకాలు, విధ్వంసాలు, కక్ష సాధింపులు, తెలుగుదేశం శ్రేణులపై తెగబడి, జగన్ నరమేధాలు, హత్యలు చేశారు. ఊళ్లకు ఊళ్లు బహిష్కరించారు.. ఇంతటి విధ్వంసాన్ని చేసిన మీరు ఒక్క రోజులోనే రాష్ట్రంలో ఏదో జరిగి పోతుందని అభూత కల్పన మాటలు మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి జగన్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడని నాగ జగదీష్ అన్నారు. కొన్ని వేల మంది పోలీసు బలగాలు వెంట పెట్టుకుని తిరిగిన నువ్వు, పెట్టిన బాధల వల్ల ప్రజల జీవితాలలో చెలగాటమాడి వారి జీవన ప్రమాణాలు దెబ్బతీసి వారి జీవితాలతో ఆట లాడారని, ఇప్పటికీ అతని పెత్తందారీ విధానంలో మార్పు రాలేదని, అందుకు నిదర్శనం తాడేపల్లి ప్యాలెస్‌లో గెలిచిన అభ్యర్థులతో సమావేశం ఏర్పాటు చేసి కనీసం కుర్చీలు కూడా వేయకుండా అవమాన పరిచారని తన అహంభావం స్పష్టంగా చూపించారని అన్నారు. అరాచకమే జీవితంగా బతుకుతున్న జగన్ రెడ్డికి పోలీసులు అంటే భయం లేదని, కోర్టులు మొట్టికాయలు వేసినా సిబిఐ 11 కేసుల్లో ఈడి 6 కేసుల్లో గత పది సంవత్సరాలుగా 3086 వాయిదాలు కోరిన నేరస్తుడు దేశంలో మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడని అన్నారు. ఇతను అరాచకాలు భరించలేక పంగ నామాలు 11 సంఖ్యను ప్రజలు పరిమితం చేశారని అయినా ఇతనిలో సత్ప్రవర్తన రాలేదని నాగ జగదీష్ వ్యాఖ్యానించారు. ఈవీఎంలలో ఎన్నికల్లో ఏదో జరిగిందని వైసీపీ శ్రేణులకు ఇంకా నమ్మించడానికి చూస్తున్నాడని, తన విధానాల వల్ల, ఒంటెద్దు పోకడ వల్ల, నియంతృత్వ ధోరణ వల్ల, రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేయడం వల్ల అన్ని వర్గాలకి అన్యాయం చేశామని, అందుకే ప్రజలు తీర్పు ఇచ్చారని గ్రహించకుండా, అది చెప్పకుండా మసిపూసి మారేడుకాయ చేయడం జగన్ రెడ్డిలోనే చూస్తున్నామని, ఇంత జరిగిన పశ్చాత్తాపం లేకుండా, వైసీపీ శ్రేణులను రెచ్చగొట్టడం జగన్ రెడ్డిలో ఉన్న అరాచక మనస్తత్వానికి నిదర్శనంగా కనబడుతుందని ఎద్దేవా చేశారు.


## నేడు శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు

పీఎం పాలెం, జూన్ 8, ప్రభాతవార్త

శిల్పారామం, విశాఖపట్నం నందు నిర్వహించు వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం 9న సాయంత్రం 6గం.కు జోష్ డాన్స్ అకాడమీ, విశాఖపట్నం వారిచే శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించబడునని పరిపాలనాధికారి తెలిపారు.

## అయోధ్య యాత్రకు వెళ్లి మృతి చెందిన గిరిజనుడికి నష్టపరిహారం చెల్లించాలి

### ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్



అరకులోయ, జూన్ 8, ప్రభాతవార్త

అయోధ్య యాత్రకు వెళ్లి మృతి చెందిన గిరిజనుడికి గురుదేవ ట్రస్ట్ రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.బాలదేవ్ డిమాండ్ చేశారు. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఆదివాసులకు అయోధ్య తీర్థయాత్రకు మైదాన ప్రాంతం కొత్తవలస, మంగళపాలెం గురుదేవ ట్రస్టు చైర్మన్ జగదీష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 2 తేది ఆదివారం నాడు అరకు ప్రాంతం నుండి 12 బస్సులలో సుమారు 600 మంది గిరిజనులు పూరి, కాశీ, అయోధ్య రామ మందిరం ఇతర పుణ్యక్షేత్రాల తీర్థయాత్రకు తీసుకు వెళ్లారని తెలిపారు. అయితే అరకులోయ మండలం పెదలబుడు పంచాయితీ గరుడగుడ గ్రామానికి చెందిన సిందరి పచ్చు(64) ఈనెల 6వ తేదీ గురువారం రాత్రి బీహార్ బోర్డర్ హాజిరాబాద్ నేషనల్ హైవేలో ద్విచక్ర వాహనం డ్డికొట్టడంతో తీవ్ర గాయాలతో అలహాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చెప్పారు. తీర్థయాత్రకు తీసుకెళ్లిన గురుదేవ ట్రస్ట్ వారు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొని వచ్చి, దహన సంస్కార ఖర్చుల నిమిత్తం రూ.10వేలు మాత్రమే కుటుంబానికి ఇచ్చారన్నారు. అయోధ్య తీర్థయాత్రకు తీసుకెళ్లిన గురుదేవ ట్రస్ట్ మృతి చెందిన సిందరి లచ్చు కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్ చేసింది.

## గాజువాక ప్రజలకు ఋణపడి ఉంటా ..

### గాజువాకను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా : ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, జూన్ 8, ప్రభాతవార్త

తనపై నమ్మకంతో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గాజువాక ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు ఋణ పడి ఉంటానని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. శనివారం గాజువాక తెదేపా కార్యాలయంలో గాజువాక అసెంబ్లీ నుంచి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిచిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌ను జిల్లా బీజేపీ నేతలు ఘనంగా సత్కరించారు. శాలువ కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ గాజువాకను అన్నివిధాలుగా అభివృద్ధి చేసి, మోడల్ నియోజకవర్గంగా తీర్చుదిద్దుతానని అన్నారు. జనరంజిక పాలన అందించి, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటానని అన్నారు. ముఖ్యంగా విశాఖ స్టీల్‌ప్లాంట్, కార్మికుల, నిర్వాసితుల సమస్యల పరిస్కారానికి కృషి చేస్తానని అన్నారు. విశాఖపట్నం జిల్లా బీజేపీ అధ్యక్షులు మేడపాటి రవీందర్, ప్రధాన కార్యదర్శిలు పి.శ్రీనివాసరావు, దానేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేనంకొండ కృష్ణంరాజు, పాత గాజువాక మండల అధ్యక్షురాలు దేనంకొండ పావని, బాల రాజేశ్వరరావు, వసంత వర్మ, 70వ వార్డ్ అధ్యక్షులు పూసపాటి సంతోష్ కుమార్ రాజు పాల్గొని ఎమ్మెల్యేను ఘనంగా సన్మానం చేశారు.

## టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ శ్రేణులు సంబరాలు

పీఎం పాలెం, జూన్8, ప్రభాతవార్త



మధురవాడ జివిఎంసీ ఏడో వార్డు టీడీపీ సీనియర్ నాయకులు నాగోతి సూర్యప్రకాశ రావు ఆధ్వర్యంలో టీడీపీ, జనసేన శ్రేణులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల వేసి ఘనంగా ఎన్టీఆర్‌కి నివాళులు అర్పించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో ఉన్న వృద్ధులకు, పేషెంట్లకు పళ్ళు, ఫలహారాలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీనివాస్ నగర్‌లో వెలసిన శ్రీ వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి 164 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఈ సైకో జగన్ పరిపాలనలో గత ఐదు సంవత్సరాలు మా పార్టీ శ్రేణులకు అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని దాని ఫలితంగా రాష్ట్రంలో సైకో అడ్రస్ లేకుండా చిత్తు చిత్తుగా ఓడిపోయాడని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడంతో మునుపటి కన్నా మా శ్రేణులు ఉత్సాహంతో ప్రజా సమస్యలపై పనిచేసి ప్రజలు మన్ననలు పొందుతామని.. రానున్న పది సంవత్సరాలు అధికారంలో కొన సాగుతాయని తెలిపారు. విశాఖ పార్లమెంటు కార్యదర్శి నాగోతి సూర్యప్రకాష్, టీడీపీ సీనియర్ నాయ కులు పిళ్ళా వెంకట్రావు రాష్ట్ర వాణిజ్య శాఖ కార్యదర్శులు, పిళ్ళా నరసింగరావు 7వ వార్డు టీడీపీ అధ్య క్షులు, కానూరి అచ్చుతరావు, సోం పాత్రుడు, పోతిన ప్రసాద్, కొల్లి చిరంజీవి, పోట్టి అప్పారావు, పిళ్ళా రాము, నాగోతి శివాజీ, 7వవార్డు గంటా ప్రతినిధి సోమిరెడ్డి రాజు, వెంకటరావు, నాగోతి సత్యనారాయణ 5వ వార్డ్ టీడీపీ అధ్యక్షులు, జనసేన నాయకులు నాగోతి నాయుడు, పోతిన తిరుమల రావు, గూడెల కామేశ్వరావు, పిళ్ళా శ్రీను, బీజేపీ నాయకులు పసుపులేటి వాసు, సురేష్, ఆటో శ్రీను పాల్గొన్నారు.

## నర్సీపట్నం ఎమ్మెల్యే అయ్యన్న పాత్రుడుని కలిసిన బొర్రానాగరాజు దంపతులు

పాడేరు,జూన్8,ప్రభాతవార్త



నర్సీపట్నం ఎమ్మెల్యేగా విజయం సాధించిన మాజీ మంత్రి, సి.హెచ్.అయ్యన్నపాత్రుడుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి మర్యాద పూర్వకంగా శనివారం నర్సీపట్నంలో అయ్యన్న పాత్రుడు నివాసంలో కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే అయ్యన్న పాత్రుడుకి పూలబోకెను అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

## శ్మశాన వాటికకు బోరు వితరణ

మునగపాక (అనకాపల్లి), జూన్ 8, ప్రభాతవార్త



మండలంలోని గణపర్తి గ్రామంలో గల స్మశాన వాటికకు గ్రామానికి చెందిన ఆడారి మహాలక్ష్మి కుటుంబ సభ్యులు తమ సొంత నిధులతో మంచినీటి బోరు ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం మంచినీటి బోరును సమకూర్చిన ఆడారి జాను, నాగేశ్వరరావు, గణేష్, అశోక్‌కుమార్‌లను గ్రామస్తులు అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాయుడు మాట్లాడుతూ మహాలక్ష్మి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు గ్రామానికి ఉపయోగపడే సామాజిక కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ ప్రెసిడెంట్ ఆడారి కృష్ణవేణి, పంచాయితీ సభ్యులు కర్రి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డిగూడెం గ్రామస్తులకు జె.కె.సి.టి ద్వారా విద్యుత్ మోటార్లు అందజేత

### జామాల్ ఖాన్ సేవలు అమోఘం జడ్.పి.టి.సి

వి.ఆర్.పురం, జూన్ 9, ప్రభాతవార్త




మండలంలోని వడ్డిగూడెం గ్రామస్తులకు, గోదావరినది నుండి తాగునీరు అందించేందుకు జె.కె.సి.టి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డా. జామాల్ ఖాన్ శనివారం రూ.70వేల విలువగల రెండు విద్యుత్ మోటార్లను అందించారు. ఇటీవల ఒడ్డిగూడెం గ్రామంలో పర్యటించిన జామాల్ ఖాన్‌ను, గ్రామస్తులు తాగునీటి కోసం విద్యుత్ మోటార్లను సమకూర్చాల్సిందిగా కోరారు. గ్రామస్తులకు హామి ఇచ్చిన మేరకు జామాల్ ఖాన్, స్థానిక జడ్.పి.టి.సి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్.పి.టి.సి ముత్యాల రామారావుల చేతుల మీదుగా మోటార్లు, పైపులు, వాటికి అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా జడ్.పి.టి.సి రంగారెడ్డి మాట్లాడారు. జామాల్ ఖాన్ అందరివాడని, ఆపద్భాందవుడని వారి సేవలను కొనియాడారు. జమాల్ ఖాన్ మాట్లాడారు. కష్టాల్లో ఉన్నవారికి సహాయం చేసే, గుణము, శక్తి, సామర్థ్యాలను అల్లా తనకు ప్రసాదించాడన్నారు. ఆ మేరకు తాను ఉడుత భక్తిగా సాయం చేస్తున్నానని పేర్కొన్నారు. తనను చూసి మరికొందరు స్ఫూర్తిగా తీసుకొని సాటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జెకె సిటీ ట్రస్ట్ సెక్రటరీ ఎండి ఇమ్రాన్ ఖాన్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాసరావు, పుర ప్రముఖులు సయ్యద్ సర్ఫరాజ్, సూఫీ, చింతూరు మాజీ సర్పంచ్ సోడి శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు ఎస్.కె.షాజహాన్, ఎస్.కె.రియాజ్, ఇంతియాజ్, నటరాజ్ పాల్గొన్నారు.

## ముగిసిన సమ్మర్ క్యాంప్ హాకీ శిక్షణ తరగతులు



యలమంచిలి, జూన్7, ప్రభాతవార్త

యలమంచిలిలో జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన క్యాంప్ శనివారం ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంపు 1.5.24 నుంచి ప్రారంభం అయి 8.6.24 వరకు నిర్వహించారు. ఈ క్యాంపులో జిల్లా నలుమూలల జరిగిన ఈ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హాకీ ట్రెజ రర్ థామస్ పీటర్, రాష్ట్రా సహాయ కార్యదర్శి రవి రాజ్ మాట్లాడుతూ జిల్లా హాకీ అభివృద్ధికి మేము కట్టు బడి వున్నామని హాకీనీ ఈ విధంగా అభివృద్ధి చేయటం రాష్ట్రానికి జిల్లాకి గర్వకారణమని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు కూడా ప్రతి ఒక్కరికి చాలా అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆడారి వీరు నాయుడు, జిల్లా కార్యదర్శి కె.నరేశ్, ట్రెజర్ నరసింగరావు, వైస్ ప్రెసిడెంట్ రాంబాబు, ఏబిఎల్ రాజు, జిల్లా సహాయ కార్యదర్శి వేగి కృష్ణవేణి, యమున, సుభాషిణి, విశ్వనాథ్, జిల్లా కోచ్ రమేష్, నాగమణి పాల్గొన్నారు.

## రైతులకు విత్తనాలు పంపిణీ చేసిన బిసిటి కృషి విజ్ఞాన కేంద్ర బృందం

### మెలకువలతో వ్యవసాయం చేస్తే మంచి ఫలితాలు : బీసీటీ జ్ఞాన కేంద్ర విభాగ శాస్త్రవేత్త వాన ప్రసాద్

గూడెంకొత్తవీధి, మే 8 ప్రభాతవార్త



మెలకువలతో వ్యవసాయంపై దృష్టి పెట్టి సాగు చేస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్ర సేద్య విభాగ శాస్త్రవేత్త వాన ప్రసాద్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసువారి ఆధ్వర్యంలో చింతపల్లి అదనపు ఎస్పీ చొరవతో గిరిజనులు ఆర్థికంగా స్థిరపడాలనే లక్ష్యంతో బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం వారి సహాయంతో శనివారం జీకేవీధి మండలంలో దేవర పల్లి పంచాయితీ పరిధిలో సాగులు గ్రామంలో సుమారు 35 మంది రైతులకు వివిధ రకాల విత్తనాలు పంపిణీ చేశారు. మెలుకువలతో సాగు చేస్తే అధిక లాభాలు అర్జించవచ్చని నూతన సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. తగిన జాగ్రత్తలతో వ్యవసాయ సాగు మెలకువల విధానాల గురించి వివరిం చారు. బీసీటీ కృషి విజ్ఞాన కేంద్ర బృందం పాల్గొన్నారు.

## చెట్టు నుంచి జారిపడిన విద్యార్థికి గాయాలు

### దారకొండ పిహెచ్‌లో ప్రాథమిక చికిత్స -చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలింపు

### -పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు వహించాలి : దారకొండ వైద్యాధికారి హిమబిందు

గూడెంకొత్తవీధి,జూన్ 8, ప్రభాతవార్త



మండలంలో దారకొండ పంచాయితీ వర్తండపాడు గ్రామంలో ఓ విద్యార్థి చెట్టు నుంచి జారిపడి తీవ్రంగా గాయపడ్డాడు. వర్తండపాడు గ్రామానికి చెందిన కిల్లో బబిలోనియా కుమారుడు రవి(12) వేసవి సెలవులకు స్వగృహానికి వచ్చాడు. ప్రతిరోజు ఆడుకోవడానికి విద్యార్థులతో కలిసి గృహ నుంచి బయటికి వెళుతున్నాడు. శనివారం మధ్యాహ్నం పండ్లు కోసేందుకు ఈత చెట్టు ఎక్కాడు. పండ్లు సేకరిస్తుండగా అదుపుతప్పి చెట్టు నుంచి జారిపడ్డాడు. దీంతో విద్యార్థి ఎడమ కాలుపై భాగం విరిగిపోయింది. కుటుంబ సభ్యులు దారకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని రావడంతో వైద్యాధికారి డీకే హిమబిందు ప్రాథమిక చికిత్స అందించి చింతపల్లి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ సెలవుల్లో పిల్లలు ఎక్కడికి వెళుతున్నారు, ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు పర్యవేక్షిస్తుండాలని, చెట్లు, కాలువల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేసవి సెలవుల్లో సుమారు పదిమంది విద్యార్థులు ప్రమాదాలకు గురై ఆసుపత్రికి వచ్చారని ఆమె తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి చిటికెల భాస్కర్ నాయుడు రాజీనామా

గొలుగొండ, జూన్7, ప్రభాతవార్త



నర్సీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి చిటికెల భాస్కర్ నాయుడు రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాన్ని నర్సీపట్నం మార్కెట్ యార్డు కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేసినట్లు భాస్కర్ నాయుడు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసిన నేపథ్యంలో, నర్సీపట్నం నియోజకవర్గంలో కూడా పార్టీ ఓటమి చవి చూడడంతో నైతిక బాధ్యతగా చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు సర్పంచ్ దాసుబాబు శుభాకాంక్షలు

అరకులోయ, జూన్ 7, ప్రభాతవార్త



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంకు పెదలబుడు మేజర్ పంచాయితీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛం అందించి, తన శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో అరకు ఎమ్మెల్యేగా రేగం మత్స్యలింగం వైసీపీ పార్టీ నుండి పోటీ చేసి గెలుపొందిన సంగతి విధితమే. ఈ మేరకు స్థానిక సర్పంచ్ దాసుబాబు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు త్రినాథ్, నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి జాతరలో భారీ బందోబస్తు: జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

పాడేరు,జూన్8,ప్రభాతవార్త



శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పండుగ మూడురోజులు జాతరలో 800 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. జాతరకు వచ్చే ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ పాయింట్స్ వంతడాపల్లి, అడారిమెట్ట, ఎండిఓ ఆఫీస్, సెంటెన్స్ స్కూల్ జంక్షన్ వద్ద ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజీలు, అమ్మవారి గుడి, అంబేద్కర్ జంక్షన్, సినిమా హాల్ జంక్షన్ వద్ద, ముఖ్యమైన కూడలి వద్ద ప్రజలు భద్రతా నిమితం బిడి టీమ్స్, డాగ్ స్క్వాడ్స్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పిక్ పాకెట్, చైన్ స్నాచింగ్, బైకు దొంగతనాలు జరగకుండా నివారించుటకు పది క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేసి 24 గంటలు నిఘా ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. భక్తులకు, చిన్న పిల్లలు తప్పిపోయిన ఎడల వారికి సహాయం చేయుటకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి టెంపుల్ వద్ద పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఈ అమ్మవారి పండుగలో సందర్భంగా ఏర్పాటు చేసిన షూట్ బాల్, గుండు ఆటలు, బల్ల ఆటలు మరియు ఇతర చట్టవిరుద్ధమైన కార్యక్రమాలు నిర్వహించిన యెడల వారిపై పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకోనున్నామనీ ఎస్పీ తుహిన్ సిన్హా హెచ్చరించారు.

## భోజన శాల ప్రారంభం

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



నక్కపల్లి డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులంలో నూతనంగా తయారుచేసిన భోజనశాల, విద్యార్థులకు ఉపయోగపడే డార్మెటరీలను ప్రిన్సిపాల్ కేఎస్ రత్నకుమారిల ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కో-ఆర్డినేటర్ రూపవతి ప్రారంభించారు. గతంలో భోజనశాల డార్మెటరీ పాడైన విషయం తెలిసినదే..! ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనితను సత్కరించిన బోడపాటి..



నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త

పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి శాసనసభ్యులు ఎన్నికైన వంగలపూడి అనిత జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్తు, విజయవాడలోని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు.

## రాజయ్యపేట పంచాయితీకి ట్రాక్టర్ మంజూరు

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



మండలంలోని రాజయ్యపేట గ్రామ పంచాయితీకి ప్రభుత్వ చెత్త తోలే ట్రాక్టర్ మంజూరు చేసినట్లు పంచా యితీ కార్యదర్శి పివిపి రాజశేఖర్ శనివారం తెలిపారు. చెత్త అయితే ఎందుకు ట్రాక్టర్‌ను అందజేసిన సందర్భంగా రాజయ్యపేట గ్రామస్తులు ఆనంద వ్యక్తం చేస్తున్నాము. ఈ మంజూరైన ట్రాక్టర్‌ను సర్పంచ్ పిక్కి అప్పలనర్స, జడ్పిటిసి గోసల కాసులమ్మ, ఎంపీటీసీ పిక్కి సత్తియ్యల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు పిక్కి గంగరాజు, ఉప సర్పంచ్ పిక్కి కొండలరావు, సొసైటీ అధ్యక్షులు పిక్కి కోదండరావు, వార్డు సభ్యులు మైలపల్లి మహేష్, బాబు దైలపల్లి శ్రీను, పూజారి పిక్కి దేముడు, పూజారి పిక్కి తాతీలు, ధైలపల్లి వీర్రాజు, ప్రసాదు, పిక్కి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు తీర్చుకున్న పెద్దిరెడ్డి...

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా పోటీ చేసిన రాష్ట్ర టీడీపీ మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే పాదయాత్ర చేసి మొక్కుబడి చెల్లించుకుంటానని అన్నవరం సత్యనారాయణ స్వామికి మ్రొక్కుకున్న మొక్కుబడులను పాయకరావుపేట పట్టణ టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను శనివారం చెల్లించారు. శనివారం ఉదయం పాయకరావుపేట పార్టీ కార్యాలయం నుంచి జాతీయ రహదారి మీదుగా 22 కి.మీ పాదయాత్ర చేస్తూ అన్నవరం చేరుకున్నారు పూజా కార్యక్రమం అనంతరం మొక్కుబడి చెల్లించుకున్నారు. ముందుగా శ్రీనుతో పాటు నక్కపల్లికి చెందిన మాజీ ఉపమాక దేవస్థానం చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి ఆయనతోపాటు కొంతవరకు నడిచారు. అనిత నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

## అనితమ్మ గెలుపు యాదవుల్లో సంతోషం..

నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త



పాయకరావుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి శాసనసభ్యులుగా అఖండ విజయం సాధించిన వంగలపూడి అనిత విజయం పట్ల యాదవుల్లో సంతోషం వెల్లి విరిసింది. ఈ మేరకు యాదవ సంఘం నాయకులు, టిడిపి కార్యకర్తలు మాజీ జడ్పిటిసి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కురందాసు నూకరాజును కలసి స్వీట్లు అందజేసి అనితమ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. నూకరాజును కలిసిన వారిలో పల్లా రాంబాబు, నాగరాజు, దారబాల బుజ్జి, పాపారావు తదితరులు ఉన్నారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం, 9 జూన్, 2024





# అప్పన్నసన్నిధిలో భక్తుల తాకిడి

- వేసవి సెలవులు ముగుస్తుండడమే కారణం

సింహాచలం, జూన్ 8, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం శ్రీ వరాహాలక్ష్మీ నృసింహస్వామి వారి దర్శనానికి శనివారం భక్తులు పోటెత్తారు. మరో మూడురోజుల్లో వేసవి సెలవులు ముగుస్తుండడంతో వేలాదిగా భక్తులు తరలివచ్చారు. ఉదయాన్నే సాధారణంగానే ఉన్న భక్తుల తాకిడి 10 గంటల తరువాత ఒక్కసారిగా పెరిగిపోయింది. గ్రామీణ సంప్రదాయ భక్తులు కాలినడక మెట్ల దారిలో కొండకు చేరుకోగా, వాహనాల్లో కూడా కొందరు వచ్చారు. స్థలాభావంతో పార్కింగ్ సమస్య ఎదురైంది. క్లాక్ రూం, జోళ్ళు భద్రత వద్ద కూడా భక్తుల రద్దీ కనిపించింది. కేశఖండన శాలలో తలనీలాలు సమర్పించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గంగధాంలో పుణ్యస్నానాలు చేసి అప్పన్న దర్శన కోసం బారులు తీరారు. ఉచిత 100 రూపాయలతో పాటు 300 రూపాయల అతిశీఘ్ర దర్శనానికి భక్తులు భారీగా బారులు తీరారు. రద్దీ నేపథ్యంలో అధికారులు అంతరాలయ దర్శనాలు నిలిపివేశారు.



టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుని శనివారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిసి పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత - నక్కపల్లి, ప్రభాతవార్త

# పోటీ ఎక్కడ నుంచైనా ... గెలుపు గంటాదే

- హ్యాట్రిక్ విజయాలతో దూసుకుపోతున్న భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు
- ఇప్పటి వరకు ఓటమి తెలియని నేత
- రాష్ట్ర స్థాయిలో రెండో అత్యధిక మెజార్టీతో విజయదుందుభి



8లో

# గాజువాక ప్రజలకు రుణపడి ఉంటా

- ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు - సన్మానించిన బిజెపి నేతలు



6లో

# జగన్ శాంతిభద్రతల గురించి మాట్లాడటం విడ్డూరం

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు



6లో

# మోదకొండమ్మా.. సల్లంగ చూడమ్మా

- నేటి నుంచి పాడేరులో జాతర మహోత్సవాలు ప్రారంభం - రాష్ట్రం నలుమూలల నుంచి రానున్న భక్తజనం- ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ కమిటీ



8లో





# వంశీకృష్ణ శ్రీనివాస్‌కు శుభాకాంక్షల వెల్లువ





8లో

వార్డు సచివాలయాల్లో...

# పందికొక్కులు

- చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీలు
- పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాల వెనుక సూత్రధారులు




- టౌన్ ప్లానింగ్ అధికారులు కనుసన్నల్లోనే ... అమ్యామ్యాల వ్యవహారం
- జివిఎంసి కమిషనర్, సిసిపి దృష్టి సారించాల్సిందే

8లో

# అచ్చెన్నను కలిసిన రంపచోడవరం ఎమ్మెల్యే దంపతులు

రాజవొమ్మంగి, జూన్ 8, ప్రభాతవార్త :

మంగళగిరిలోని టిడిపి ప్రధాన కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడుని రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషాదేవి, ఆమె భర్త విజయ్‌భాస్కర్ శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో విజయ సాధించిన తరువాత మొదటసారిగా కలిశారు. అతిచిన్న వయస్సులో ఎమ్మెల్యేగా 15 యేళ్ల తరువాత టిడిపి రంపచోడవరం నియోజకవర్గంలో విజయం సాధించటంపై ఎమ్మెల్యే శిరీషాదేవిని అచ్చెన్నాయుడు అభినందించారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.



# కనకమహాలక్ష్మికి సహస్ర తులసి పూజ



9లో

# ఏయు వీసి వెంటనే రాజీనామా చేయాలి

- ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ డిమాండ్



8లో

# ఎదురెదురుగా రెండు బైకులు ఢీ

- ఒకరు మృతి .. మరొకరికి తీవ్ర గాయాలు - ఆరిలోవ ధారపాలెం వద్ద ప్రమాదం



8లో

# మోదకొండమ్మ జాతరకు భారీ బందోబస్తు



- 800 మంది సిబ్బంది కేటాయింపు
- నిరంతరం పర్యవేక్షణ, తనిఖీలు
- ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చర్యలు
- అల్లూరి జిల్లా ఎస్పి తుహిన్ సిన్హా

6లో

# అడ్డాకులలకు గిట్టుబాటు ధర కరువు

- వారపు సంతలో 40 కేజీల అట్ట దిండు రూ.600 నుంచి 700
- తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న గిరిజనులు



6లో

## మోదకొండమ్మా.. సల్లంగ చూడమ్మా





**పాడేరు,జూన్8,ప్రభాతవార్త:**

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత.మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఆదివారం నుండి అత్యంత వైభవంగా ప్రారంభం కానున్నాయి. భక్తుల కోర్కెలు తీర్చే ఆశ్రిత కల్పవల్లిగా, మన్యవాసులు ఆరాధ్య దేవతగా పిలువబడే శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలను మూడు రోజుల పాటు వైభవంగా నిర్వహించ దానికి పాడేరు శ్రీ మోదమాంబ ఉత్సవ కమిటీ-ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. పాడేరు ప్రాంతానికే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవంగా నిలుస్తున్న శ్రీ మోదకొండమ్మ జాతర మహోత్సవాలను ఈ ఏడాది కూడా భారీ ఎత్తున నిర్వహించడానికి ఉత్సవ కమిటీ-ఆలయ కమిటీ సన్నధమయింది.ఏర్పాట్లను పూర్తి చేసింది. అశేష జనవాహినిచే 'మోదకొండమ్మా కోటి దండాలమ్మా'... అని ప్రస్తుతింప చేసే అమ్మవారి ఉత్సవాలకు మూడు రోజుల పాటు లక్షలాది మంది భక్తులు తరలివస్తారని ఉత్సవ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.సార్వత్రిక ఎన్నికల కోడ్‌కారణంగా మే నెలలో జరగవలసిన ఉత్సవాలు ఈనెలలో జరుగుతున్నాయి.అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీలోని అనేక ప్రాంతాలలో శ్రీ మోదకొండమ్మ ఆలయాలు వెలిసి ఉన్నప్పటికీ పాడేరులో మోదకొండమ్మ జాతరకు రాష్ట్రవ్యాప్తంగా రెండున్నర దశాబ్దాలుగా విశిష్టత సంతరించుకుంది.లక్షలాది భక్తజన హృదయాలలో చెరగని ముద్ర వేసుకొని అందరికి ప్రీతిపాత్రమైన శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహిమలు గురించి తెలియని వారుండరు.తెలియని భక్తులు అమ్మవారి జీవిత విశేషాలు..చరిత్ర తెలుసుకోవల్సిందే..

**అమ్మవారి చరిత్ర..**


శ్రీ మోదకొండమ్మ అమ్మవారి మహిమల గురించి,ఈ ప్రాంత పూర్వీకులు చెప్పే కథ వివరాలు ఇలా ఉన్నాయి. పూర్వం మహిషాసురుడనే రాక్షసుడు నరజాతి వినాసనాన్ని కోరుకుంటూ భీభత్సాన్ని సృష్టించేవాడు. రాక్షసుడు సృష్టించే భీభత్సానికి లోకంలో అశాంతి ఎక్కువయింది. ఈ పరిస్థితులలో భక్తుల ఆక్రందనలు విన్న సమస్త మహిమలు కలిగిన ఆదిపరా శక్తి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చెయ్యాలని భూలోకంలో అవతరించింది. ఆదిపరాశక్తికి మహిషాసురునికి మధ్య భీకర యుద్ధ జరిగిందని పూర్వీకులు చెపుతారు. అయితే రాక్షసుని మాయా యుద్ధానికి ఆదిపరాశక్తి చాలా కాలం మహిషాసురునితో యుద్ధ చేయవలసి వచ్చిందని చెబుతారు. ఆదిపరాశక్తికి రాక్షసునికి మధ్య జరిగే యుద్ధంలో రాక్షసుని శరీరం నుంచి నేలరాలిన ప్రతి రక్తపు బొట్టు నుంచి ఒక్కొక్క రాక్షసుడు పునర్జన్మించడంతో ఆది పరాశక్తి తన మహిమలతో నూట ఒక్క స్త్రీ మూర్తులను అవతరింపచేసిందని చెబుతుంటారు. ఈ స్త్రీ మూర్తులకు తన శక్తి మహిమలను ఇచ్చి రాక్షసుని చుట్టు వలయాకారంలో చుట్టుముట్టి మహిషారుని రక్తపు బొట్టులను నేలపడ కుండా ఈ స్త్రీ మూర్తులు సేవించడం ద్వారా రాక్షసుని మాయలను అంతరింపచేసి చివరికి మహిషారుని సంహరించడంలో ఆది పరాశక్తి విజయం సాధించిందని పూర్వీకులు చెప్పే కథను బట్టి ప్రచారంలో ఉంది. రాక్షసుని సంహరించడంతో తనకు సహకరించిన నూటొక్క స్త్రీ మూర్తులకు ఆది పరాశక్తి తన సమస్త మహిమలను ప్రసాదించి లోకంలో వివిధ ప్రాంతాలకు పంపినట్లు చెబుతుంటారు. ఈ విధంగా పలు ప్రాంతాలలో వెలసివున్న అమ్మవార్లలో మోదకొండమ్మ అమ్మవారు కూడా ఒకరని చెదుతారు. శ్రీశ్రీశ్రీ మోదకొండమ్మ అమ్మవారు పాడేరు మండలం గిరిజన ప్రాంతంమైన మోదాపల్లి గ్రామంలో వెలసి వున్నట్టు మొట్టమెదటి సారిగా 1968లో గుర్తించినట్టు చెబుతారు. అల్లూరి జిల్లా ఏజెన్సీ సముద్ర మట్టానికి 3,600 అడుగుల ఎత్తున వున్న భయంకర అరణ్య ప్రాంతమైన మోదాపల్లి గ్రామంలో వెలసిన శ్రీ మోదకొండమ్మ అమ్మవారు గిరిజనులను ఆపదల నుండి ఆదుకునేవారని చెబుతారు.గిరిజనుల వెన్నంటి ఉండి వారి శ్రేయోభివృద్ధిని కోర్కెలు తీర్చగలిగే కార్యాలను నెరవేర్చే తల్లి మోదకొండమ్మ తల్లి. ఆనాటి నుంచి మన్య ప్రాంత ఇలవేల్పు అయినట్లు మోదాపల్లి గ్రామంతో పాటు ఏజెన్సీలో ఉన్న అన్ని గ్రామాల గిరిజనులు చెబుతారు. అరణ్య ప్రాంతంలో తమ చెంతనే నివశిస్తున్న శ్రీ మోదకొండమ్మను అప్పట్లో గిరిజనులు కొండదేవతగా, కొండమ్మ తల్లిగా పిలుస్తు ఒడేవారు. కాలక్రమేణ అమ్మవారి పేరు మార్పు చేసినట్లు చెబుతారు. మోదకొండమ్మగా పేరుగాంచిన అమ్మవారి పేరులో మోద, కొండ, అమ్మ అనే పదాల కలయికే మోదకొండమ్మగా సార్థకమయిందని చెబుతుంటారు. అరణ్య ప్రాంతవాసుల కష్టాలను తీరుస్తూ అందరికి ఆమోదంగా అమ్మవారు ఉండటంతో 'మోదదా'ను, కొండపై వెలసినందున 'కొండ'గాను, అందరితో అమ్మగా పిలువబడుతున్నందున అమ్మవారికి శ్రీమోదకొండమ్మగా నామకరణం సార్ధయమయింది. అమ్మవారు ఇప్పటికీ ఈ ప్రాంతంలో 'పులి' రూపంలో సంచరిస్తుందని గిరిజనులు విశ్వసిస్తుంటారు.మన్యప్రాంతంలో నిజమయిన పులులు తిరుగుతుండడంతో అమ్మవారిని ఎవ్వరూ గుర్తించలేదని అప్పట్లో పూర్వీకుల ప్రచారంలో ఉండేది. ఒక వేళ అమ్మవారు పులి రూపంలో తిరుగుతున్నప్పుడు ఏ వ్యక్తికి ఎదురైన ఎటువంటి హాని తల పెట్టదని నమ్మకంతో ఉంటారు. ఇటువంటి సందర్భాలుకూడా ఎన్నో సార్లు ఈ ప్రాంతంలో ఎదురయ్యాయని అనుభవజ్ఞులు చెబుతుంటారు. సముద్ర మట్టానికి 3,600 అడుగుల ఎత్తున ఉన్న పాడేరు ప్రాంతానికి ఘాట్ రోడ్డు నిర్మించడంలో శ్రీమోదకొండమ్మ అమ్మవారి దయా దాక్షిణ్యాలే కారణమని ఈ ప్రాంతీయుల ప్రగాఢ విశ్వాసం. ఎంతో చరిత్ర కలిగిన శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలను 1984 సంవత్సరం నుంచి ప్రతి ఏటా వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్, మే నెలలో మూడు రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు ఈ ఏడాది జూన్ 9,10,11 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, ఆలయ కమిటీ,ఉత్సవ కమిటీ అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. మొదటి రోజు ఆదివారం అమ్మవారి ఆలయం నుండి తల్లి ఘటాన్ని,ఉత్సవ విగ్రహాన్ని,పాదాలను,డప్పు వాయిద్యాలతో మందుగుండు సామాగ్రి కాల్పుతూ భారీ ఊరేగింపుగా మెయిన్ రోడ్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సతకం పట్టు వద్దకు తీసుకు వచ్చి ప్రతిష్టించడంతో అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమవుతాయి. ఈ మూడు రోజులపాటు ఘటాలను మాడక డప్పులతో గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు.చివరి రోజు(మంగళ వారం) ఘటాలను, ఉత్సవ విగ్రహాన్ని,అమ్మవారి పాదాలను ఊరేగింపుగా ఆలయానికి తీసుకు వచ్చి యథాస్థానంలో వుంచుతారు. అమ్మవారి జాతర మహోత్సవానికి తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతో పాటు ఒరిస్సాలోని కోరాపుట్, మల్కన్‌గిరి డివిజనల నుండి కూడా పెద్ద ఎత్తున ప్రజలు హాజరై అమ్మవారి దర్శనం చేసుకుంటారు. మన్య సంరక్షిణి శ్రీమోదకొండమ్మ తల్లీ నీకు నీరాజనాలు..అందుకో కోటి దండాలు అంటూ భక్తులు ప్రస్తుతించే తీరు అందరిని ఆకర్షిస్తుంది.చివరి రోజైన అమ్మవారి అనుపు ఉత్సవాల్లో భారీ ఊరేగింపుతో పాటు నేవేపేటులా, భారీ మందుగుండు సామాగ్రి కాల్చు్తూ అమ్మవారి ఆలయంలో ఘటాలను ఉంచి ఉత్సవాలకు ముగింపు పలుకుతారు.అమ్మవారి జాతర మహోత్సవాలను టిడిపి,వైసిపి ప్రభుత్వాలు ప్రభుత్వ జాతరగా ప్రకటించిన నాటి నుండి ఉత్సవాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం అలాగే ఉత్సవాలకు టిటిడి నుండి పట్టువస్త్రాలు సమర్పించే కార్యక్రమాలు యధావిధిగా జరుగుతాయి.అయితే కొత్తప్రభుత్వం కొలువుదీరనున్న సందర్భంగా ఈ ఏడాది నిధులు మంజూరు కావలసి ఉంది.ఉత్సవాలకు పలు సాంస్కృతిక సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించడంతో పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి ఉత్సవాలకు రాష్ట్ర వ్యాప్తంగా మరింత ఖ్యాతితో పాటు ప్రచారంలోకి వచ్చింది.దీంతో పాడేరు శ్రీ మోదకొండమ్మ ఉత్సవాలకు ఖ్యాతి రావడమే కాకుండా లక్షలాది మంది భక్తులు మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలు హాజరై విజయవంతం చేస్తారు.

## వీసీ ప్రసాద్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలి

**విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త**

ఏయూ వీసీ వెంటనే రాజీనామా చేయాలి అని ఏయూ వీసీ వైకాపా ప్రతినిధిగా పనిచేశారు అనేక అక్రమాలకు ఆరాచకాలకు పాటుపడ్డారు వీసీ చేసిన అవినీతి అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలి ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజు గౌడ్ యాత డిమాండ్ చేశారు. ఏపీ పూర్వ వైభవం ప్రజాస్వామ్య పద్ధతి మరల రావాలని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఏయూ విద్యార్థి నాయకుడు రాజుగౌడ్ యాత పెదవాల్తేరు లోని సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఏయూ వీసీ ప్రసాద్‌రెడ్డి గడిచిన ఐదు సంవత్సరాలు నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పూర్తిగా ఆపేశారు. 19ఏళ్లలోను ఎత్తివేసి విద్యార్థులను చదువుకు దూరం చేశారు. బోధన బోధ నేతర సిబ్బందిని అనేక రకాలుగా ఇబ్బందులు పెడుతూ ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి వేల రూపాయలు జరిమానాలు వేశారు. ప్రజలు వీసీకి వ్యాసాలు పోయారు. బోధనేతర సిబ్బంది రోజు కూలీగా 300కు 400కు గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లను క్రమబద్ధీకరణ చేయకుండా క్రమబద్ధీకరణ చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకొని మోసగించి రోడ్డున పడేశారు నచ్చినవారికి అర్హత లేకపోయినా అధ్యాపకుల నియమకాలు చేశారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి కాగానే వీటిపైన తగు చర్యలు తీసుకుని ఏయూని ఊపిరి పోయాలని కూటమి పెద్దలను కోరారు. కార్యక్రమంలో బీసీ ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కోసూరి శ్రీనివాసరావు యువతక విద్యార్థి నాయకులు సిద్దార్థ రాయి, తదితరులు పాల్గొన్నారు.

## వంశీకి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, కూటమి శ్రేణులు



**విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త**

దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి శుభాకాం క్షలు తెలియజేయడానికి నియోజకవర్గ ప్రజానీకంతో పాటు ఉమ్మడి విశాఖలో వివిధ ప్రాంతాల నుంచి భారీగా కూటమి శ్రేణులు, అభిమానులు శనివారం తరలివచ్చారు. దీంతో శివాజీ పాలెంలోని క్యాంప్ కార్యాల యం అభిమానులతో సం దడిగా కనిపించింది. ఈ సంద ర్భంగా పలువురు అభిమాను లు కేక్ కట్ చేయించారు. అలాగే వివిధ శాఖల ఉన్నతాధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటమెరుగని వీరుడు గంటా శ్రీనివాసరావు

**ఆనందపురం, జూన్ 8, ప్రభాతవార్త**


రాజకీయ కురుక్షేత్రంలో ఓటమెరుగని శూరుడు ప్రత్యర్థుల తాటాకు చప్పుళ్ళుకు చెదరని వీరుడు విజయపరంపరను కోనాసాగిస్తూ దూసుకుపోతున్న అసాధ్యుడు ఆయనే మన భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తన రాజకీయ చరిత్రలో ఏనాడు అపజయాన్ని చూడని ఆయన ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో భీమిలి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ సాధించి రాష్ట్రములో నే రెండో స్థానంలో నిలిచి రికార్డు సృష్టించారు భీమిలి నియోజకవర్గంలో ఇంత వరకూ కానీ భవిష్యత్తులో ఇంత వరకూ కానీ భవిష్యత్తులో కూడా ఎవరు సాధించలేనట్టు 92,401 ఓట్ల భారీ మెజార్టీని సాధించి కొత్త రికార్డును నెలకొల్పారు. కాగా గంటా శ్రీనివాసరావు ఆఖరి దశలో టిడిపి టికెట్ ఖరారు చేయడం ఆయనభీమిలి నియోజకవర్గానికి ఐదేళ్లపాటు దూరంగా ఉండడంతో తమ విజయం నల్లేరు పైన నడకేనని ప్రత్యర్థులు సంబరపడ్డారు కానీ ఆయన అందరి అంచనాలను తలకిందులు చేసి కౌంటింగ్ రోజున మొదట రౌండ్ నుంచి మెజార్టీతో దూసుకుపోయి చరిత్ర సృష్టించి తన సత్తా చాటారు. రాష్ట్ర మంత్రిగా రెండుసార్లు పనిచేసిన అపార అనుభవం భీమిలి నియోజకవర్గం లో గతంలో ఆయన చేసిన అభివృద్ధి పార్టీ నాయకులు కార్యకర్తలు పట్ల ఆయనకున్న నిబద్ధత ఆయన విజయానికి ఎంతగానో దోహదపడ్డాయిని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. కౌంటింగ్‌లో 26 రౌండ్లకు గాను 10రౌండ్లు 4000కి పై బడి మెజార్టీతోను మరో 10రౌండ్లలో 2వేలు పైబడి ఓట్ల ఆధిక్యంతో ఆయన తన సత్తా చాటారు. గంటా శ్రీనివాసరావు మొట్టమొదటి సారిగా అనకాపల్లి నుంచి రాజకీయ ఆరంగ్రేటం చేసి రాజకీయ ఉద్దండుడు గుడివాడ గురునాధరావుపై విజయం సాధించారు. అనంతరం 2004లో చోడవరం నుంచి 2009లో అనకాపల్లి నుంచి 2014లో భీమిలి నుంచి 2019లో విశాఖ ఉత్తర నుంచి మరలా 2024లో భీమిలి నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2014లో భీమిలి నుంచి పోటీ చేసిన గంటా శ్రీనివాసరావుకు 37వేల 186 ఓట్లు మెజార్టీ లభించగా పదేళ్ల అనంతరం మరలా ఆయన భీమిలి నురంచే పోటీ చేసి 92,401 ఓట్లు మెజార్టీ సాధించడం గమనార్హం రాష్ట్రంలోనే మెజార్టీతో రెండువ స్థానం సాధించడంతో గంటా శ్రీనివాసరావుకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం ఖాయం అనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి.

## ఎదురెదురుగా రెండు బైకులు ఢీ.. ఒకరి మృతి

**ఆరిలోవ, జూన్ 8, ప్రభాతవార్త**

ధారపాలెం బీఆర్‌టీఎస్ రోడ్డులో శనివారం సాయంత్రం ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొనిన ఘటనలో ఒకరు మృతిచెందారు. ఆరిలోవ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మారికవలసకు చెందిన పొట్నూరు కిషోర్ (42) అనే వ్యక్తి ప్రతి రోజు షాపులకు వెళ్ళి కావల్సిన సామాగ్రిని సరఫరా చేస్తూ జీవనం సాగించేవాడు. రోజువారి లాగే శనివారం షాపులకు వెళ్తున్న కిషోర్ దారపాలెం బీఆర్‌టీఎస్ ఎమర్జెన్సీ రోడ్డులో ఎదురుగా మరో బైకు ఢీకొనడంతో తలకి బలమైన గాయమయింది. దీంతో కిషోర్ అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో మరో యువకుడు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ కేసు సిఐ గోవిందరావు ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కళాశాల స్వయం ప్రతిపత్తి పై రెండు రోజుల అవగాహన సదస్సు




**గాజువాక,జూన్ 8,ప్రభాతవార్త**

మల్కాపురం సెయింట్ ఆన్స్ డిగ్రీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయం ప్రతిపత్తి హోదా ఇచ్చిన సందర్భంగా ఈ నెల 8,9వ తేదీలలో కళాశాల స్వయం ప్రతిపత్తిపై రెండు రోజుల వర్క్ షాపును నిర్వహిస్తున్నారు. ఈ వర్క్ షాప్‌లో ప్రధాన వక్తగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ ఎకడమిక్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరంగం మాథ్యూ పాల్గొని, ప్రసంగిస్తూ నూతన విద్యా విధానం ప్రకారం ప్రతి ఒక్క కళాశాల క్రమక్రమంగా పనితీరులో నాణ్యతను ప్రదర్శిస్తూ, స్వయం ప్రతిపత్తిని పొందాలని అన్నారు. విశాఖ పారిశ్రామిక ప్రాంతంలో సెయింట్ ఆన్స్ కళాశాల స్వయం ప్రతిపత్తి పొందిన మొదటి కళాశాల అనీ, ఈ విజయం వెనక యాజమాన్యం, అధ్యాపకుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. అనంతరం స్వయం ప్రతిపత్తి విధానాలను,అకడమిక్ కౌన్సిల్, బోర్డ్ ఆఫ్ స్టడీస్, గవర్నింగ్ బాడీ గురించి ఆయన సవివరంగా తెలిపారు. ఈ వర్క్ షాప్‌లో సెయింట్ ఆన్స్ కళాశాల యాజమాన్య సభ్యులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏపి స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ -2024 పోటీలు ప్రారంభం

**గాజువాక,జూన్ 8,ప్రభాతవార్త**



థర్డ్ ఏపీ స్టేట్ డెడ్లిస్ట్ ఛాంపియన్ షిప్ 2024, ఫోర్త్ ఏపి స్టేట్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 2024, సిక్స్త్ ఏపీ స్టేట్ బెంచ్ ప్రెష్ ఛాంపియన్‌షిప్ 2024 పోటీలను ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు అండీ బోయిన అప్పారావు మరలా భాస్కరరావు ఆధ్వర్యంలో ఈనెల 8, 9 తేదీలలో సిడబ్ల్యుసి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ హైకోర్టు న్యాయవాది ఆంధ్ర రాష్ట్ర యాత సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అండి బోయిన లక్ష్మి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అతిథులుగా ప్రసాద్ గుడాల దుర్గా శ్రీలత పాల్గొన్నారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు సబ్ జూనియర్స్, జూనియర్స్ సీనియర్స్ మాస్టర్ క్యాటగిరిలో వివిధ విభాగాలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ మెడల్స్‌తో పాటుగా సర్టిఫికెట్ ప్రధానం జరుగుతుందని, స్టేట్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను నేషనల్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి పేర్ల సత్యారావు కోదండరావ్, వి.అప్పారావు, రంజాన్, సిహెచ్ అప్పలరాజు, రాంబాబు, శ్రీను, రామలక్ష్మి, విజయలక్ష్మి, రమేష్, సత్యనారాయణ, వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఇంటెర్న్‌షిప్ విద్యార్థులకు సర్టిఫికెట్ ప్రదానోత్సవం

**పాడేరు, జూన్8, ప్రభాతవార్త**



ఎస్‌విఎం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ ఆధ్వర్యంలో సెండ్ జోసఫ్ ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ విద్యార్థులకు షాట్ టర్న్ ఇంటెన్సీ షిప్ 180 గంటల్లో ఉద్యోగం నైపుణ్యం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ధైర్యంగా మాట్లాడటం నేర్చుకున్నామని రైతులకు ఏ విధంగా మమేకం అవ్వాలో తెలిపారని ముఖ్యంగా రైతులతో ఓపికగా ఎలా మాట్లాడలో నేర్చుకున్నామని అన్నారు. సంస్థ చైర్మన్ డా.కె.సింహాచలం మాట్లాడుతూ సుమారు 50 మంది విద్యార్థులకు కంపెనీ మేనేజ్‌మెంట్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ మార్కెట్, మార్కెటింగ్, యుజిసి నాన్స్ రూల్ ప్రకారంగా శిక్షణను ఇచ్చామన్నారు. ఈ శిక్షణ ద్వారా డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు జాబ్ స్కిల్స్ ఎంతో దోహద పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా సంస్థ సీఈవో సురేష్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్నిటీ తీసుకున్న విద్యార్థులకు మా సంస్థ ఎప్పుడు సహాయపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్‌ను కలిసిన బోడపాటి..



**నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్‌ని మర్యాదపూర్వకంగా విజయవాడ పార్టీ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపిన అనంతరం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ లోకేష్‌ను ఘనంగా సత్కరించారు. కృషి చేసిన ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటాదని లోకేష్ శివదత్తతో అన్నారు.

## ఉపమాక వెంకన్నను దర్శించుకున్న జిల్లా వైద్యశాఖ అధికారి

**నక్కపల్లి, జూన్ 7, ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా వైద్య శాఖ అధికారి బాలాజీ కుటుంబ సభ్యులతో కలిసి ఉపమాక వెంకటేశ్వర స్వామిని దర్శించు కున్నారు. ప్రత్యేక పూజలు అనంతరం బాలాజీ దంపతులకు ప్రధాన పూజారి గొట్టుముక్కల ప్రసాదాచార్యులు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి..



**నక్కపల్లి, జూన్ 8, ప్రభాతవార్త**

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వద్ద శుక్రవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖపట్నం నుంచి రాజానగరం వెళ్తున్న లారీ వడ్డీ మెట్ట వద్ద ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బీహార్ రాష్ట్రం గౌందాపూర్ జిల్లా దర్యాప్తులకు చెందిన కౌసిల్ కుమార్(22) అక్కడక్కడ మృతి చెందాడు. ఏఎస్ఐ రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీవీఎంసీ ఫస్ట్ డివిజన్లో తెలుగుదేశం పార్టీ విజయోత్సవ ర్యాలీ

**భీముని పట్నం, జూన్ 8, ప్రభాతవార్త**



ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు రాష్ట్రంలోనే మెజార్టీలో రెండవ స్థానం వచ్చిన సందర్భంగా ఫస్ట్ డివిజన్ మెజార్టీ వచ్చిన సందర్భంగా తగరపువలసలో జీవీఎంసీ ఫస్ట్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు అధ్యక్షతన తెలుగు యువత అధ్యక్షుడు గరే సదానంద ఆధ్వర్యంలో భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీ జరిగింది పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అన్నగారు అభిమానులు నందమూరి వంశం అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సరాలని జయప్రదం చేశారు.

## అనంతపద్మనాభ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ రఘువర్మ

**భీమునిపట్నం, జూన్ 8, ప్రభాతవార్త**



పద్మనాభ మండలం పద్మనాభం గ్రామంలో వెలిసిన శ్రీ అనంత పద్మనాభ స్వామి వారిని శనివారం ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ పెద్దలు పాకలపాటి రఘువర్మ దర్శించుకొనుట జరిగినది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అనంత స్వామి వారి తీర్థప్రసాదాలను రఘువర్మకు అందజేశారు. పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మి నాయుడు వారికి శాలువాతో సత్కరించి వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు చేపించి శ్రీశ్రీశ్రీ అనంత పద్మనాభ స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపి బాబు మాజీ జెడ్పీటీసీ కశిరెడ్డి దామోదరరావు మాజీ మండల అధ్యక్షులు పుప్పాల రమణ అప్పారావు బీజేపీ నాయకులు హంస మహేష్, భీమిలి నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు కంటుబోతు సుమంత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## యూజేఎఫ్ హ్యాండ్ బుక్ ఆవిష్కరణ

**అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర జర్నలిస్ట్స్ ఫ్రంట్ 2024-25 హ్యాండ్ బుక్‌ను శనివారం నర్సీపట్నంలో ఆవిష్కరించారు. కొయ్యూరు, గొలుగొండ, నర్సీపట్నం, మాకవరపుపాలెం, నాతవరం మండల జర్నలిస్టులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ముందుగా ఈనాడు దినపత్రిక అధిపతి మృతికి సంతాపం తెలిపి నివాళులు అర్పించారు. యూజేఎఫ్ అధ్యక్షులు డాక్టర్ ఎం.ఆర్.ఎన్ వర్మ మాట్లాడుతూ తెలుగు జర్నలిజంలో ప్రత్యేక ఒరవడిని సృష్టించిన ఘనత రామోజీ రావుకి దక్కుతుందన్నారు. ఈనాడు జర్నలిజం స్కూల్ ద్వారా ఎంతోమంది ఉత్తమ జర్నలిస్టులు తయారయ్యారు. హ్యాండ్ బుక్‌లో ఆరు జిల్లాల జర్నలిస్టుల ఫోన్ నంబర్లను, ఉత్తరాంధ్ర విలువైన సమాచారాన్ని పొందుపరచడం జరిగిందన్నారు. జర్నలిస్టుల సహకారంతో యూజేఎఫ్ కార్యక్రమాలను మరింత ముమ్మరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు వేణు, వెంకటేశ్వరరావు మాస్టరు శంకర్, సీపీఐ నాయకులు బాలేపల్లి వెంకటరమణ, మాకిరెడ్డి రామానాయుడు, సూరిబాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదివేల మందికి భారీ అన్న సమారాధన



**అనకాపల్లి, జూన్ 8, ప్రభాతవార్త**

జాతీయ రహదారిపై తోటాడ జంక్షన్ వద్ద శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద శనివారం పదివేల మందికి భారీ అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ప్రతి ఏడాది ఈ ఆలయం వద్ద భారీ స్థాయిలో ఆలయ కమిటీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తుంది. అయితే గత వారం హన్‌మాన్ జయంతి సందర్భంగా ఈ భారీ అన్న సమారాధన జరగాల్సి ఉంది. కానీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో వాయిదా పడింది. ఈ అన్న సమారాధన కార్యక్రమంకు గవరపాలెం, పట్టణ ప్రాంతం, నాగులాపల్లి, ఉమ్మలాడ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆలయం వద్ద తప్పెడుగుళ్ళు, సాము గరిడీలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## అనంతగిరిలో ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం

**రాజవొమ్మంగి, జూన్ 8, ప్రభాతవార్త**

అనంతగిరిలో శనివారం ప్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. లాగరాయి పిహెచ్‌సి డా.కె.ఉషశ్రీ 45 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. డా.కె.ఉషశ్రీ, యం.యల్.హెచ్.పి భాగ్యలక్ష్మి, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్,ఏఎన్‌ఎం వరహాలు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సచివాలయాల్లో పందికొక్కులు

**చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రటరీలు -పుట్టగొడుగుల్లా వెలుస్తున్న అక్రమ నిర్మాణాల వెనుక సూత్రదారులు -టౌన్ ప్లానింగ్ అధికారుల కనుసన్నల్లోనే అమ్యామ్యాయాల వ్యవహారాలు -జీవీఎంసీ కమిషనర్, సీసీపీ దృష్టి సారించాల్సిందే**

**(విశాఖపట్నం - ప్రభాతవార్త)**

అవినీతి రహిత, పారదర్శక పాలన కోసం ఏర్పాటు చేశామని గత ప్రభుత్వం చెప్పినవన్నీ గొప్పలుగా మిగిలిపోయాయి. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే సచివాలయ వ్యవస్థ ఇందుకు భిన్నంగా ఉంది. రెవెన్యూ, పురపాలక, విద్యుత్తు, పోలీస్ శాఖల్లోనే ఎక్కువగా కనిపించే లంచాల జాడ్యం సచివాలయాలకూ పాకడంతో సదరు ఉద్యోగులకు అవినీతి వైరస్ సోకింది. సచివాలయాల్లో అడ్మిన్‌తో పాటుగా 11 విభాగాలకు సెక్రెటరీలు ఉంటారు. వారిలో అడ్మిన్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటరీ, కార్యదర్శులు కీలకంగా వ్యవహరిస్తుంటారు. వీరిలో మళ్ళీ టౌన్ ప్లానింగ్ విభాగం అత్యంత కీలకమని చెప్పొచ్చు. ఈ విభాగంలో పవిచేసే కార్యదర్శులు భవన నిర్మాణాల విషయంలో కీరోల్ పోషిస్తారు. నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు రావడంలో వీళ్లదే హవాగా నడుస్తుంది. దీంతో అనధికారిక భవనాల విషయంలో చేతివాటం ప్రదర్శించే ప్లానింగ్ సెక్రటరీలే అధికంగా ఉన్నారని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే ఇళ్లు, ఖాళీ స్థలాల పన్నుల విషయంలో అడ్మిన్లు, రెవెన్యూ సేవలకు సంబంధిత కార్యదర్శులు వారి పరిధిలోని అధికారుల పేర్లు చెప్పి ఈ సంస్కృతికి తెర తీస్తున్నారు.

**అక్రమ నిర్మాణాల వ్యవహారాల్లో చక్రం తిప్పుతున్న ప్లానింగ్ సెక్రెటరీలు..**

సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు అక్రమ నిర్మాణాల వ్యవహారాల్లో చక్రం తిప్పుతున్నారు. జీవిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారుల పర్యవేక్షణలో విధులు నిర్వహించే ప్లానింగ్ సెక్రెట్రరీలు లంచాల కోసం ప్రజలను పీడిస్తున్నట్టు సర్వత్రా ఆరోపణలు లేకపోలేదు. జీవీఎంసీ పరిధిలోని దాదాపు అన్నీ వార్డులలో ఉన్న ప్లానింగ్ సెక్రటరీలు అవినీతి కూపంలో మునిగిపోయారని ప్రజలు విమర్శిస్తున్నారు. ముఖ్యంగా జోన్-2 పరిధిలో పనిచేసే కొందరు ప్లానింగ్ సెక్రటరీలు ఈ వరుసలో ముందు ఉంటారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జోన్ -2 పరిధిలో 39వ సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ చక్రం తిప్పడంలో ప్రధమ స్థానంలో ఉంటారని సర్వత్రా అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ ఏసిపికి సదరు ప్లానింగ్ సెక్రెటరీ వ్యక్తిగత ఉద్యోగిగా సేవలందిస్తునట్టు ప్రచారం జరుగుతుంది. చిన్న పాటి నిర్మాణం నుండి పెద్ద పెద్ద అపార్ట్మెంట్స్ కు సంబంధించిన ప్లాన్స్ అప్రూవల్ చేయాలంటే సదరు 39వ సచివాలయ ప్లానింగ్ సెక్రెటరీనే నడిపిస్తారని సంభందిత విభాగంలోని వల్లే చర్చించుకుంటున్నారు. క్యాష్ కొడితేనే ప్యాన్స్ అప్రూవల్ అవుతాయని..! లేకపోతే రోజుల తరబడి పెండింగ్‌లో పెడతారని అనేక మంది బాధితులు ఆరోపించారు. జోన్-2 టౌన్ ప్లానింగ్ ఏసీపీ రాజకీయ పరపతితో పోస్టింగ్ తెచ్చుకోవడంతో ఉన్నతాధికారులు కూడా సదరు అధికారిని టచ్ చేసిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు. అలంటి అధికారి దగ్గర రైట్ హ్యాండ్ గా ఉండే ప్లానింగ్ సెక్రెటరీ చక్రం కాకుండా ఇంకేమి తిప్పుతాడని సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

ఈయన పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవే లేదని, పుట్టగొడుగుల్లా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్న అమ్యామ్యాయాల మత్తులో జోగుతున్నారే తప్పా చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తూయన్నారు. అలాగే ఇదే జోన్-2 పరిధిలోని మరో ప్లానింగ్ సెక్రెటరీ కూడా చేతివాటం ప్రదర్శించడంలో ఆరితేరినట్టు విమర్శలు ఉండనే ఉన్నాయి. అయ్యగారి పరిధిలో వందల్లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ఉలకరు. పలికారని ప్రజలు అంటున్నారు. మధురవాడ ఉజ్వల ఆసుపత్రి దరి రాజమండ్రి సిల్క్ హౌయిస్ వెనుకన అక్రమ నిర్మాణం జరుగుతున్నా చీరలు ఉండవు. అలాగే చంద్రంపాలెం హైస్కూల్‌కు ఆనుకొని మరో అక్రమ నిర్మాణము జరుగుతున్న అటు వైపు కన్నెత్తి చూడరని సదరు ప్లానింగ్ సెక్రెటరీపై ఆరోపణలు వినిపిస్తున్నాయి. సచివాలయంలో పేరుకుపోయిన అవినీతిని ఉన్నతాధికారులు ఎప్పుడు గుర్తించి ప్రక్షాళన చేస్తారో వేచి కధలే తప్పా ఎవరేం చేయలేరని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు.

# నీట్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి సత్కారం

## ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ లిమిటెడ్ సంస్థలో విజయోత్సవ సంబరాలు



విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

ఇటీవల విడుదలైన నీట్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన ఆకాష్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ విద్యార్థులను సంస్థ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. 696మార్కులు సాధించిన 2519ర్యాంకును సాధించిన సత్యశ్రీ సహా 32మంది విద్యార్థులను తెల్లకోటు పుష్పగుచ్ఛం మెమెంటో, పూలదండలతో సత్కరించారు. ఈసందర్భంగా విద్యాసంస్థల డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి ఎస్ మూర్తి మాట్లాడు తూ దేశంలో అత్యున్నత ర్యాంకులు సాధించడంలో ఆకాశ్ విద్యార్థులు ముందంజలో ఉందన్నారు. ఆల్‌ఇండియా లెవెల్‌లో 20ఉత్తమ ర్యాంకులు సాధించి తమ ప్రతిభను నిరూపించు కున్నారని తెలిపారు. విశాఖలో 13మంది విద్యార్థులు పదివేలలోపు ర్యాంకులు సాదించి సమస్త ప్రతిష్టను నిలబె ట్టారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు ఫ్యాకల్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళ తాళాల మధ్య డ్యాన్సులతో ఉత్సాహంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. సమస్త ప్రతినిధులు, లక్ష్మీనారాయణ, అసిస్టెంట్ డైరెక్టర్ ఈశ్వరీ ప్రసాద్, సేల్స్ నిశాంత్ మిశ్రా బ్రాంచ్ హెడ్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి సహస్ర తులసి పూజలు

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త



శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించు సహస్ర తులసి పూజ శనివారం ఉదయం 9గంటలకు నిర్వహించబడినది. ఈసేవలో ఉభయదాతలు పాల్గొన్నారు. ఈపూజ రుసుము 1500/- పై ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొత్తరోడ్డులో గల అకౌంట్ నెం. 060810011006691, ఐఎఫ్ఎస్ కోడ్ యువిఐఎన్ఓ806081లో చెల్లించవచ్చును ఇతర వివరాలకు 0891-2566514, 8985515989నెంబర్లలో సంప్రదించాలని దేవాలయం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

# బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 12న సంఝౌతా దినోత్సవం

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం నాడు దేశవ్యాప్తంగా ఉన్న తమ అన్ని శాఖలు/జోన్‌లు, ఎఫ్‌జిఎంల వద్ద ఒన్ టైం సెటిల్‌మెంట్ (ఓటిఎస్) క్రింద ఋణగ్రహీతల ఎన్‌పిఏ ఋణఖాతాలను సెటిల్ చేయడానికి సంఝౌతా దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. సంఝౌతా దినోత్సవం ప్రత్యేకంగా ఋణగ్రహీతల వ్యాపారం, వైద్యపరిస్థితి లేదా మరేదైనా నిజమైన కారణాల వల్ల వారి ఋణాన్ని సకాలంలో తిరిగి చెల్లించలేని ఎన్‌పిఏ ఋణగ్రహీతల కోసం రూపొందించబడింది. మా బ్యాంక్ చిన్న విలువ కలిగిన ఖాతాలు మధ్యస్థ విలువ కలిగిన ఋణఖాతాలను సెటిల్ చేయడానికి ప్రత్యేక, మంచి తగ్గింపులు అందించబడతాయి. ఈనెల 12న సంఝౌతా రోజున ఎన్‌పిఏ లోన్ ఖాతాలను సెటిల్ చేయడం ద్వారా ఈ సువర్ణ అవకాశాన్ని పొందేందుకు సంఝౌతా రోజున ఎన్‌పిఏ ఖాతాలు కలిగిన ఋణగ్రహీతలు అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నాము అని ఒక ప్రకటనలో తెలిపారు.

# గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, జూన్ 8, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్ బెంగళూరు ప్రాంగణలలో 2024, 2025 విద్యాసంవత్సరానికి గాను పిహెచ్‌డి ప్రశేశాలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గీతం రీసెర్చి అండ్ డవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ సత్యనారాయణ వి నందూరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ సైన్స్ ఫార్మశీ, మేనేజ్‌మెంట్‌లా సామాజిక శాస్త్ర విభాగాలలో పిహెచ్‌డి ఫుల్‌టైమ్ ప్రవేశాలకు గీతం రీసెర్చి ఎంట్రన్స్ టెస్ట్ (గ్రేట్)ను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రవేశపరీక్షలో లభించే మార్కుల ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను నిర్వహించి అర్హులైన వారికి ప్రవేశం కల్పిస్తామన్నారు. ఆసక్తి గల వారు గీతం వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకుని జూలై 14వ తేదీల్లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాల్సిందిగా సూచించారు.

### ఎమ్‌వివిఎస్ మూర్తి రీసెర్చి ఫెలోషిప్:

గీతంలో పిహెచ్‌డి ప్రవేశాలను పొందిన వారిలో ప్రతిభ గల వారిని ఎంపిక చేసి వారికి నెలకు రూ.40వేల చొప్పున డాక్టర్ ఎమ్ వి వి ఎస్ మూర్తి ఎక్స్‌లెన్స్ రీసెర్చి ఫెలోషిప్‌ను మూడేళ్ల పాటు అందజేస్తామని తెలిపారు. అలాగే గీతం జూనియర్ ఫెలోషిప్ కింద నెలకు రూ. 25వేల రూపాయలను పరిశోధన కాలంలో అందిస్తామని తెలిపారు.

# స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు దేశ ప్రయోజకులుగా ఎదగాలి

జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త



భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు దేశ ప్రయోజకులుగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎపిఎస్సీ పిసిఆర్) సభ్యులు గొండుసీతారాం అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్, పచ్మమరహిలోగల భారత్‌స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించిన నేషనల్ అడ్వంచర్ ప్రోగ్రాంలో పాల్గొని శిక్షణ విజయవంతంచేసుకుని నగరానికిచేరుకున్న వివిధ పాఠశాలల విద్యార్థులకు శనివారం మద్దిలపాలెంలో జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎపిఎస్సీపిసిఆర్ సభ్యులు గొండుసీతారాం మాట్లాడుతూ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ దేశంలో జాతీయ శిక్షణ తోపాటు ప్రతిభాపాటవాలు కల్పిన సంస్థ అన్నారు. దీనికి నగరానికిచెందిన వాజాత్ ఇంగ్లీస్ మీడియం స్కూల్, సుజాతనగర్ డివిఎ పాఠశాల విద్యార్థులు ఈ శిక్షణలో పాల్గొనేలా ప్రోత్సహించిన స్కూలు యాజమాన్యాన్ని, వారి తల్లిదండ్రులను అభినందిస్తున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ పొందడం వల్ల వారికి ఉద్యోగ రంగాల్లో కొంత శాతం రిజర్వేషన్లు పొందవచ్చనని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. ఈకార్యక్రమంలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విశాఖ జిల్లా కార్యదర్శి దాసరి వేణుగోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ మారుపిల్లివిజయ్‌కుమార్, చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ సెంటర్ ఫోరం విశాఖ నగర కార్యదర్శి కె.కల్యాణ, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా అయ్యప్పస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం

జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త



దాబాగార్డెన్స్‌లో గల శ్రీశరామకృష్ణ దేవాలయంలో గల ఉపాలయంలో వేంచేసిఉన్న శ్రీఅయ్యప్పస్వామి ఆలయ 13వ వార్షికోత్సవం అత్యంత వైభవంగా శనివారం జరిగింది. ఆలయ ఇఒ. జీవిరమా బాయి సహకారంతో ఆలయ అర్చకులు జి.భార్గవ శర్మ నేతృత్వంలో వైదికంగా సాంప్రదాయంలో మంగళధ్వని వేదమంత్రాలతో వివిధ నదీజలాలు, తదితర సుగంధ ద్రవ్యాలతో గ్రంధి రాజేష్ రమా దంపతులతో పూజలు నిర్వహించారు. శ్రీస్వామి వారి నిగ్రహాన్ని సుందరంగా అలంకరించి అష్టోత్తర అర్చన జరిపి ధూపదీపనైవేద్య దశ విధహారతులు మంత్రపుష్పములు సమర్పించారు. ఈకార్యక్రమంలో గురుస్వామివివిఎస్ మూర్తి, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవిరామశేఖర్, నాగదుర్గారావు, శారదా దంపతులు, రమణారెడ్డి, ఎస్.సోమరాజు ఆలయ సిబ్బందిభక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారికి తీర్థప్రసాదాలు అందజేసారు.

# ఆశ్రమ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

## కొయ్యూరు గి.సం.ఆశ్రమోన్నత పాఠశాల-1 హెచ్ఎం ఎస్‌బివిమూర్తి



కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త

2024-25 విద్యాసంవత్సరానికి సంబంధించి కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమోన్నతపాఠశాల-1లో మూడవతరగతి నుండి తొమ్మిదోతరగతి వరకు విద్యార్థుల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్‌బివి మూర్తి ఒకప్రకటనలో తెలిపారు. పాఠశాలలో 3వ తరగతిలో 40సీట్లు, 4వ తరగతిలో 20సీట్లు, 5వ తరగతిలో 16సీట్లు, 6వ తరగతిలో 39సీట్లు, 7వ తరగతిలో 28సీట్లు, 9వ తరగతిలో 17సీట్లు ఖాళీగా ఉన్నట్లు హెచ్ఎం వివరించారు. పాఠశాలలో తొమ్మిది, పది తరగతులకు సంబంధించి ప్రత్యేకంగా ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, బ్యాంకింగ్ అండ్ ఇన్సూరెన్సు తదితర ఒకేషనల్ కోర్సులున్నాయని ప్రత్యేక శిక్షణనిచ్చి వచ్చేతరగతి అనంతరం స్వయంఉపాధి కల్పనకు తోడ్పాటునందించనున్నట్టు హెచ్ఎం వివరించారు. ఆసక్తిగల విద్యార్థులు పూర్తి వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని హెచ్ఎం ఎస్‌బివి మూర్తి తెలిపారు.

# వరదల సమయంలో మెరుగైన వైద్యసేవలకు ముందస్తుగా సిద్ధంగా ఉండాలి...!

## కోతులగుట్ట హెల్త్ సెంటర్ వైద్యాధికారులతో డిసిహెచ్ఎస్ డాక్టర్ కృష్ణారావు

కూనవరం, జూన్ 8, ప్రభాతవార్త



రానున్న గోదావరి వరదలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, ఇందుకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ కృష్ణారావు వైద్యులకు ఆదేశించారు. కూనవరం మండలం కోతులగుట్ట వద్ద నున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను శనివారం రోజున ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలు సమయంలో ప్రజలకు వైద్య పరంగా ఏ విధమైన ఇబ్బందులు లేకుండా వైద్య సేవలందించాలని అత్యవసరమైన మందులను ఏర్పాటు చేసుకో వాలని అన్నారు. వరదల సమయంలో అదనంగా వైద్యాధికారులతో పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే రోగులకు కావాల్సిన వసతులను ముందుగానే ఏర్పాటు చేసుకోవాలని సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌బాబుకు సూచించారు. వరదల సమయంలో విద్యుత్ అంతరాయం ఉంటుందని జనరేటర్‌ను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. జనరేటర్‌కు కావాల్సిన డీజీల్ సిద్ధంగా ఉంచుకోవాలని కూడా అన్నారు. అనంతరం సిహెచ్‌సిలో ఉన్న బ్లడ్ బ్యాంకులో బ్లడ్ స్టోరేజీ ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అందుబాటులో ఉండాలని ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా సెలవులు మంజూరు చేయడం జరగదని కూడా తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని 8 కార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ మహేష్‌బాబు, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత, చర్మవాధుల నిపుణులు డాక్టర్ శేషారెడ్డి, డాక్టర్ వివేక్ నాయక్, డాక్టర్ సుభాష్, హెడ్‌నర్సు బొజ్జి, డిసిహెచ్ఎస్ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, శ్రీనివాసరెడ్డి, ఫార్మసి ఆఫీసర్ జోగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అన్నసమారాధన నిర్వహించిన టీడీపి అభ్యర్థి దాడి రత్నాకర్

## వెదురుపర్తిలో శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



కశింకోట, జూన్ 8, ప్రభాతవార్త

మండంలోని వేదురుపర్తి గ్రామంలో శనివారం శ్రీ దుర్గాదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో గ్రామ ప్రజలు భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనకాపల్లి టి.డీ.పి నాయకులు దాడి రత్నాకర్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. రత్నాకర్‌ను కమిటి సభ్యులు ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని దాడి రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పందల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

### కశింకోటలో..

మండల కేంద్రమైన కశింకోట లోని శ్రీ వీరాంజనేయ రిక్షా డ్రైవర్ల సంఘం ఆద్వర్యంలో శనివారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలుగుదేశం నాయుకుడు దాడి రత్నాకర్ పాల్గొని శ్రీఆంజనేయస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అ కార్యక్రమంలో రెడ్డి త్రినాధ్, వేగి గోపికృష్ణ, కాండ్రేగుల సతీష్, తాకాశి కృష్ణ, చిటికి రెడ్డి చిట్టిబాబు పాల్గొన్నారు.

# స్వామివారిని దర్శించుకున్న పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు

సింహాచలం జూన్ 8 ప్రభాతవార్త :



సింహగిరిపై కొలువుతీరి ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామివారిని పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు తదితరులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ఏఈఓ పూలమాలలు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకున్నారు. అనంతరం స్వామివారికి తమగోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శన అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికారు. ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ప్రపంచంలో నాటక రంగానికి అగ్రస్థానం

## రైటర్స్ అకాడమి చైర్మన్ వివి రమణమూర్తి



జగదాంబ, జూన్ 8, ప్రభాతవార్త

నాటకరంగానికి ఇక్కడ చిన్న చూపు అన్నమాట వాస్తవమేనని, కాని ప్రపంచంలో నాటక రంగం అగ్రస్థానంలోఉందని లీడర్ సంపాదకులు, రైటర్స్ అకాడమి అధ్యక్షుడు వివిరమణమూర్తి పేర్కొన్నారు. నవరస థియేటర్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టిఎస్సార్ కాంప్లెక్స్‌లోని రంగసాయి నాటక గ్రంధాలయంలో శనివారం జరిగిన బాల బాలికల వేసవి నటశిక్షణా శిబిరం ముగింపు ఉత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పక్క రాష్ట్రం కర్ణాటకలో నాటక థియేటర్లు ఉన్నాయని, నాటకంచూడడానికి టిక్కెట్టు రూ.200 ఉంటుందని తెలిపారు.

### ఆకట్టుకున్న చిన్నారి రియాన్స్ అభినయం

చిన్నారి రియాన్‌స దుర్యోధనుని ఏకపాత్ర అభినయం అందరిని అలరించింది. పాత్రలో లీనమవుతూ పిట్టకొంచెం-కూతఘనం అన్నచందంగా రియాన్స్ డైలాగ్స్ పలుకుతూ దుర్యోధనుని హావభావాలనుప్రదర్శించాడు. నిజంగా దుర్యోధనుడే తమ ముందుకు వచ్చారా అన్న ఫీలింగ్ వీక్షకులకు రియాన్స్ కలిగించాడు. చిన్నారి ఆది డైనోసార్ నడక, పిల్లి మొగ్గలతో నవరసాలుచేసి అలరించాడు. అనంతరం రైటర్స్ అకాడమిఇ చైర్మన్ రమణమూర్తి అతిధులు కలిసి నవరసమూర్తి రామజోగారావు బాలలను ఘనంగా సత్కరించారు. ప్రముఖ పాత్రికేయులు ఎన్‌నాగేశ్వరరావు అధ్యక్షతవహించిన కార్యక్రమంలో హేమ, కుమారి హార్షిని, శ్రీకాంత్, తేజ, దుర్గారాఉ, జమ్మాచిన్నబాబు, వయ్యపు రామకృష్ణ, ఇమందిఈశ్వరరావు, గాజువాక నూకరాజు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎఎంసిచైర్మన్ పదవికి రాజులమ్మ రాజీనామా

కొయ్యూరు, జూన్8, ప్రభాతవార్త



జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపిప్రభుత్వం ఓటమిపాలైన నేపధ్యంలో ఆ పార్టీకి చెందిన చింతపల్లి ఎఎంసిచైర్మన్ జైతిరాజులమ్మ శనివారం రాజీనామా సమర్పించారు. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగినవేళ నూతన సిఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన నీరజ్‌కుమార్ విడుదలచేసిన ప్రకటనలో వైసిపిప్రభుత్వహయాంలో పొందిన నామినేటెడ్ పదవులకు స్వచ్ఛంధంగా రాజీనామాలు సమర్పించాలని కోరిన విషయం తెలిసిందే. ఈమేరకు శనివారం చింతపల్లి ఎఎంసిచైర్మన్ రాజులమ్మ తన పదవికి రాజీనామా సమర్పించడం స్థానికంగా చర్చనీయాంశమైంది. కాగా వైసిపినేతలు నామినేటెడ్ పదవులకు స్వచ్ఛంధంగా రాజీనామాలు చేయాలంటూ మరోవైపు టిడిపినేతలు డిమాండ్‌చేస్తున్న విషయం తెలిసిందే.

# అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు, జూన్8, ప్రభాతవార్త



పాడేరు శ్రీ మోదకొండమ్మఅమ్మవారిని పాడేరు నూతన ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు శనివారం సాయంత్రం అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. అమ్మవారి ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను ఉత్సవ, ఆలయ కమిటీని అడిగితెలుసుకున్నారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొట్టగుల్లి సింహాచలంనాయుడు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, ప్రధాన కార్యదర్శులు యాదగిరి శ్రీనివాస్, కొమ్మోజి వెంటకరమణ, తమర్భ ప్రసాదనాయుడు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పల్లా శ్రీనివాసరావుకు అభినందనలు

గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన పల్లా శ్రీనివాసరావును సంఘ సేవకులు ఎస్ కె భాషా, లక్ష్మీ సన్యాసిరావు చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఆళ్ల సతీష్ బాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల నుంచి అత్యంత ఆదరణ పొందిన పల్లాకు మంత్రివి పదవి దక్కాలని ఆకాంక్షించారు.

న్యాయవాది కెపి రావు, పి రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు. (విశాఖపట్నం ప్రభాతవార్త)

# ఉత్సవాల్లో అమ్మవారి ఘటాల ప్రాముఖ్యత

## ఘటం లేనిదే అమ్మవారి పండగలేదు

పాడేరు, జూన్8, ప్రభాతవార్త



అశేష భక్త జనకోటి ఆరాధ్య దేవత, మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీమోదకొండమ్మ అమ్మవారి జాతరలో ఘటాలకు ఒక ప్రత్యేక స్థానం వుంది. ఈ ఘటాలు లేనిదే అమ్మవారి పండగలేదనే చెప్పవచ్చు. అమ్మవారి జాతర మొత్తం ఈ ఘటాలపైనే ఆధార పడి ఉంది. ఈ ఘటాలకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ఉత్సవాలు జరిగే మూడు రోజులు ఘటాలను ఊరంతా ఊరేగిస్తుంటారు. ఉత్సవాలు మూడు రోజులు ఊరేగింపులో ఈ ఘటాలు అత్యంత ప్రాధాన్యత వహిస్తాయి. ఎంతో విశిష్టత కలిగిన ఈ ఘటాలుకు మట్టికుండలనే ఉపయోగిస్తారు. ఈ మట్టికుండలనే ఘటాలుగా తయారు చేసేటప్పుడు కొన్ని నియమాలు పాటిస్తారు. ఈ నియమాల ప్రకారం ఈ మట్టికుండలను మాదిగ డప్పుల శబ్దాల మధ్య మంగళస్నానం చేయిస్తారు. స్నానం అనంతరం మట్టికుండల చుట్టూ పసుపు రాసి వరుస క్రమంలో కుంకుమబొట్టులు పెడతారు. కుండల చుట్టూ వేప, మామిడి ఆకులను తోరణాలుగా కడతారు. ఈ కార్యక్రమం జరుగుతున్నంత సేపు మాదిగ డప్పులు శబ్దాలు తప్పనిసరిగా ఉండాలి. ఈ విధంగా జరిగిన తరువాతనే మట్టికుండలు ఘటాలుగా రూపాంతం చెందుతున్నాయి. ఈ ఘటాలను రెండు రకాలుగా విభజించారు. ఒక రకం ఘటాలను తెల్ల ఘటాలుగా, రెండో రకం ఘటాలను నల్ల ఘటాలుగా వ్యవహరిస్తారు. తెల్లఘటంలో బియ్యం, పప్పు, అరటిపండు దక్షణ వేస్తారు. నల్ల ఘటంలో అన్నం మాత్రమే వేస్తారు. వీటిపై మూతలు పెట్టి పసుపు ముద్దను వినాయక ఆకారంలో తయారు చేసి ఉంచుతారు. ఈ ఘటాలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ ఘటాల ఊరేగింపుతో పాటు అమ్మవారి 'ఇత్తడి లోహపు' పాదాలను కూడా ఊరేగిస్తారు. అమ్మవారి ఘటాలు కేవలం మహిళలు మాత్రమే శిరస్సుపై పెట్టుకొని ఊరేగిస్తారు. ఈ ఘటాలు స్త్రీ మూర్తులకు ప్రతిరూపాలుగా భక్తులు భావిస్తారు. అందుచేతనే వీటిని మహిళలు మాత్రమే తలపై పెట్టుకొని ఊరేగిస్తారు. ఈ ఘటాలను శిరస్సుపై పెట్టుకొని కొంతమంది స్త్రీల పరిస్థితి ఆశ్చర్యకరంగా ఉంటుంది. ఘటాలను తలపై పెట్టుకునే స్త్రీలు నియమ, నిష్టలు పాటించినట్లయితే మాదిగ డప్పుల శబ్దాలకు వారిపై అమ్మవారు ఆవహిస్తారని చెబుతారు. అటువంటి స్త్రీలను ఎంతమంది పట్టుకున్న వారు ఊగుతునే, మాదిగ డప్పు శబ్దాలతో గెంతుతూ ముందుగకు సాగుతుంటారు. అలాంటి స్త్రీలపై పసుపు నీళ్లు తలపై పోసి గుగ్గిలంతో పొగ వేసి మోఖంపై పెడతారు. దీంతో కొంత వరకూ అమ్మవారి ఆభక్తురాలి నుంచి క్రమేపి తొలగిపోతారని చెబుతారు. అలాగే వీరికి ఎంత పెద్ద శబ్దాలతో డప్పులు వాయించిన సరిపోదు. ఆ శబ్దాలకు లయబద్ధంగా వీరు అడుగు వేస్తారు. అయినప్పటికి తలపై ఉన్న ఘటాలుకు ఎటువంటి నష్టం వాటిల్లకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. అందుకే ఈ ఘటాలకు ఈ ఉత్సవాల్లో ఒక ప్రత్యేకతో పాటు ఉత్సవాల్లో ఘటాలను ఎంతో ప్రాముఖ్యత ఉంది.

# భక్తిశ్రద్ధల నడుమ సింహాచలం పాదయాత్ర

గోపాలపట్నం, జూన్ 8, ప్రభాతవార్త



విశాఖ పశ్చిమ నియోజకవర్గం నుంచి నాల్గవ మారు శాసనసభ్యునిగా ఎన్నికయిన పి.గణబాబు శనివారం పాదయాత్రగా వెళ్లి శ్రీ సింహాచలేశుని దర్శనం చేసుకున్నారు. గోపాలపట్నంలోని నివాసం నుంచి గరిడీలతో బయల్దేరిన గణబాబు మెట్ల మార్గం ద్వారా సింహాచలం కొండపైకి చేరుకున్నారు. ఆనక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. సార్వత్రిక ఎన్నికలలో గెలుపొందిన తర్వాత పాదయాత్రగా వెళ్ళి సింహాచలేశుని దర్శించుకోవడం ఆనవాయితీ. గణబాబుతో పాటు నియోజకవర్గ పరిదిలోని పలువురు కార్పొరేటర్లు, తెలుగుదేశం పార్టి నాయకులు, కార్యకర్తలు పాదయా త్రలో పాల్గొన్నారు. ముందుగా గోపాలపట్నంలోని తన తండ్రి దివంగత అప్పలనరసింహం కాంస్య విగ్రహం వద్ద గణబాబు గెలిచినట్టుగా తనకు ఇచ్చిన డిక్లరేషన్ ఫారాన్ని ఉంచి ఆయన ఆశీస్సులు పొందారు.

# తొందరలోనే తెరుచుకోనున్న 'అన్న క్యాంటీన్లు'

గోపాలపట్నం, జూన్ 8, ప్రభాతవార్త



గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అట్టహాసంగా మొదలయి పేదలకు చేదోడుగా నిలిచిన 'అన్న క్యాంటీన్లు' మరలా తెరుచుకోనున్నాయా? ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే చర్చనీయాంశంగా మారింది. అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ పథకం ప్రత్యేక భవనాలను ఏర్పాటు చేయడం ద్వారా అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనాలను కేవలం 5 రూపాయలకే(ఒక్కొక్కటి) అందజేసిన విషయం తెలిసిందే. అయితే ఆనక గద్దెనెక్కిన వైకాపా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను రద్దు చేయడంతో పాటు సదరు భవనాల నిర్వహణపై నిర్లక్ష్యం వహించడంతో శిధిలావస్థకు చేరాయి. మంచినీటి వ్యవస్థతో పాటు భవనాలు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఇటీవల తెలుగుదేశం పార్టి తిరిగి అధికారం దక్కించుకోవడంతో అన్న క్యాంటీన్ల నిర్వహణ పునఃప్రారంభమవుతుందన్న వాదనలు వినవస్తున్నాయి.

### గణబాబు చొరవః

ఇప్పటికే పశ్చిమ నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా గెలుపొందిన గణబాబు అన్న క్యాంటీన్లపై దృష్టి సారించారు. తన ప్రత్యేక సిబ్బంది ద్వారా అక్షయ ఫౌండేషన్ వారితో సంప్రదింపులు జరిపారు. త్వరలోనే అన్న క్యాంటీన్లను తెరిపించి పేదలకు కడుపునిండా ఆహారాన్ని అందించేందుకు అవసరమైన చర్యలను మొదలుపెట్టారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రమంతా అన్న క్యాంటీన్లకు గ్రహణం వీడి పునఃప్రారం భానికి నోచుకుంటాయని పలువురు అభిప్రాయాలు వ్యక్తపరుస్తున్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Dakarapu Appala Narasamma W/O Dakarapu Appa Rao, R/O 45-25-2, Yelamanchili Vari Street, Akkayya palem, Vizag, changing my name from Dakarapu Appala Narasamma to Chatla Appala Narasamma W/O Dakarapu Appa Rao henceforth being called as Chatla Appala Narasamma for all purposes.

(Ro.No.10077)

FOR SALE

★ Flat for sale, 3BHK, 1710 sft, n/f, uds 52 sq.yards, fully furnished, sree nilayam appts @ sai baba street, dabagardens, vizag. Contact 9346333350.

(Ro.No.9827)

BUSINESS

★ Flat For Sale, 3BHK, N/F, 1710 Sft, Uds 52 Sq.Yards, 4th Floor, Fully Furnished, Sree Nilayam Appts @ Sai Baba Street, Daba gardens, Vizag. Contact 9346333350.

(Ro.No.9829)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# నవధాన్యాలు వేద్దాం భూసారాన్ని పెంచుదాం : ఏఓ రవీంద్ర

శృంగవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త



నవధాన్యాలు వేసి భూసారాన్ని పెంచుదామని మండల వ్యవసాయ అధికారి రవీంద్ర తెలిపారు. మండలంలోని సంతగైరమ్మపేట, వినాయకుపల్లి గ్రామంలో శనివారం రైతులకు నవధాన్యాల కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ రవీంద్ర మాట్లాడుతూ నవధాన్యాలు సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చని రైతులకు తెలియజేశారు. అలాగే రైతు భరోసా కేంద్రం ద్వారా వచ్చిన జనుములు, జిలుగులు, పిల్లి పెసరతో పాటు రైతుల వద్ద ఉన్న మినుములు, పెసలు, ఉలవలు, కందులు, ఆకుకూర విత్తనాలు కూరగాయ విత్తనాలు కలిసి వారిసాగుకు ముందు ఎకరాకు పది నుంచి 12 కేజీలు వేసినట్లయితే భూములో ఉనన పోషకాలు పెరగడమే కాకుండా పంటకు అవసరమయ్యే పోషకాలు సిద్దం చేసుకున్నందుకు వీలుగా ఉంటుందని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిఎ రవి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కోటిబాబు, మల్లేష్‌నాయుడు,చరణ్ రైతులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ ఆడబిడ్డలా ఆదరించారు

సాలూరు, జూన్ 8 ప్రభాతవార్త



తనను గెలిపించిన ప్రజలకు ఈ విజయాన్ని అంకితం చేస్తున్నానని, కార్యకర్తలే నా బలమని ప్రజలే నా బలగ బారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలుపొందిన గుమ్మిడి సంధ్యారాణి ఆనందం వ్యక్తపరిచారు. శనివారం ఉదయం ఆమె నివాసం వద్ద నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు అబిమానులు పెద్దఎత్తున చేరుకుని సంధ్యారాణికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభిమానం చాటుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ టీడీపీ అదినేత చంద్రబాబునాయుడు పరిపాలన మీద నమ్మకంతో విశ్వాసంతో అలాగే సైకో జగన్ పాలన మీద విసుగుచెందిన ప్రజలు ఈ రోజు ఘన విజయానిన అందించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రంథాలయంలో వేసవి విద్యా తరగతులు

రామభద్రపురం, జూన్ 8 ప్రభాతవార్త



స్థానిక రామభద్రపురం శాఖా గ్రంథాలయంలో వేసవిలో విద్యార్థులకు తరగతులను విద్యాశాఖాధికారి తిరుమల ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు పద్యపఠం, కథలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె.దాలినాయుడు, శివుడు, అప్పలనాయుడు, విజయగౌరీ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మహిళలకు ఆశాకిరణం

సాలూరు, జూన్ 8 ప్రభాతవార్త :



సాలూరు నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గుమ్మిడి సంధ్యారాణి ఎమ్మెల్యేగా గెలిచి రికార్డ్ సృష్టించారు. అంతేకాకుండా మహిళలందరికి ఆశా కిరణమని అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు అంగన్వాడీ అధ్యక్షురాలు బలగ రాధ సంధ్యారాణి ఇంటికి వద్దకు వెళ్ళి ఆమెకు బోకె అందించి దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని సంధ్యారాణి ఎమ్మెల్యేగా గెలిచి నిరూపించారన్నారు,. అలాగే ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్యామల, సత్య సూర్యకళ రమణమ్మ, విజయ, వరలక్ష్మి, పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల రహదారి నిర్మాణాలను పరిశీలించిన కలెక్టర్

పాచిపెంట, జూన్ 8 ప్రభాతవార్త :



మండలంలో ఏజెన్సీ గిరిజన గ్రామాలైన కుంతాం తుమ్మగుడ్డి రహదారిలో నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెట్టగుడ్డి మీదుగా రూ.5.75 కోట్లతో రహదారి నిర్మాణం పనుల నాణ్యత, వివిధ అంశాల్లో జరగాల్సిన పనుల వివరాలను సంబందిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. కొద్దిరోజుల్లో వర్షాలు ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నందున, పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రజలకు రహదారి అందుబాటులోకి రావడం వల్ల ఇతర ప్రాంతాలతో అన్ని విధాల అనుసంధానం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం, బ్రిడ్జి నిర్మాణం వల్ల 20 గ్రామాలకు అరుకుతో సహా అనుసంధానం అవుతుందనే జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ జిల్లా కలెక్టర్‌కు విరించారు. పనుల వివరాలు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడం వల్ల అరుకుతో సహ దాదాపు 20 గ్రామాలకు అనుసంధానం లబిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబదిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఆఫీసర్‌గా తిరుపతి ఎంపిక



దత్తిరాజేరు, జూన్ 8 ప్రభాతవార్త

మండలంలోని తాడెందొరవలస గ్రామానికి చెందిన పప్పల తిరుపతి ఆర్మీలో 17 సంవత్సరాలుగా ఉద్యోగం చేస్తూ గయా ట్రైనింగ్ అకాడమీ లియో టెంట్ పరీక్ష పాసై పదోన్నత పొంది ఆర్మీ ఆఫీసర్‌గా ఎంపికయ్యాడు. అతడు జమ్ము కాశ్మీర్‌లో డ్రాస్ సెక్టార్‌లో లియోటెంట్ కమిషన్ ఆఫీసర్‌గా శనివారం ఉద్యోగంలో జాయిన్ అయ్యారు. ఇతను సామాన్య రైతు కుటుంబంలో జన్మించి కేంద్ర ప్రభుత్వంలో ఆర్మీ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించినందుకు తల్లిదండ్రులు అన్నదమ్ములు ఆనందం వ్యక్తం చేశారు.

# వెన్నెకు ప్రజలు శుభాకాంక్షలు

గుర్ల, జూన్ 8 ప్రభాతవార్త :



తెట్టంగి గ్రామంలో మండల ఉపాధి హామీ సిబ్బంది టీడీపీ రాష్ట్ర బిసిసెల్ అర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడును శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు టీడీపీ పార్టీ జిల్లాలో రాష్ట్రంలో ఘన విజయం సాధించడంతో వెన్నె సన్యాసినాయుడును అధికార యంత్రాంగం అంతా ప్రసన్నం చేసుకునే ప్రయత్నంలో క్యూ కడుతున్నారు. నిన్న గ్రామ కార్యదర్శులు, నేడు ఉపాధి హామీ సిబ్బంది కూడా కలిశారు. ఈ సందర్భంగా ఏపీవో కామేశ్వరరావు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది కలిసి శుభాకంక్షలు తెలిపారు. ఈ కార య్రక్రమంలో నియోజకవర్గ ఐటిడిపి అద్యక్షుడు నాగుల పల్లి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌మల్లిక్ నాయుడుకి సత్కారం

గరివిడి, జూన్ 8 ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడుకి మండలంలోని కోడూరులో శనివారం ఘన సత్కారం జరిగింది. మాజీ సర్పంచ్ అడపా జానకి రమణమ్మ, సూర్యనారాయణ తదితరులు కిమిడిని దుశ్శాలువతో సన్మానించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి పైలబలరాం, మండల టీడీపీ అద్యక్షుడు సారిపాక సురేష్, గొట్టిముక్కల సత్తిరాజు తదితర నాయకులు కూడా పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

చీపురుపల్లి, జూన్ 8 ప్రభాతవార్త :



పట్టణ పరిధిలో రామాంజనేయ కాలనీకి చెందిన బొంతు ఏలేష్ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో ఆయన కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తూ చీపురుపల్లికి చెందిన శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు అధ్యక్షుడు, టీడీపీ బీసీ సెల్ నాయకుడు ముల్లు రమణ శనివారం నాడు పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉంటూ ప్రమాదానికి గురి కావడంతో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసమే తనకు తోచిన సహాయం అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ యువజన నాయకుడు అశోక్ హరిబాబు, శ్రీను, తదితరులు కూడా పాల్గొన్నారు.

# దేవతా విగ్రాహాలు మాయంపై చర్యలు ఏవి ...!

## ఆలయ ధర్మకర్త బేబినాయన -అక్రమాలు జరుగుతున్నా పట్టించుకోరా -అక్రమాలుపై చర్యలుతీసు కొంటారా లేదా

బొబ్బిలి, జూన్ 8 ప్రభావతార్త :



బొబ్బిలి వేనుగోపాలస్వామి ఆలయం చరిత్ర 200వందల సంవత్సరాలది .దీని ఆస్తులు, భూమిలుపై ఎండోమెంటు వాఖ ఆదీనంలో ఉన్నాయి .అయిన ఆశాఖ పరమైన సంరక్షలణ లేక పోవడంతో ఆభూములు ఆస్తులు అన్యాక్రాంతం అవుచున్నాయి. పూల్‌బాబాగ్‌కాలనీలో గుర్రపుకోనేరులో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు కను న్నపడి దేవతా విగ్రహాలు దొంగిలింపబడ్డాయని హిందూ ఉత్సవ కమీటి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నేడు ఆవిగ్రహాలు లను కొన్నిబాగాలు విరగగొట్టిఅక్కడ పడివేసారు. చెరువులో ఉన్న అంతర్‌ఆలయంలో పెద్ద గొయ్యలు తవ్వడపై పలు అనుమాలుకు తావిస్తుంది.శనివారం ఆలయ ధర్మకర్త సభ్యులు ఇటీవల ఎన్నికైయన శాసన సభ్యులు ఆవిఎస్‌కెకె రంగారావు(బేబినాయన) పరిశీలన చేసారు. లక్ష్మినారాయణల విగ్రహాలు, ముక్కలుగా చేసి దొంగలు పడవేసారు. ఆలయం మద్యలో గొయ్యలుతవ్వారు.దీనిపై ఆయన ఆగ్రహించి ఈకోనేరు నిజామ్ సుగర్స్, రియల్‌దారులు కోర్టులో కేసువేసారని దీనిపై కోర్టుపరిశీలనచేసి రెండున్నర ఎకరాలు వేణుగోపాల ఆలయంకుచెందిందని కోర్డు డిక్లర్ చేసినట్లు ఎండోమెంటు ఆధికార్లు తెలియజేసారు.విగ్రహాలు పోయినా , కోనేరు కప్పేసినా , చేపలు గుదామంలకు వాడుకొన్నా ఎండోమెంట్ అధికార్లు పట్టించుకొక పోవడంపై తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మీరు అక్రమణదారులపై చర్యలుతీసుకొంటారా లేక మీపై చర్యలుతీసుకొమంటారా అని హెచ్చరించారు. ఇక్కడ ఉన్న చేపలు కొట్టులను వెంటనే తొగించాలని హుకుం జారీచేసారు.పోలీసు కేసు పెట్టాని చెప్పారు. దీనిపై ఎండోమెంట్ ఈఓ ప్రసాదు చర్యలుతీసుకొంటామని తెలియజేసారు.ఈకోనేరులో వేణుగోపాలస్వామి బ్రహ్మోత్వోవాలు సమయంలో తెప్పోత్సవం జరుతున్నామని కోనేరు మద్యలో లక్ష్మినారాయణ విగ్రహాలకు పూజలు చేసి హారితి అందిస్తారని బేబినాయన తెలియజేసారు. దీనిపై అక్రమదారులపై తీవ్రస్థాయి చర్యలు తీసు కొంటామని అన్నారు.

# ఆయకట్టు చానల్ సొంత ఖర్చులుతో ఇస్తాం

బొబ్బిలి, మే 8 ప్రభాతవార్త :



పారాధి రైట్ చానల్ కు నావంతు జంగిల్ క్లీరెన్సీకు, బురద తీయ డానికి తన సొం తనిదులు ఏర్పాటు చేస్తామని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వి ఎస్‌కెకె రంగారావు (బేబి నాయున)చెల్లిస్థామని అన్నారు. శనివారం రొంపిల్లివద్ద నిర్మించిన ఆనకట్టు వద్దకు వెళ్ళి పరిశీలించారు. ఈసం దర్బం గా వాటియొక్క సమస్య లుపై ఏఇ, డిఈలను అడిగి తెలుసు కొన్నారు. దీనికి 32కోట్లుతో ప్రతిపాద లను పెట్టామని అన్నారు. ప్రస్తుతం కొత్తప్రబుత్వం పూర్తిస్థాయి బాధ్యతలు తీసుకొన్నతరువాత ఆనిధులు వస్తాయిని ,వచ్చే ఖరీఫకు నీరు అందజేయాలంటే కావులు షిల్ట్‌తాయాలని దీనికి అయ్యే ఖర్చు ఎంత అయితే అంత నేను అందజేస్తానని వెంటనే పనులు ప్రారంభించాలని అధికార్లును అదేశించారు.7516మంది ఆయకట్టు రైతులు ఉన్నారని అన్నారు. రైతులు అంతా హర్షం వ్యక్తం చేసారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యల్లో తాత్సారం ఎందుకు ?

## టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు,హైమావతి

నెల్లిమర్ల, జూన్ 8 ప్రభాతవార్త



నెల్లిమర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా జరుగుతున్న బహుళ అంతస్థులపైన, అక్రమ నిర్మాణాలపైన నగరపంచాయతీ అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలని టిడిపి జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, నగర పంచాయితీ 6వ వార్డు కౌన్సిలర్ లెంక హైమావతి అన్నారు. నెల్లిమర్లలో శనివారం వారు విలేకర్లతో మాట్లాడారు. చిన్న స్థాయి ఇళ్ళ కోసం పునాదులు వేసుకుంటున్న పేదవాడిపై నగర పంచాయతీ అధికారులు తమ ప్రతాపం చూపిస్తారని, అలాంటపుడు అక్రమ నిర్మాణాలు చేస్తున్నవారిపైన, ఎలాంటి అనుమతులు పొందకుండా బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్న వారిపైన ఎందుకు చర్యలకు వెనుకాడుతున్నారని అప్పలనాయుడు, హైమావతి ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలను నిలువరించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మిమ్స్ మెడికల్ కళాశాల నుంచి పూర్తి స్థాయిలో పన్ను వసూలు చేయాలని, ఆ వివరాలను తమకు తెలపాలని వారు డిమాండ్ చేశారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో పలు ప్రాంతాల్లో తాగు నీటి సమస్య ఉందని, గాంధీనగర్ కాలనీ, తామస్‌పేట ప్రాంతాల్లో తాగు నీటి సరఫరా ప్రతి రోజు జరగడం లేదని, కొన్ని ప్రాంతాల్లో వీధి లైట్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. నగర పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రాధాన్యం ఇవ్వాలని అప్పలనాయుడు, హైమావతి సూచించారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

# పట్టణంకు మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలుతీసుకొండి



బొబ్బిలి, జూన్ 8 ప్రభాతవార్త

బొబ్బిలి పట్టణంకు మంచినీటి ఎద్దడి రాకుండా చర్యలుతీసుకోవాలని బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌విఎస్‌కెకెరంగారావు (బేబినాయన)అదికార్లును అదేశించారు. బొబ్బిలి కమీషనర్ రామలక్ష్మి, డి, ఏఇలనుతో అసలు ఇక్కడ ఎంతనీరు అవసరం మనం ఎంత అందజేస్తున్నామని అడిగితెలుసుకున్నారు. ఇక్కడ బావులు తవ్వేకంటే బొబ్బిలి పట్టణం లో పెద్ద, బోర్లు తవ్వే చర్యలు తీసుకొండి దానికి తగిన జియాలజిస్టులను తీసుకు రావాలని వారిద్వారా పరిశీలించాలనిఅన్నారు. నిరంతరం నీటి సమస్యరాకుండా పూర్తి పరిస్కారం చూపాలని అన్నారు.

# సెంచూరియన్ విద్యార్థి చైతన్యకు

## రూ.50లక్షల వార్షిక ప్యాకేజి

నెల్లిమర్ల, జూన్ 8 ప్రబాతవార్త



సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో బి.టెక్ పూర్తి చేసిన కుసుమంచి చైతన్యకు నెదర్లాండ్స్‌కు చెందిన ప్లాంక్ నెట్ వర్క్ సంస్థలో ఏడాదికి 50లక్షల రూపాయిల ప్యాకేజికి ఉద్యోగం లభించింది.ఈ మేరకు విశ్వవిద్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ఆయనను వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత్‌కుమార్ మహంతి , రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ మహంతి మాట్లాడుతూ కష్టపడి చదివిన వారికి మంచి ఫలాలు అందుతాయనడానికి చైతన్య ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని మిగిలిన విద్యార్దులు ఆ స్థాయికి చేరుకోవాలని అన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పి.పల్లవి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో నైపుణ్యాలను పెంచుకోవడానికి సెంచూరియన్ ఒక మంచి వేదిక అన్నారు. దీనికి విద్యార్దులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ తాను ఒక సాధారణ కుటుంబంలో జన్మించానని ఈ స్థాయికి ఎదుగుతానని అనుకోలేదని అన్నారు. తన పాఠశాల విద్యాభ్యాసం విజయనగరంలోనే కొనసాగిందన్నారు. తనకు నెదర్లాండ్‌లోని ప్లాంట్ నెట్‌వర్క్ సంస్థ ఏడాదికి 50లక్షల రూపాయిలకు తాను ఎంపికకావడం తనకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. దాంతో పాటు ఫ్లిప్ కార్టులో 32 లక్షల రూపాయిలకు ఎంపికయ్యానన్నారు. ఐఐటి చదివిన విద్యార్దుల కంటే మెరుగ్గా తాను పోటీ ఇవ్వగలిగానని అన్నారు. సెంచూరియన్ లో విద్యార్దులు కాలాన్ని వృదా చేయకుండా తమ నైపుణ్యాలను పెంచుకోగలిగితే మంచి ఉపాధి అవకాశాలు పొందుతారనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. ఇక్కడ అధ్యాపక బృందం డీన్ డాక్టర్ సన్నిడియోల్, డాక్టర్ లక్ష్మణరావు కూడా తనకు ఎంతో ప్రోత్సాహం అందించారని ఆ విద్యార్థి చైతన్య గుర్తు చేసుకున్నారు.

# నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ వాసు రాజీనామా

నెల్లిమర్ల, జూన్ 8 ప్రభాతవార్త



రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్, నగర పంచాయతీలోని జరజాపుపేట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు మద్దిల వాసు ఆ పదవికి రాజీనామా చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటమి చెందిన కారణంగా తాను ఈ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన శనివారం విలేకర్లకు వెల్లడించారు. రాజీనామా పత్రాన్ని రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. తనకు ఈ పదవి ఇచ్చి సమాజంలో గౌరవం పెంచిన అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి, అప్పటి ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పలనాయుడుకు ప్రత్యేక దన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తామని, ప్రజలకు అండగా ఉంటామని , ప్రజల సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తామని వాసు చెప్పారు

# మాతా శిశు మరణాల రేటు క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్రబృందం

పాచిపెంట, జూన్ 8 ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ ప్రత్యేక శ్రద్దతో గత ఏడాది అక్టోబర్ నేలలో ప్రారంభించిన (ప్రిజం 10) అనే కార్యక్రమం జల్లాలో భాగంగా పాచిపెంట మండలం పనుకువలస మెంటాడవలస, గ్రామాల్లో గర్బిణీ బాలింతలు రక నమూనాలను కేంద్ర బృందం అధికారులు శ్రీ సుదర్శన్ భగత్ డిప్యూటీ సెక్రటరీ, మోలోయ సన్యాల్ డైరెక్టర్ శనివారం పరిశీలించారు. మాత శిశు మరణాలు నివారించడానికి జిల్లా కలెక్టర్ 2023 అక్టోబర్ నెలలో ప్రత్యేకంగా మండలస్థాయి వివిధ శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్న మాత శిశు మరణాల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి కేంద్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమంపై నివేదికను జిలా కలెక్టర్ ప్రధానమంత్రి కార్యాలయానికి ఈ మేరకు కార్యక్రమం పనితీరుపై అధికారులు క్షేత్రస్థాయిలో గల గర్బిణీలను బాలింతలకు రక్త నమూనాలు తీసి పరిశీలించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో గర్బిణీలకు సీమంతాలకు పిల్లలను అన్నప్రసాదం చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. అలగే పి.కోనవలస మెంటాడల గ్రామ సచివాలయాలను సందర్శించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్దతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని కేంద్ర బృందం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపడివో లక్ష్మీకాంత్, సిహెచ్‌పిఒ అనంతలక్ష్మి, వైద్యాధికారి జి.వి రమణ, వెలుగు ఎపిఎం జయకుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

## అయ్యప్ప ట్రేడర్స్ వరి విత్తనాలు నమూనాలు సేకరించిన వ్యవసాయాధికారి

కొత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మెట్టూరుకు చెందిన అయ్యప్ప ట్రేడర్స్ విత్తన వ్యాపారి వద్ద నుంచి శనివారం కొత్తూరు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు వరి విత్తనాల నమూనాలను సేకరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దుక్కులు దున్ని మరో మంచి వర్షం కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. రైతులకు నాణ్యమైన వరి విత్తనాలను ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా అందించడానికి ఏర్పాట్లు చేస్తోంది. ఇదిలా ఉండగా అధీకృత వర్తకుల వద్ద కూడా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే పరిస్థితులు ఉన్న నేపథ్యంలో వర్తకులు అమ్మే విత్తనాల నాణ్యతా ప్రమాణాలపై వ్యవసాయ శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా అయ్యప్ప ట్రేడర్స్ నుండి సేకరించిన వరి విత్తన నమూనాలను తిరుపతిలో ఉన్న ప్రాంతీయ కోడింగ్ కేంద్రానికి పంపిస్తున్నట్లు స్థానిక వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు విలేకర్లకు వెల్లడించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా విత్తనాలు లేకపోతే విత్తన చట్టం ప్రకారం సంబంధిత షాపు యజమానులపై తీవ్రమైన చర్యలు చేపడతామన్నారు. వీటితో పాటు ట్రేడర్స్ నిర్వహిస్తున్న దస్త్రాలను పరిశీలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి బూడిద రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువతకు క్రీడా కిట్లు అందించిన తెదేపా నాయకుడు

సంతబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త



ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు విజయానికి కృషి చేసిన యువకులకు క్రీడా కిట్లు అందించారు. సంతబొమ్మాళి గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు తంగి రమణమూర్తి సొంత నిధులతో ఆ గ్రామానికి చెందిన యువతకు క్రికెట్, వాలీబాల్ కిట్లు శనివారం అందించారు. దీంతో యువకులు ఇచ్చిన మాట ప్రకారం క్రీడా కిట్లు అందించినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## కొండ్రుకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవి ఇచ్చే అవకాశం?

రాజాం, జూన్ 8 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే కొండ్రు మురళీమోహన్‌కు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవి వచ్చే అవకాశం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. కొండ్రు ఎంబీఏ పూర్తి చేసిన అనంతరం రాజకీయ రంగ ప్రవేశం చేశారు. అప్పట్లో ఎచ్చెర్ల నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కులానికి కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేశారు. కొండ్రు గతంలో కాంగ్రెస్‌పార్టీలో ఉంటూ చాలా మంత్రి పదవులు చేపట్టారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం అనంతరం కొండ్రు కాంగ్రెస్ పార్టీని వీడి తెదేపాలో చేరారు. అప్పటి నుంచి కొండ్రు తెదేపాలో ఉంటూ నియోజకవర్గంలోని కార్యకర్తలను, నాయకులను ఒకే తాటిపై నడిపించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. రాజాం నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడ్ కులానికి కేటాయించడంతో ఈ ఎన్నికల్లో తెదేపా తరపున పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. కొండ్రు సీనియర్ నాయకుడు కావడంతో పాటు గతంలో కూడా మంత్రి పదవులు చేపట్టిన అనుభవం ఉన్న వ్యక్తి. దీనికి తోడు ఎస్సీ రిజర్వుడ్ కులానికి చెందడంతో మంత్రి పదవి వచ్చే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. కొండ్రుకు ఈసారి సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి పదవి వచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయంటూ తెదేపా వర్గాల్లో గుసగుసలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా కొండ్రుకు మంత్రి వర్గంలో చోటు దక్కడం ఖాయం.

## రవికుమార్‌కు భవన యజమానుల బిల్డర్స్ అభినందన

ఆముదాలవలస, జూన్ 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో కుదేలైన భవన నిర్మాణ యజమానులతో పాటు పలు రంగాల్లో పని చేస్తున్న కార్మికులు చాలా ఇబ్బందులు పడ్డారని, టీడీపీ ప్రభుత్వం వచ్చిందని భవన కార్మికులు ఎంతో సంతోషపడుతున్నారని బిల్డర్ అసోసియేషన్ సభ్యులు రోణంకి నారాయణరావు అన్నారు. శనివారం కూన రవికుమార్ టీడీపీ అభ్యర్థిగా అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన సందర్భంగా బిల్డర్ అసోసియేషన్ సభ్యులు రవికుమార్ నివాసంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ తన గెలుపునకు కారణమైన, కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తు పెట్టుకుని అవసరమైన సందర్భాల్లో సహాయ పడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం తోటాడ, అక్కివరం బిల్డర్స్‌తో పాటు విశాఖపట్నంకు చెందిన పలువురు బిల్డర్స్ పాల్గొన్నారు.

## ఎర్రన్నాయుడు విగ్రహానికి పాలాభిషేకం

సంతబొమ్మాళి, జూన్ 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పరిధిలోని పలు గ్రామాల్లో దివంగత కేంద్ర మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి తెదేపా నాయకులు శనివారం పాలాభిషేకం చేశారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో నాయకులు విగ్రహాలకు ముసుగులు వేసి ఉంచారు. అయితే ఎన్నికల కోడ్ గురువారంతో ముగిసింది. ఈ మేరకు తెదేపా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు విగ్రహాలపై ముసుగులు తొలగించి శుభ్రపర్చి పాలాభిషేకం చేయమని తెదేపా శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు పాత మేఘవరం, బోరుభద్ర, శ్రీకృష్ణపురం తదితర గ్రామాల్లో కింజరాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు ముసుగులు తొలగించి పాలాభిషేకం చేశారు. అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిదపన ధర్మాజున రెడ్డ, మాజీ సర్పంచ్‌లు దూపాన కృష్ణారావు, పరపటి రాజశేఖర్‌రెడ్డి, వంకా సోమేశ్వరరావు, ముద్దపు రమణమూర్తి, తెదేపా నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

## బావిలో దిగి వ్యక్తి మృతి

మక్కువ, జూన్ 8 ప్రభాతవార్త :

స్నానానికి బావిలోకి దిగి మృతి చెందిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. మక్కువ ఎస్.ఐ పి.నరసింహమూర్తి తెలిపిన వివరాలు ప్రకారం వడ్డే నాగేశ్వరరావు శుక్రవారం ఇంటి వద్ద నుంచి వెళ్ళిపోయి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులకు అనుమానం వచ్చి చుట్టు పక్కల గ్రామాలలో వెతికారు. ఈ సందర్భంగా సిబిల్లి పెద్దవలస పంచాయతీ పాత కాముడు వలస గ్రామ బావిలో మృతదేహంగా కనిపించాడు. బావి గట్టుపై ఉన్న బట్టల ఆధారంగా నాగేశ్వరరావు మృతదేహం గుర్తించారు. కుమారుడు వడ్డి చంటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బావాజీ భూములకు రక్షణ కల్పించాలి

### పీఠాధిపతి మహంతి లక్ష్మీధర్ దాస్

ఆముదాలవలస, జూన్ 8 ప్రభాతవార్త

ఆముదాలవలస మండలంలో తోటాడ రెవెన్యూపరిధిలో ఉన్న బావాజీ మఠం భూములకు రక్షణ కల్పించాలని పీఠాధిపతి మహంతి లక్ష్మీధర్ దాస్ బావాజీ రెవెన్యూ అధికారులను కోరినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తోటాడ సర్వేనెంబర్ 121లో బావాజీ మఠానికి మిగిలి ఉన్న భూమిని రాజకీయ నాయకుల అండదండలతో కొందరు అక్రమార్కులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. మఠం భూములను కౌలు పేరుతో తీసుకుని రెవెన్యూ రికార్డులు మార్పులు చేసి కొందరు సొంతం చేసుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుతం మిగిలి వున్న భూమిని అన్యాక్రాంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, కొన్నేళ్లు పాటు బలగమెట్ట వద్ద ఉన్న బావాజీ మఠానికి కౌలు చెల్లిస్తూ వచ్చే వారని పేర్కొన్నారు. కౌలు చట్టానికి అనుగుణంగా 12 ఏళ్ల క్రితం బావాజీ మఠం పీఠాధిపతులతో కుదుర్చుకున్న సెటిల్‌మెంట్ మేరకు మఠానికి మిగిలిన 10 ఎకరాల భూమిలో సుమారు ఆరు ఎకరాలు కొందరు ఆక్రమణదారులు రైతుల ముసుగులో దౌర్జన్యంగా ఆక్రమించి రెవెన్యూ రికార్డుల్లో సర్వే నెంబర్లు మార్పులు చేసి క్రయ విక్రయాలు చేశారని పేర్కొన్నారు. మిగతా నాలుగు ఎకరాల భూమిని కూడా సొంతం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని రెవెన్యూ అధికారులకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుతం దూపదీప నైవేద్యాలకు, బావాజీ వారసుల జీవనాధారానికి మిగిలిన ఆ భూమిని కాపాడాలని ఆయన కోరారు.

## బాలరాజు ఆధ్వర్యంలో మెగా వైద్య, రక్తదాన శిబిరాలు

మెళియాపుట్టి, జూన్ 8 ప్రభాతవార్త



జనసేన పార్టీ పాతపట్నం నియోజకవర్గం నాయకురాలు కొరికాన భవాని జన్మదినం సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలో దుక్క బాలరాజు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహించబడ్డాయి. రోగులకు ఈసీజీ, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.సంతోష్‌కుమార్, జనసేనపార్టీ నాయకులు సవర రామమూర్తి, సవాపురం చంటి, తిరునగిరి ప్రసాద్, రాజాన మోహనరావు, చింతల ప్రశాంత్, డోలక్ క్రాంతికుమార్, లక్ష్మీపురం కిరణ్‌కుమార్, పత్రి మణికంఠ, అనుపమ ఈశ్వర్‌రెడ్డి, దుప్పల భరత్, బూరగాన సత్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు భాస్కర్ గౌడ్, బసవ పరమేష్‌రెడ్డి, అనపాన రాజశేఖర్‌రెడ్డి, నంబాల వెంకటరావు, బిజెపి పాతపట్నం నియోజకవర్గం ఇన్‌చార్జ డాక్టర్ సలాన శరత్‌కుమార్, నక్క వెంకటరావు, పోలాకి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు యధావిధిగా సరఫరా కానున్న త్రాగునీరు

రాజాం, జూన్ 8 ప్రభాతవార్త



రాజాం పురపాలక సంఘ పరిధిలో గత కొద్ది రోజులుగా స్థానిక ఎంఈఓ కార్యాలయం ఎదురుగా ఉన్న రక్షిత నీటి ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులకు గురి కావడంతో గత కొద్దికాలంగా కొన్ని ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం వాటిల్లింది. మరమ్మతులకు గురైన పైపులైన్ నిపుణుల బృందం సహాయంతో శనివారం నాడు పూర్తి స్థాయిలో సరిచేయడంతో నేటి నుంచి హరిజనవీధి, చాకలివీధి, ఆదర్శనగర్, అమ్మవారి కాలనీ, కొండంపేట, గోపాలపురం, తిమ్మయ్యపేట, పలు ప్రాంతాలకు నీటి సరఫరా పునరుద్ధరణ చేయబడుతుందని ఏఈ వెంకట్ తెలిపారు. ఇటీవల నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతున్న ఆయా ప్రాంత వాసులకు ట్యాంకర్ సహాయంతో నీటి సరఫరా చేయడం జరిగిందని ఏఈ వెంకట్ తెలిపారు. ఇటీవల నీటి సరఫరా లేనందుకు మా సిబ్బందికి సహకరించిన స్థానికులకు ధన్యవాదాలు తెలిపారు.

## నెల్లిమర్లలో ఘనంగా సునిల్‌కుమార్ జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, జూన్ 8 ప్రభాతవార్త :



అంబేద్కర్ ఇండియన్ మిషన్ (ఎయిమ్) వ్యవస్థాపకులు, సీనియర్ ఐపిఎస్ అధికారి పివి సునీల్‌కుమార్ జన్మదిన వేడుకలను ఎయిమ్ స్థానిక ప్రతినిధులు శనివారం నెల్లిమర్లలో ఘనంగా నిర్వహించారు. ఎయిమ్ రాష్ట్ర నాయకుడు బి.వి. రమణ ఆద్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా నెల్లిమర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు రొట్టెలు,టాటా గ్లూకోజ్ ప్యాకేట్‌లు పంపిణీ చేశారు. అలాగే వృద్ధాశ్రమంలోని వృద్ధులకు రొట్టెలు, ఫ్రూటీలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎయిమ్ నెల్లిమర్ల పట్టణ ప్రతినిధులు నేతల చక్రవర్తి, కార్యదర్శి బి.చంటి, గరుగుబిల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గూడెం తెట్టంగి సొసైటీ చైర్మన్‌లు రాజీనామా

గుర్ల, జూన్ 8 ప్రభాతవార్త :





గూడెం, తెట్టంగి పిఎసిఎస్ చైర్మన్లు శనివారం రాజీనామా చేసినట్లు ప్రకటించారు. గత కొంతకాలంగా చైర్మన్లుగా పదవీ బాధ్యతలు చేపట్టి కొనసాగారు. ముఖ్యంగా మీరు నామినెటెడ్ పదవుల్లో కొనసాగుతున్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతో ఉన్నతా దికారులు నుంచి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తుంది. ఈ మేరకు గూడెం సొసైటీ చైర్మన్‌గా రెడ్డి మురళిధరరావు రాజీనామా చేసినట్లు ప్రకటించారు. అలాగే తెట్టంగి సొసైటీ చైర్మన్ రవిబాబు తన రాజీనామా రెండు రోజుల క్రితం చేసినట్లు తెలిసిందే.

## కోళ్ళ లలితకుమారికి వెల్లివెత్తుతున్న శుభాకాంక్షలు

లక్కవరపుకోట, జూన్ 8 ప్రభాతవార్త :

ఎస్.కోట ఎమ్మెల్యే లలితకుమారి ఫలితాలు తెలిసినప్పటి నుంచి నియోజకవర్గంలోని అభిమానులు కార్యకర్తలు ప్రముఖులు శుభాకాంక్షలు వెల్లివెత్తుతున్నాయి. శనివారం ఉదయం లక్కవరపుకోట మండలం కేంద్రంలో గల ఎస్.కోట నియోజకవర్గ కూటమి అభ్యర్థి కోళ్ళలలితకుమారి నివాసానికి ఎస్.కోట నియోజకవర్గ కూటమి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించినందుకు డిఎస్పీ గోవిందరావు, పలువురు సిఐలు, ఎస్ఐలు పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, పెద్ద ఎత్తున కార్యకర్తలు నివాసానికి వెళ్ళి శుభాకాంక్షలు తెలిపారు. లలితకుమారి దంపతులు వారికి దన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకాకుళం వార్త

## ప్రజా తీర్పును గౌరవిస్తాం

### మాజీ ఎంఎల్ఏ అప్పలనర్సయ్య

గజపతినగరం, జూన్ 8 ప్రభాతవార్త




ఈ ఎన్నికల్లో ఊహించని విధంగా తీర్పును ప్రజలు ఇచ్చారని, ఈ ప్రజా తీర్పును గౌరవిస్తామని మాజీ ఎంఎల్ఏ బొత్స అప్పలనర్సయ్య అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆశలు, ఆశయాలుకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేయాలని కోరారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అంతా మంచే జరగాలని ఆకాంక్షించారు. నూతనంగా నియోజక వర్గం ఎంఎల్ఏగా ఎన్నికయిన కొండపల్లి శ్రీనివాస్‌కు ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. తమ ఐదేళ్ల పాలనలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజక వర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టిన ప్రజల తీర్పు ఈ విధంగా ఉండడం కొంత బాధను కలిగిస్తున్నదని అన్నారు. ప్రజలు ఇంకా మెరుగైన పాలన కోసం ఈ విధంగా తీర్పు ఇచ్చి ఉండవచ్చన్నారు. తన హయాంలో ఇంకా పూర్తి కాని అసంపూర్తి పనులను కత్త ప్రభుత్వం హయాంలో స్థానిక ఎంఎల్ఏ పూర్తి చేయగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. గజపతినగరం 100 పడకల ఆసుపత్రిని మరింత వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోనికి తేవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా పనిచేశామని,ఏ ఒక్క టిడిపి కార్యకర్తపై దౌర్జన్యం చేయలేదని అన్నారు. నియోజక వర్గం, జిల్లాలో తాము ప్రజలకు శాంతియుత, స్నేహ పూర్వక వాతావరణంలో పాలనను అందించామని అన్నారు. తన ఈ ఐదేళ్ల ప్రయాణ కాలంలో తన వెంట నడిచిన వైకాపా నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. వారికి ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని, అధైర్య పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో అప్పలనర్సయ్య తనయుడు బొత్స సాయి గురునాయుడు, జెడ్‌పిటిసి గార తవుడు, మాజీ ఎంపిపి కంది తిరుపతినాయుడు, పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు,పిఎసిఎస్ అధ్యక్షుడు కరణం ఆదినారాయణ,మిత్తిరెడ్డి రమేష్‌నాయుడు,కనకల సుబ్రహ్మణ్యం,కర్రి రామునాయుడు,కర్రి నానాజి తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి చేసి చూపిస్తాం... అప్పలరాజు అవినీతి చిట్టా విప్పుతాం

### -మాజీ మంత్రి గౌతు శివాజీ




కాశీబుగ్గ, జూన్ 8 ప్రభాతవార్త

పలాస నియోజకవర్గంలో ఖచ్చితమైన అభివృద్ధి చేసి చూపిస్తామని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఈ ఐదేళ్ల కాలంలో చేసిన అవినీతి చిట్టా విప్పి ప్రజలకు బహిర్గతం చేస్తామని మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ శనివారం విలేకర్ల సమావేశంలో ప్రకటించారు. తన కుమార్తె శిరీషను టీడీపీ కార్యకర్తలను సీదిరి అప్పలరాజు ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని, ఆడబిడ్డ అని కూడా చూడకుండా శిరీషకు అవమానాల పాలు చేశారని గుర్తు చేశారు. పలాస ఓటర్లు తన బిడ్డను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించినందుకు శివాజీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వజ్జ బాబూరావు, లోడగల కామేష్, బడ్డ నాగరాజు, విఠల్‌రావు, దువ్వాడ శ్రీకాంత్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, సప్ప నవీన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 80 కేజీల జీడిపిక్కల బస్తాకు రూ.16వేలు మద్దతు ధర కల్పించాలి

### -సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి డిమాండ్

కాశీబుగ్గ, జూన్ 8 ప్రభాతవార్త

80 కేజీల జీడిపిక్కల బస్తాకు 16వేల రూపాయలు మద్దతు ధర కల్పించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు డిమాండ్ చేశారు. శనివారం పలాస మండలం చిన్న నీలావతి గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీడి రైతాంగం అప్పుల ఊబిలో కురుకుపోయి ఉందని జీడి రైతాంగాన్ని ఆదుకునే నాథుడు కరువయ్యాడని అన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి 80 కేజీల జీడి పిక్కల బస్తాకు రూ.16వేలు మద్దతు ధర కల్పించాలని, పలాస కేంద్రంగా జీడి పరిశోధన కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, విదేశీ జీడిపిక్కల దిగుమతిని ఆపాలని డిమాండ్ చేశారు. పలాస పరిసర ప్రాంతాల్లో సుమారు 300 జీడి పరిశ్రమలు ఉన్నాయని వాటిలో వేలాది మంది కార్మికులు పని చేస్తున్నారు. వారికి మౌలిక సౌకర్యాలు కల్పించి పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారత కార్మిక సంఘాల సమైఖ్య (ఐఎఫ్‌టియు) జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, కోదండరావు, అరుణోదయ రామారావు, వంకల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.



9-5pg10.qxd OK:9-5pg10.qxd 1/1/02 6:09 AM Page 1



# దాయాది పోరుకు సిద్ధం

## నేడు చిరకాల ప్రత్యర్థుల ఢీ

### అమీతుమీ తేల్చుకోనున్న భారత్, పాక్

### నేటి హైవోల్టేజ్ మ్యాచ్‌కు వరుణుడు అడ్డంకి!



**న్యూఢిల్లీ:** ఐసిసి టీ 20 వరల్డ్ కప్-2024, ఎడిషన్ 9తో హై వోల్టేజ్ క్రికెట్ మ్యాచ్‌రు రంగం సిద్ధమైంది. ప్రపంచ వ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురు చూస్తున్న దాయాది పోరు మరి కొద్ది గంటల్లో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతుంటే, పాకిస్థాన్ ఒత్తిడిలో కనిపిస్తోంది. ఇండియా, పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ అంటేనే అందరి కళ్లు దానిమీదే నిలుస్తాయి. న్యూయార్క్‌లోని నసావు కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం వేదికగా ఆదివారం జరగనున్న ఈ మ్యాచ్‌లో భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య ఉత్కంఠ భరింత పోరుకు రెండు టీమ్‌లు సంసిద్ధులయ్యాయి. ఈ మైదానంలో ఇప్పటికే ఐర్లాండ్‌తో టీమిండియా తమ ఫస్ట్ మ్యాచ్ ఆడి తొలి విజయాన్ని నమోదుచేసింది. ఇప్పుడు భారత్ తన రెండో మ్యాచ్‌ను పాకిస్థాన్‌తో తలపడనుంది. అయితే ఈ బ్లాక్ బస్టర్ క్లాష్‌కు ముందు నెట్ ప్రాక్టీస్‌లో కెప్టెన్ రోహిత్‌శర్మ బొటన వేలికి గాయమైంది. త్రోడౌన్ స్పెషలిస్ట్ నువాన్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అయి రోహిత్ చేతి వేలికి తాకింది. వెంటనే వైద్య సిబ్బంది గ్రౌండ్‌లోకి పరిగెత్తుకుంటూ వచ్చి హిట్ మ్యాన్‌కు చికిత్స చేశారు. కానీ నొప్పి తగ్గ ముఖం పట్టకపోవడతో రోహిత్ ప్రాక్టీస్ మధ్యలోనే వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో పాక్‌తో మధ్య జరిగే మ్యాచ్‌పై రోహిత్ గాయం ఏ మేరకు ప్రభావితం చూపుతుందనేది సందిగ్ధమవుతోంది. ఈ వరల్డ్ కప్-2024 ఛాంపియన్‌పై కన్నేసిన టీమిండియా ఈ సారి ఎలాగైన సాధించి తీరానే పట్టుదలతో ఉంది. ఇందుకు టీమిండియా సారథి రోహిత్ శర్మ పగడ్బందీ ప్లాన్‌తో ముందుకు వెళుతున్నాడు.

ఇందుకు అనుగుణంగా టీమిండియా సారథి రోహిత్ శర్మ, హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్ 11 మంది ఆటగాళ్లను జాగ్రత్తగా ఎంపిక చేయడం జరిగింది. భారత్ ప్లేయింగ్ లెవన్ ఆల్ రౌండర్లతో నిండినట్లు జాగ్రత్తలు తీసుకున్నారు. కఠిన సమయాల్లో నూ బౌలింగ్, బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఈ ఆటగాళ్లకు ఉంది. బ్యాటింగ్ భారం మొత్తం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, సూర్యకుమార్ భుజాలపై ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఇక శివమ్ దూబే, హార్థిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్ ఆల్ రౌండర్ల పాత్రలో విధ్వంశాలను సృష్టించి, ప్రత్యర్థులకు చెమటలు పట్టించే వ్యూహంతో ముందుకు వెళుతున్నారు. ఇక బౌలింగ్ విషయానికి వస్తే జస్ప్రిత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ కీలకం కానున్నారు. మరోవైపు ఈ హై వోల్టేజ్ మ్యాచ్‌కు వరుణి అడ్డంకిపై క్రికెట్ అభిమానుల్లో ఒకింత ఆందోళన నెలకొంది. భారత కాలమాన ప్రకారం ఈ నెల 9వ తేదీ రాత్రి 8 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. అయితే వాతావరణశాఖ వెల్లడించిన తాజా హెచ్చరిక నేపథ్యంలో టాస్‌సమయంలో వర్షం పడే అవకాశం 40 నుండి 50 శాతం వరకూ ఉంటుంది. ఈ నేపథ్యంలో భారత్, పాక్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్‌పై సర్వత్రా అభిమానుల్లో టెన్షన్ ప్రారంభమైంది..



## శ్రీలంకపై బంగ్లా సూపర్ విక్టరీ

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్-2024లో జరిగిన ఉత్కంఠ పోరులో శ్రీలంకపై బంగ్లాదేశ్ సూపర్ విక్టరీ కొట్టింది. డల్లాస్‌లోని గ్రాండ్ ప్రైరీ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో మొదట టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ ప్రారంభించిన శ్రీలంకను 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 124 పరుగులకు కట్టడి చేసింది. శ్రీలంక బ్యాటర్లలో ఓపెనర్ నిషాంకా 28 బంతుల్లో 47 పరుగులు, 7 ఫోర్లు, 1 సిక్స్ కొట్టి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అలాగే ధనంజయ్ డి సిల్వా 26 బంతుల్లో 21 పరుగులు, 1 ఫోర్ చేయగా, అసలంక 21 బంతుల్లో 19 పరుగులు, ఒక సిక్స్‌తో రాణించారు. లంక జట్టులోని కుశాల్ మెన్‌డిస్ 8 బంతుల్లోన 10 పరుగులు, కామిండ్ మెన్‌డిస్ 5 బంతుల్లో 4 పరుగులు, దసున్ షహనక 7 బంతుల్లో 3 పరుగులు చేసి విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషద్ హుస్సేన్, ముస్తఫజుర్ రెహ్మాన్ తలా మూడు వికెట్లు పడగొట్టగా, టాస్కిన్ అహ్మద్, టాంజిమ్ హాసన్ షకీబ్ ఒక్కో వికెట్ సాధించారు. అనంతరం 125 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ అతి కష్టం మీద 19 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి శ్రీలంకపై విజయం సాధించింది. ఇంకా 6 బంతులు మిగిలి ఉండగానే టార్గెట్‌ను అందుకుంది.

బంగ్లాదేశ్ బ్యాటర్లలో ఛేజింగ్ తౌహిద్ హృదయ్ 20 బంతుల్లో 40 పరుగులు, ఒక ఫోరు, నాలుగు సిక్సర్లతో జట్టులో అత్యధిక రన్స్ సాధించిన ప్లేయర్‌గా నిలిచాడు. అలాగే లింటన్ దాస్ 38 బంతుల్లో 36 పరుగులు, 2 ఫోర్లు, 1 సిక్స్ కొట్టగా, ఈ ఇద్దరూ 4 వికెట్లకు 63 పరుగులు జోడించారు. అతనికి తోడుగా మహ్మదుల్లా 13 బంతుల్లో 16 పరుగులు చేసి నాటౌట్ నిలిచి జట్టును విజయ తీరాలకు నడిపించాడు. లంక బౌలర్లలో తుషారా 4 వికెట్లు తీసుకున్నాడు. కాగా ఇది శ్రీలంకకు రెండో ఓటమి. బాంగ్లాదేశ్ రెండేసి పాయింట్లు కలిగి ఉండగా, నేపాల్, శ్రీలంక జట్టు మాత్రం ఇంకా ఖాతా తెరవ లేదు.



### వరల్డ్ కప్ రైఫిల్ టోర్నీలో

## భారత్‌కు రెండు పతకాలు

**న్యూఢిల్లీ:** వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో భారత్ రెండు పతకాలను సాధించింది. అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) అధ్వర్యంలో జర్మనీ వేదికగా ముగిసిన వరల్డ్ కప్ రైఫిల్, పిస్టల్ టోర్నీలో మహిళల 50 మీటర్ల విభాగంలో కాంస్యం లభించింది. ఈ 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ (3పీ)లో భారత్ షూటర్ సిఫ్ట్‌కౌర్ సమ్రా కాంస్యం సాధించింది. ఇదే టోర్నీలో భాగంగా పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్‌లో భారత్ షూటర్ సరబ్‌జ్యోత్ సింగ్ స్వర్ణాన్ని దక్కించుకున్నాడు.

## టి20లో అఫ్ఘాన్ సంచలన విజయం

### 75 పరుగులకే కుప్పకూలిన కివీస్



**న్యూఢిల్లీ:** టీ 20 ప్రపంచకప్ టోర్నీలో న్యూజిలాండ్‌కు పసికూన అఫ్ఘాన్ బిగ్ షాక్ ఇచ్చింది. బ్యాలింగ్, బౌలింగ్ అన్ని విభాగాల్లోనూ విఫలమైన న్యూజిలాండ్ అఫ్ఘాన్ ముందు తలవంచింది. అఫ్ఘాన్ ఆల్ రౌండ్ షోతో ఆకట్టు కుంది. గ్రూప్ సిలో భాగంగా గయానలోని ప్రొవిడెన్స్ స్టేడియంలో శనివారం జరిగిన మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను 84 పరుగుల తేడాతో ఓడించి అఫ్ఘాన్ సంచలన విజయం నమోదు చేసింది. టీ 20 వరల్డ్ కప్‌లో న్యూజిలాండ్‌ను ఓడించడం ఇదే మొదటిసారి. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్ఘాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. రహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీంలు తొలి వికెట్‌కు 103 రన్స్ జోడించారు. గుర్బాజ్ కేవలం 56 బంతుల్లో అద్భుతమైన 80 పరుగులు చేశాడు. హాఫ్ సెంచరీతో చెలరేగి, 5 ఫోర్లు, 5సిక్స్‌లు కొట్టాడు. అలాగే ఇబ్రహీం జద్రాన్ 41బంతుల్లో 44 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో జట్టు స్కోరును పెంచాడు. ఈ ఇద్దరూ ఔటైన తర్వాత అఫ్ఘాన్ బ్యాటర్లు పెద్దగా రాణించ లేకపోయారు. అజ్మతుల్లా ఒమర్జాయ్ 13 బంతుల్లో 22 పరుగులు, 1 ఫోర్, 2 సిక్స్‌లతో ఆడగా, రషీద్ ఖాన్, నజీబుల్లా జద్రాన్‌లు ఒక్కో పరుగుతో నాటౌట్‌గా మిగిలడంతో జట్టు 159 పరుగులు చేసింది. అనంతరం 160 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్ బరిలోకి దిగిన న్యూజిలాండ్ అనూహ్య రీతిలో చేతులెత్తేసింది. న్యూజిలాండ్ బ్యాటర్లకు అఫ్ఘాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. అఫ్ఘాన్ బౌలర్ల ధాటికి న్యూజిల్యాండ్ స్వల్ప పరుగులకే కుప్పకూలింది. క్రమ క్రమంగా వికెట్లను కోల్పోవడంతో 15.2 ఓవర్లలో కేవలం 75 పరుగులకే పరిమితం కావాల్సి వచ్చింది. న్యూజిలాండ్‌లో గ్లెన్ ఫిలిప్స్ 18 పరుగులు, మాట్ హెన్రీ 12 మాత్రమే రెండంకెల స్కోరును అధిగమించారు. ఇక ఆఫ్ఘనిస్తాన్ పేసర్ ఫజల్హక్ ఫారూఖీ, కెప్టెన్ రషీద్ ఖాన్ తలా 4 వికెట్లు పడగొట్టి బ్లాక్ క్యాప్స్ పతనాన్ని శాసించారు.

## ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లో అల్కరాజ్



**న్యూఢిల్లీ:** ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్లోకి చేరిన స్పెయిన్ స్టార్ ప్లేయర్ కార్లొస్ అల్కరాజ్ టైటిల్ సాధించే దిశగా దూసుకుపోతున్నాడు. పారిస్‌లో జరిగిన మెన్స్ సింగిల్స్ సెమీస్‌లో మూడో సీడ్ అల్కరాజ్ 2-6, 6-3, 3-6, 6-4, 6-3తో రెండో సీడ్ ఇటలీకి చెందిన జానిక్ సినర్‌పై గెలిచి ఫైనల్స్ లోకి అడుగు పెట్టాడు. దీంతో మూడు కోర్టుల్లో (క్లే, హార్డ్, గ్రాస్) ఫైనల్లోకి ప్రవేశించిన అతి పిన్న వయస్కుడిగా (21 ఏళ్ల 1 నెల) రికార్డుక్కెడు. ఆంద్రీ అగస్సీ (22 ఏళ్ల 6 నెలలు), జిమ్ కొరియర్ (22 ఏళ్ల 10 నెలలు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఇక సినర్‌తో 3 గంటల 9 నిముషాల పాటు జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ రెండు సార్లు మ్యాచ్ పాయింట్లు చేజార్చుకున్నాడు. కానీ మూడో అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ విజయానిన సొంతం చేసుకున్నాడు. మూడో సెట్‌లో సినర్ కాలి పిక్క కండరాలు పట్టేయడం కూడా అల్కరాజ్‌కు కలిసొచ్చింది. నాలుగో సెట్‌లో లాంగ్ ర్యాలీలు ఆడిన స్పెయిన్ ప్లేయర్ బేస్ లైన్ షాట్స్‌తో చెలరేగాడు. దీంతో సినర్ అనుకున్న స్థాయిలో రిటర్న్స్ చేయలేకపోయాడు. మ్యాచ్ మొత్తంలో అల్కరాజ్ 8 ఏస్‌లు, 7 డబుల్ ఫాల్ట్స్ చేయగా, సినర్ ఖాతాలో కూడా సేమ్ ఉన్నాయి. తన సర్వీస్‌లో ఎక్కువ పాయింట్లు సాధించిన అల్కరాజ్ 14 బ్రేక్ పాయింట్లలో ఆరింటిని మాత్రమే కాచుకున్నాడు.

# వాణిజ్యం

## రూ.30 లక్షల కోట్లు లాస్.. సెబీపై సుప్రీంలో పిటిషన్


**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఎన్నికల వేళ వివాదాస్పదంగా మారుతున్నాయి. మార్కెట్లలో పెద్ద స్కామ్ జరిగిందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపిస్తుండగా, ప్రస్తుతం మ్యాటర్ ఏకంగా దేశంలోని అత్యున్నత ధర్మాసనానికి చేరుకుంది. వివరాల్లోకి వెళితే, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ రోజు స్టాక్ మార్కెట్ భారీగా పతనమై ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.30 లక్షల కోట్లు ఆవిరైంది. దీనికి సంబంధించి ప్రభుత్వం, స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థసెబి నుంచి నివేదిక సమర్పించాలని సుప్రీంకోర్టులో తాజా పిటిషన్ దాఖలైంది. స్టాక్ మార్కెట్ పతనంపై నివేదిక సమర్పించాల్సిందిగా ప్రభుత్వం, సెబీని ఆదేశించాలని ఈ పిటిషన్ సుప్రీం కోర్టుకు చేరడం పెద్ద చర్చకు దారి తీసింది. ఈ మేరకు న్యాయవాది విశాల్ తివారీ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విశాల్ తివారీ మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల ఫలితాల రోజున మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది. మీడియా నివేదికల ప్రకారం పెట్టుబడిదారులు భారీ నష్టాన్ని చవిచూశారని అన్నారు.



ఈ సందర్భంగా ఆయన నియంత్రణ వ్యవస్థపై ప్రశ్నలు సంధించారు. ఎగ్జిట్ పోల్స్ తర్వాత మార్కెట్ ఒక్కసారిగా పైకి ఎగబాకిందని, అయితే ఫలితాలు రాగానే మార్కెట్ కుప్పకూలిందని అన్నారు. వాస్తవానికి జూన్ 4న లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభం కాగానే, ఎగ్జిట్ పోల్స్‌లో చెప్పినట్లు అధికార పార్టీ బిజెపికి సొంతంగా మెజారిటీ రాదనే ట్రెండ్ స్పష్టంగా కనిపించింది. దీంతో ఫలితాల రోజున బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ 6300 పాయింట్లు, నిఫ్టీ 2000పాయింట్లు పడిపోయాయి. ఆ రోజు ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్లు నష్టపోవడం చరిత్ర సృష్టించింది. కానీ కనిష్టస్థాయిల నుంచి కోలుకున్న తర్వాత సెన్సెక్స్ సూచి 4389 పాయింట్లు, నిఫ్టీ సూచి 1379 పాయింట్లు నష్టపోవడంతో ఒక్క సెషన్‌లో ఇన్వెస్టర్లు రూ.30 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూశాయి. అయితే మార్కెట్‌లో భారీ పతనం తర్వాత పెద్ద స్కామ్ జరిగిందంటూ రాజకీయ ఆరోపణలు మొదలయ్యాయి.

## ఇక నిశ్చింతగా ఎలక్ట్రిక్ వాహనాలు కొనేయొచ్చు!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారతదేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరుగుతున్నప్పటికీ, మౌలిక సదుపాయాలైన ఛార్జింగ్ స్టేషన్స్ మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ కారణంగా కొంత మంది ఇప్పటికీ కూడా ఎలక్ట్రిక్ వెహికల్స్ కొనుగోలు చేయడానికి కొంత వెనుకడుగు వేస్తున్నాయి. ఈతరుణంలో ఎంజి మోటార్ ఇండియా హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌తో చేతులు కలిపింది. ఈవీ ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయడానికి ఎంజీ మోటార్ హెచ్‌పిసిఎల్‌తో భాగస్వామ్యాన్ని ఏర్పరచుకున్నట్లు తెలుస్తోంది. రెండు కంపెనీలు హైవేలపై, ప్రధాన నగరాల్లోని ఎంపిక చేసిన ప్రదేశాలలో 50 కెడబ్ల్యూ, 60 కెడబ్ల్యూ డిసి ఫాస్ట్ ఛార్జర్లను ఇన్‌స్టాల్ చేయనున్నారు. ఫలితంగా ఇకపై ఎలక్ట్రిక్ వాహనం కొనాలనుకునేవారు నిశ్చితంగా కొనేయొచ్చు. 'భారతదేశంలో హెచ్‌పిసిఎల్ భారీగా విస్తరిస్తోంది. ఈ సంస్థతో భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకోవడంతో ఛార్జింగ్ స్టేషన్ల గణనీయంగా పెరుగుతాయి. బ్యాటరీ రీసైక్లింగ్ అండ్ బ్యాటరీల పునర్వినియోగం వంటి అంశాలపై కొత్తగా సమర్థమైన చర్యలు తీసుకోవచ్చు' అని ఎంజి మోటార్స్ ఇండియా చీఫ్ గ్రోత్ ఆఫీసర్ గౌరవ్ గుప్తా తెలిపారు. ఇప్పటికే ఎంజీ మోటార్ కంపెనీ టాటా పవర్



డెల్టా ఎలక్ట్రానిక్స్, ఫోర్టమ్ వంటి సంస్థల భాగస్వా మ్యంతో భారతదేశం అంతటా 15వేల పబ్లిక్, ప్రైవేట్, ఛార్జర్‌లను ఇన్‌స్టాల్ చేసింది. పబ్లిక్ ఈవీ ఛార్జర్ల ఇన్‌స్టాలేషన్ కోసం ఈ కార్ల తయారీ సంస్థ భారత్ పెట్రోలియం, జియో-బీపీతో భాగస్వామ్యాన్ని కూడా ప్రకటించింది. హెచ్‌పిసిఎల్ కంపెనీ అనేక కంపెనీలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉంది. ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారులు, ఛార్జింగ్ సర్వీస్ ప్రొవైడర్లు దేశవ్యాప్తంగా పెట్రోల్ స్టేషన్లలో ఈవీ ఛార్జీల నెట్‌వర్క్‌ను విస్తరించాయి. హెచ్‌పిసిఎల్ దేశవ్యాప్తంగా 3600కంటే ఎక్కువ ఛార్జింగ్ స్టేషన్స్ కలిగి ఉంది. ఈ సంఖ్యను 2024 చివరినాటికి 5వేలకు పెంచాలని సంస్థ యోచిస్తున్నట్లు తెలిసింది.


## గ్లాండ్ ఫార్మాకు కొత్త ఎగ్జిక్యూటివ్ చైర్మన్

**ముంబై, జూన్ 8:** గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ సిఇఒగా 'శ్రీనివాస్ సాదు'ను నియమించినట్లు ప్రకటించింది. ఈ నెల 10 నుంచి కొత్త బాధ్యతలు స్వీకరించనున్నారు. లాంగ్ ఐలాండ్ యూనివర్సిటీ, న్యూయార్క్ నుంచి ఇండస్ట్రియల్ ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేసిన సాదు, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్, బాల్టిమోర్ నుంచి ఎంబిఎ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ అండ్ ఫైనాన్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికేషన్ వంటి చదువులు చదువుకున్నారు. వ్యాపార అభివృద్ధి, తయారీ కార్యకలాపాలు, సరఫరా గొలుసు నిర్వహణ, వ్యూహాత్మక ప్రణాళి కలలో సాదుకు 23 సంవత్సరాల అనుభవం ఉంది. ఈయన గత 22 సంవత్సరాలుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్‌లో అనుబంధం కలిగి ఉన్నారు. 2000వ సంవత్సరంలో జనరల్ మేనేజర్‌గా, 2002వ సంవత్సరంలో సీనియర్ జనరల్ మేనేజర్‌గా, 2003లో వైస్ ప్రెసిడెంట్‌గా, 2005 సంవత్సరంలో డైరెక్టర్‌గా, 2011లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించారు. కాగా ఇప్పుడు ఎగ్జిక్యూటివ్ చైర్మన్ అండ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు.



## అదానీ నుంచి క్రెడిట్ కార్డు..

**ముంబై, జూన్ 8:** ప్రస్తుతం క్రెడిట్ కార్డు అనేది ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంది. సామాన్య, మధ్య తరగతి ప్రజలు కూడా వీటిని వినియోగిస్తున్నారు. వివిధ బ్యాంకులు, ఆర్థిక సంస్థలు తమ ఖాతాదారులకు వీటిని అందచేస్తున్నాయి. దాదాపు అన్ని ప్రముఖ బ్యాంకులు ఈ సేవలను అందచేస్తున్నాయి. ఇప్పుడు అదానీ గ్రూప్ కొత్తగా ఈ రంగంలోకి అడుగుపెట్టింది. ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో బ్రాండెడ్ క్రెడిట్ కార్డును అందుబాటులోకి తీసుకువచ్చింది. అదానీ గ్రూప్ తీసుకువచ్చిన క్రెడిట్ కార్డుతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి. కార్డు హోల్డర్ల జీవనశైలిని మెరుగుపర్చడంతో పాటు వారి ప్రయాణ అనుభవాన్ని మరింత పెంచడం దీని ఉద్దేశం. కార్డు ప్రత్యేకతలు, ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు తెలుసుకుందాం. అదానీ గ్రూప్‌కు చెందిన డిజిటల్ ప్లాట్‌ఫాంను అదానీ వన్ అంటారు. ఇది ఐసిఐసిఐ బ్యాంకుతో కలిసి కో-బ్రాండెడ్ క్రెడిట్‌కార్డులను పరిచయం చేసింది. దీని ద్వారా ముఖ్యంగా ఎయిర్‌పోర్ట్ లింక్డ్ ప్రయోజనాలు అందచేస్తుంది. ఇందుకోసం వీసాతో కలిసి ఈ రెండు సంస్థలూ పనిచేశాయి. క్రెడిట్ కార్డు రెండురకాలుగా అందుబాటులో ఉంది. అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు సిగ్నేచర్ క్రెడిట్ కార్డు, అదానీవన్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డులుగా వీటిని పిలుస్తారు. ఈ రెండూ అనేక రివార్డులు, ప్రయోజనాలనుఅందచేస్తాయి. అదానీ వన్ తెలిపిన వివరాల ప్రకారం, విమానాశ్రయం, ప్రయాణంలో అనేక ప్రయోజనాలను ఈ కార్డులు అందచేస్తాయి. విమానాలు, హోటళ్లు, రైళ్లు, బస్సులు, టాక్సీలను బుక్ చేసుకోవడానికి అనుమతించే అదానీ వన్ యాప్‌తో సహా అదానీ గ్రూప్‌లోని కొనుగోళ్లపై ఏడు శాతం వరకు రివార్డు పాయింట్లు లభిస్తాయి. అదానీ సంస్థ నిర్వహణలోని విమానాశ్రయాలు, సిఎన్‌జి పంపులు, విద్యుత్ బిల్లులు, ట్రైన్‌మ్యాన్, ఆన్‌లైన్ రైటుల టిక్కెట్లపై బెనిఫిట్లు పొందవచ్చు. ఈ కార్డులతో ఇంకా అనేక ప్రోత్సాహకాలు అందచేస్తారు. ఉచితవిమాన టిక్కెట్లు, విఐపి లాంజ్ యాక్సిస్, ప్రణామ్ మీట్ అండ్ గ్రీట్ సర్వీస్ పోర్టర్, వాలెట్, ప్రీమియం కార్ పార్కింగ్ తదితర స్వాగత బోనస్ కూడా అందుతాయి. డ్యూటీ ఫ్రీ స్టోర్‌లలో షాపింగ్ చేయడం, విమానాశ్రయాలలో ఆహారం,పానీయాల కొనుగోళ్లపై తగ్గింపులు, ఉచిత సినిమా టిక్కెట్లు, కిరాణా, యుటిలిటీలు, విదేశీ కొనుగోళ్లపై అదానీ రివార్డ్ పాయింట్లను కార్డుదారులు అందుకుంటారు.




## స్వల్పంగా తగ్గిన పసిడి ధరలు

**ముంబై, జూన్ 8:** పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్. దాదాపు మూడునెలలుగా భారీగా పెరుగుదలను కలిగి ఉన్న గోల్డ్ అండ్ సిల్వర్ రేట్లు ప్రస్తుతం కాస్త ఉపశమనం కలిగించాయి. 22క్యారెట్ల బంగారంధర క్రితం ముగింపుతో పోలిస్తే 100 గ్రాములకు రూ.19వేలు తగ్గాయి. ఇదే క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో శనివారం రిటైల్ విక్రయధరలను పరిశీలిస్తే గ్రాముకు చెన్నైలో రూ.6,650, ముంబైలోరూ.6,570, ఢిల్లీలో రూ.6,585, కోల్‌కతాలో రూ.6,570, బెంగళూరులో రూ.6,570, కేరళలో రూ.6,570, వడోదరలో రూ.6,575, జైపూర్లో రూ.6,585, నాసిక్‌లో రూ.6,573, మంగళూరులో రూ.6,570, అయోధ్యలో రూ.6,585, బళ్లారిలో రూ.6,570, గురుగావ్‌లో రూ.6,585గా నమోదయ్యాయి. 24 క్యారెట్ల బంగారం ధర 100 గ్రాములకు రూ.20,800 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.7,255, ముంబైలో రూ.7,167, ఢిల్లీలో రూ.7,182, కోల్‌కతాలో రూ.7,167, బెంగళూరులో రూ.7,167, కేరళలో రూ.7,167, వడోదరలో రూ.7,172, జైపూర్‌లో రూ.7,182, నాసిక్‌లో రూ.7,170, మంగళూరులో రూ.7,167, అయోధ్యలో రూ.7,182, బళ్లారిలో రూ.7,167, గురుగావ్‌లో రూ.7,182 వద్ద ఉన్నాయి. ఏపీ-తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.6,570గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.7,167 వద్ద కొనసాగిది. అలాగే వెండి ధరలను పరిశీలిస్తే, కేజీకి శనివారం రూ.4,500 పెరిగి రూ.96వేల వద్ద కొనసాగుతోంది.



## విదేశీ కరెన్సీ ఖజానా ఫుల్

**ముంబై, జూన్ 8:** దేశంలోని విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. మానిటరీ పాలసీ కమిటీ సమావేశ ఫలితాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఈ విషయాన్ని తెలిపారు. భారత విదేశీ మారక ద్రవ్యనిల్వలు తొలిసారిగా 650 బిలియన్ డాలర్లు దాటి 651.5 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయని శక్తికాంత దాస్ తెలిపారు. మే 31, 2024తో ముగిసిన వారానికి భారతదేశ విదేశీ మారక నిల్వలు 651.5 బిలియన్ డాలర్ల చారిత్రక గరిష్టస్థాయికి చేరుకున్నాయని వివరించారు. అయితే దీనికి ముందు మే 24, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 646.67 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ వారం విదేశీ మారకద్రవ్య నిల్వలు 4.83 బిలియన్ డాలర్లు పెరిగాయి. దేశీయ కరెన్సీని నియంత్రించడానికి లేదా డాలర్‌తో కరెన్సీ పత నాన్ని ఆపడానికి ఆర్‌బిఐ జోక్యం చేసుకున్నప్పుడల్లా, విదేశీమారక నిల్వలలో మార్పు కనిపిస్తుంది. మే 17, 2024తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వలు 4.549 బిలియన్ డాలర్లు పెరిగి 648.70 బిలియన్ డాలర్ల చరిత్రాత్మక గరిష్టస్థాయికి చేరుకున్నాయి. ఆర్‌బిఐ వద్ద బంగారం నిల్వలు కూడా భారీగా పెరిగినట్లు తెలుస్తోంది. సెంట్రల్ బ్యాంకు గోల్డ్ రిజర్వ్ 1.24 బిలియన్ డాలర్లు పెరిగి 57.19 బిలియన్‌లకు చేరుకుంది. ఎస్‌టిఆర్ 113మిలియన్ డాలర్లు పెరిగి 18.16 బిలియన్ డాలర్లు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.